వాసుల
గత వారందాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
23-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 52 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పురస్కారం

5లో

ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు

## పేదరిక నిర్మూలన దిశగా

# నూతన మేనిఫెస్టో



### ఐదేళ్లలో ఇప్పటి వరకు రూ.1లక్ష53వేల కోట్లు విలువగల 30,65,315 ఇళ్ల స్థలాలు పంపిణీ

### రూ.32,909 కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు

### 66లక్షల,35వేల మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్

### నవరత్నాలు కొనసాగిస్తూ సామాజిక భద్రతా వలయం రూపకల్పన: సిఎం జగన్

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారి అవసరాలను తీర్చడానికి మన ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పేదల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి కోసం ఒక బలమైన సామాజిక భద్రతా వలయాన్ని రూపొందించిందన్నారు. ఆ దిశలో మన గత ఎన్నికల వాగ్దానంలోని నవరత్నాలు పథకాలను కొనసాగిస్తూ, పేదరిక నిర్మూలన దిశలో నూతన మేనిపెస్టో రూపొందిస్తున్నామన్నారు. ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేసే దిశలో సీఎం జగన్ తన కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారికి విస్తృతంగా స్థాయిలో వర్చువల్‌గా, మౌఖికంగా సూచనలు అందిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో తనను కలుసుకున్న ఆయా జిల్లా నాయ కులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఆస్తి హక్కు కల్పించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. నివేశన స్థలం, ఇంటి నిర్మాణం, సంక్షేమ ఫించనులు, ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా ఇంటింటికి రేషన్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. వివిధ పథకాల ద్వారా సామాన్యులకు ఆర్థిక మద్దతును ఇస్తోందన్నారు. ఈ కృషి పేదరికాన్ని దాని మూలల నుండి నిర్మూలించాలనే తపన, నిబద్ధతను గట్టిగా చెబుతుందన్నారు. గత ప్రభుత్వం తన ఐదేళ్ళ కాలంలో 4,63,697 ఇళ్ళ పట్టాలు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. మన ప్రభుత్వం 2019నుంచి ఇప్పటి వరకు రూ.1లక్ష53 వేల కోట్లు విలువగల 30,65,315 ఇళ్ళ స్థలాలను ఇచ్చిందన్నారు. పేదలందరికి ఇళ్ళ పథకం ద్వారా మా ప్రభుత్వం ప్రతి లబ్దిదారునికి ఇంటి ఖర్చుకు రూ.1.80లక్షలు ఇవ్వడమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ 6.90లక్షలు కేటాయించిందన్నారు. దీని వలన గృహనిర్మాణ పనుల్లో వేగం పుంజుకుందన్నారు. ఈ పథకం కింద 22 లక్షల ఇళ్ళు కేటాయించామన్నారు. వాటిలో దాదాపు 10లక్షల ఇళ్ళు పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇళ్ళను 2024 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం రూ.32,909 కోట్లు అంచనా వ్యయంతో వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మంచినీటి సరఫరా, విద్యుత్తు, రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రూపులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో కాలనీల్లో ఇప్పటి వరకు 1,62,538 మంది లబ్దిదారులు నివాసముంటున్నారన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాల అర్హులందరికి అందాలనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రయోజనాలు అందేలా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ పథకం విధానంలో అమలు చేస్తోంది. కులం, మతం, ఇతరంశాలతో సంబంధం లేకుండా ప్రయోజనాలు అందరికి చేరేలా చేస్తుందన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం, సంక్షేమ కార్యక్రమాల వలన కోవిడ్-19 మహామ్మారి సమయంలో కలిగిన ఆర్థిక ఇబ్బందుల నుండి ప్రజలకు భరోసానిచ్చి రక్షణ కల్పించామన్నారు. ప్రభుత్వ దార్శనికతను సాకారం చేసి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేసిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు మనం కృతజ్ఞతలుగా ఉండాలన్నారు. వారి సేవలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. అయినప్పటికి సంక్షేమ కార్యక్రమాలు మనం కొనసాగి స్తామన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా ప్రతి సంక్షేమ కార్యక్రమం అమలవుతుందన్నారు. గత అయిదేళ్ళ కాల వ్యవధిలో తమ ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ పథకం (డిబిటి) ద్వారా రూ.2.53 లక్షల కోట్లను ఇతర పథకాల ద్వారా రూ.1.68లక్షల కోట్లను బదిలీ చేసామన్నారు. గత అయిదేళ్ళలో రూ.4,21లక్షల కోట్లను ప్రజలకు బదిలీ చేసామన్నారు. విజయవంతమైన, సమగ్రమైన ఈ ప్రత్యక్ష, ఇతర పథకాల అమలుకారణంగా లక్షలాది కుటుంబాలను పేదరికం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో సిఎం కేజ్రీవాల్‌ను ఇడి కార్యాలయానికి తరలిస్తున్న అధికారులు

## ఢిల్లీ లిక్కర్ స్కాం..సిఎం కేజ్రీవాల్‌కు

# ఆరు రోజుల కస్టడీ

### ఇడి కార్యాలయానికి తరలింపు

### జైల్లో వున్నా నా జీవితం ప్రజలకే అంకితం: ఢిల్లీ సిఎం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఆ రాష్ట్రముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ నెల 28వ తేదీ వరకు ఈడీ కస్టడీ ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారంరాత్రి ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ కస్టడీ గురించి శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అటు ఈడీ తరపు న్యాయవాదులు ఇటు కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగిన తరువాత రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో రౌస్ అవెన్యూకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను ఈడీ ప్రధాన కార్యాలయానికి భారీ భద్రత మధ్య తరలించారు. మరోవైపు ఈడీ కస్టడీలో వున్న కేజ్రీవాల్ కీలక వ్యా ఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడ వున్నా తన జీవితం ప్రజలకే అంకితమని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను శుక్రవారం మధ్యాహ్నం ఈడీ అధికారులు భారీ బందోబస్తు మధ్య రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు కేజ్రీవాల్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. లిక్కర్ స్కాం వంద కోట్ల రూపాయలకే పరిమితం కాలేదని, ఇది 600 కోట్ల రూపాయలకు మించి పోయిందని వారు కోర్టులో వాదించారు. ఈ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సౌత్ గ్రూప్ తరపున రాగా ఈ మొ త్తం వ్యవహారం కేజ్రీవాల్ అండదండలతో నడిచిందని ఈడీ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. గత గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థు తరపున ఖర్చు చేసేందుకు వాడిన 45 కోట్ల రూపాయల సొమ్ము ఢిల్లీ లిక్కర్ నుంచి వచ్చినవేనివారు వాదించారు. దీనికి సంబంధించిన ఫోన్ సమాచారం తాలూకు రికార్డులు ఈడీ వద్ద వున్నాయని, ఢిల్లీ లిక్కర్ పాలసీలో కేజ్రీవాల్ కీలక కుట్రదారుడుగా వున్నారని వారు >>2

## వేసవి నీటి ఎద్దడి నివారణకు

# రూ.115కోట్లు

### శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా: సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి



మంచినీటి ఎద్దడిపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఆ దిశ వచ్చే జూన్ నెలాఖరు వరకు కార్యచరణ రూపొందించామని స్పష్టం చేసారు. వేసవి నీటి ఎద్దడిని అధిగమించేందుకు రూ.115కోట్లుతో ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. సచివాలయంలో ఆయన వివిధ భాగాల అధికారులతో వేసవి మంచినీటి ఎద్దడి, >>2

## టిడిపి మూడో జాబితాలో

# బిసిలకు పెద్దపీట

### టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి అభ్యర్థుల మూడవ జాబితాను శుక్రవారం పార్టీ అధిష్ఠానం విడుదల చేసింది. ఈ జాబితాలో 11 అసెంబ్లీ స్థానాలతోపాటు 13 పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇదిలా ఉండగా, టిడిపి, జనసేన, బిజెపి పొత్తులోభాగంగా 144 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాల్లో టిడిపి బరిలోకి దిగనుంది. ఇప్పటికే 128 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. తాజాగా మరో 11 మంది అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. కాగా పార్టీకి సంబంధించి 5 అసెంబ్లీ స్థానాలతోపాటు 4 ఎంపి స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను పెండింగ్‌లో ఉంచింది.

**టిడిపి మూడవ జాబితాలో .. అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి**

పలాస-గౌతు శిరీష్,. పాతపట్నం మామిడి గోవిందరావు, శ్రీకాకుళం-గొండు శంకర్, శృంగవరపుకోట- కోట లలితకుమారి, కాకినాడ సిటీ-వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), అమలాపురం (ఎస్సీ)-అయితాబత్తుల ఆనంద రావు, పెనమలూరు-బోడె ప్రసాద్, మైలవరం-వసంత వెంకట కృష్ణప్రసాద్, నరసరావుపేట-డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చీరాల-మద్దలూరి మాలకొండయ్య యాదవ్, సర్వేపల్లి- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉన్నారు.

**లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు:** శ్రీకాకుళం-కింజారపు రామ్మోహన్‌నాయుడు, విశాఖపట్నం-మతుకుమిల్లి భరత్, అమలాపురం-గంటి హరీష్, ఏలూరు-పుట్టా మహేశ్ యాదవ్, విజయవాడ- కేశినేని శివనాథ్ (చిన్ని), గుంటూరు- డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట- లావు శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల-టి.కృష్ణ ప్రసాద్, నెల్లూరు-వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు-దగ్గుమళ్ల ప్రసాదరావు, కర్నూలు-బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు), నంద్యాల- బైరెడ్డి శబరి, హిందూపురం-బీకే పార్థసారథి ఉన్నారు.

**ప్రజలందరూ ఆశీర్వదించాలి: చంద్రబాబు**

రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి మూడవ జాబితా విడుదల సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఎక్స్ (ట్విట్టర్) ద్వారా శుక్రవారం పోస్ట్ చేశారు. రాష్ట్ర >>2



### విశాఖ డ్రగ్స్‌కేసులో

## చంద్రబాబు, పురందేశ్వరి బంధువులు

### ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయాలనుకుని భంగపడ్డారు: సజ్జల

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** విశాఖ డ్రగ్స్ విషయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. డ్రగ్స్ విషయంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం నేత పాత్ర ఉందని అనుమానం ఉందన్నారు. డ్రగ్స్ విషయంలో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం నేతల ఉందన్నారు. శుక్రవారం తాడేపల్లి ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ పోర్టులో సీబీఐ డ్రగ్స్‌ను సీజ్ చేసింది. పురందేశ్వరి బంధువులకు ఆ కంపెనీతో సంబంధాలు ఉన్నాయి. టీడీపీనేతలు కావాలనే మాపై ఆరోపణలు చేస్తున్నారు. చంద్రబాబు ఇంగితం లేకుండా మాటాడుతున్నారు. వ్యవస్థల మీద గౌరవం లేని వ్యక్తి చంద్రబాబు వీధి స్థాయి మనస్తతత్వం చంద్రబాబుదన్నారు. తప్పు చేసి రివర్స్ >>2

# 'పుష్పక్' ప్రయోగం సక్సెస్



రెక్కలు చక్రాలతో రూపొందించిన పునర్వినియోగ రాకెట్ పుష్పక్

### అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గించడమే లక్ష్యం

### స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి గీటురాయి

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సమక్షంలో చిత్రదుర్గలో ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త:** అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గించడమే లక్ష్యంగా ఇస్రో పునర్వినియోగ రాకెట్ల ప్రయోగంలో కీలక ఘట్టాన్ని చేరుకుంది. కొన్ని దశాబ్ధాలుగా రీయూజబుల్ రాకెట్ల తయారీ, పరీక్షలు, ప్రయోగాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఈ తరహా కీలక ప్రయోగం విజయవంతంగా జరిపారు. అంతరిక్షంలోకి రాకెట్ల ద్వారా ఉపగ్రహాలను ప్రయోగించిన తర్వాత మళ్లీవాటిని వినియోగించే ప్రక్రియలో భాగంగానే ఇస్రో ఈ పునర్విని >>2

### ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో

## రూ.9.75 లక్షల నగదు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అల్లవరం, మార్చి 22, ప్రభాతవార్త :** అల్లవరంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ కార్ల తనిఖీల్లో రూ.9.75లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి కొమరగిరిపట్నం వైపుగా వస్తున్న కారులో ఈ నగదు లభ్యం అయినట్లు అల్లవరం ఎంపిడీఓ బి.కృష్ణమోహన్ తెలిపారు. ఈ నగదు అమలాపురంలో బ్యాంకులో డ్రా చేసినట్లు కారు యజమాని తెలిపారని, భూమి రిజిస్ట్రేషన్ కోసం తీసుకెళ్తున్నట్లు చెప్పాడని చెప్పారు. సరైన పత్రాలు చూపకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ సూచనలతో ఆనగదును డీఆర్డీఏ పీడీ వద్దకు పంపించారు. అయితే ఈ నగదు వివరాలు తెలిపేందుకు బ్యాంకు >>2

# కాంగ్రెస్‌కు బిజెపి ఎంపి కంపెనీ విరాళం!



సిఎం రమేష్

### రెండు విడతలుగా రూ.45 కోట్ల బాండ్ల కొనుగోళ్లు

**చెన్నై, మార్చి 21:** రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలపై నడుస్తున్న వివాదం వేళ బిజెపి రాజ్యసభ సభ్యుడు సిఎంరమేష్ కుటుంబ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి తరపున ఎంపిగా కొనసాగుతున్న సీఎం రమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి రెండు విడతలుగా రూ.45 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను అందచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లో 1098 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన సున్నీ హైడ్రో ఎలక్రిక్‌ప్రాజెక్టును ఇపిసి పద్ధతిలో కాంట్రాక్టు పొందిన వెంటనే ఐదు కోట్ల విలువైన బాండ్లను కొనుగోలుచేసింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజులముందే ఈ బాండ్లను కొనుగోలుచేసారని, తిరిగి మళ్లీ రెండునెలల తర్వాత 40 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను సిఎంరమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకోసం కొనుగోలుచేసిందని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాల జాబితాలో తేలింది. హిమాచల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఎంపిగా బిజెపినుంచి కొనసాగుతున్నా ఆయన కంపెనీ పరంగా కాంగ్రెస్ పార్టీకి భారీ మొత్తం బాండ్లరూపంలో విరాళం ఇచ్చింది. రిత్విక్‌ప్రా జెక్ట్స్‌ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేటు లిస్టెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగాపనిచేస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో 382మెగావాట్ల సున్నీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఈ కంపెనీ బాండ్లరూపంలో విరాళాలిచ్చింది. ఉత్తరాఖండ్‌లో తపో వన్ విష్ణుగడ్ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతకూడా ఈ మొత్తం 45 కోట్ల రూపాయల బాండ్లను విరాళాలుగా ప్రకటించింది. జోషిమఠ్‌లో రోడ్లు, ఇళ్ల కూలిపోతున్న జోషిమట్‌కు ఈప్రాజెక్టు ప్రాంతం అతి సమీపంలోనే ఉంది. ఈప్రాంత వాసులు కొందరునిపుణులు ఈప్రాంతంలో భూగర్భ టన్నెలింగ్‌వల్ల పర్యావరణ పరిస్థితులు దెబ్బతింటాయని హెచ్చరించారు. సున్నీ డామ్ కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఆర్వీపీఎల్ కోటి రూపాయలు చొప్పున ఐదు బాండ్లను 2023 జనవరి 27వ తేదీ కొనుగోలుచేసింది. మరో విడతగా 40 బాండ్లను 40 కోట్లవిలువైన వాటిని 2023 ఏప్రిల్ 11వ తేదీ కొనుగోలుచేసింది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కొనుగోళ్లు జరిగాయి. ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఏడాది జనవరి 4వ తేదీ 2614 కోట్ల విలువైన సున్నీ డామ్‌ప్రాజెక్టును ఆమోదించింది. పదిరోజుల తర్వాత ఆర్వీపీఎల్‌కు ఈ డామ్‌కాంట్రాక్టు లభించింది. అయితే ఈ కంపెనీ నిర్మాణం, మౌలిక వనరుల అభివృద్ధిరంగంలో అగ్రగామిగా కొనసాగుతున్నట్లు తెలిపింది. హైడ్రోపవర్‌ప్రాజెక్టులు, కాంక్రీటు డ్యామ్‌లు, స్పిల్‌వేలు, సోలార్‌ప్రాజెక్టులు, టన్నెళ్లు, ఇరిగేషన్ కాలువలు, వంతెనలు, హైవేలు, హౌసింగ్‌కాలనీలు వంటి వాటిని దేశవ్యాప్తంగా తమ కంపెనీ నిర్మించిందని చెప్పుకుంటున్నది. సిమ్లా మండి జిల్లాలమధ్య ప్రవహిస్తున్న సట్లెజ్ నదిపై ఈ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. ఈప్రాజెక్టువల్ల స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు తమ భూములు, వ్యవసాయం దెబ్బతిన్నాయని, చట్టపరంగా తమకు రావాల్సిన సహాయ పునరావాస పథకం కింద పరిహారాలు అందడంలేదనిఆరోపిస్తున్నా ప్రాజెక్టుపనులు మాత్రం సాగుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నది. ప్రాజెక్టు సైట్‌నుంచి శిథిలాలు తమ ప్రాంతంలో పడుతున్నాయని, వాస్తవానికి ప్రాజెక్టుపరిసరాల్లో 900 మీటర్ల రేడియస్‌గా నిర్దేశించినా అంతకుమించి శిథిలాలు పడుతూ తమ పంటపొలాలునాశనం అవుతు న్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే చట్టపరంగా ఈ ప్రాజెక్టులో స్థానికులకు ఉపాధి కూడా కల్పించడంలేదన్న విమర్శలు ఎదురయ్యాయి. గత ఏడాది డిసెంబరులోనే ఈప్రాజెక్టుపై నిరసనలు భారీ ఎత్తున నిర్వహించారు. సుమారు వెయ్యిమందికిపైగా భూమి యజమానులు తమ భూములను పాక్షికంగాను, మొత్తంగానో నష్టపోయారు. అందువల్లనే ఈరైతులు కూడా దేశవ్యాప్తంగా రైతులు నిర్వహించే నిరసనోద్యమంలో కూడా పాల్గొంటున్నారు. వాస్తవానికి సీఎం రమేష్ రెండుపర్యాయాలు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో పార్టీ హైకమాండ్ తనను విశాఖపట్టణం నియోజకవర్గంనుంచి పోటీచేయమని ఆదేశించిందని చెపుతున్నారు. టిడిపి, జనసేన, >>2



శుక్రవారం ఉదయం నేల నుంచి నింగికి ఎగురుతున్న పుష్పక్

# 'పుష్పక్' ప్రయోగం సక్సెస్

>> యోగ ప్రయోగాలకు 2012లోనే శ్రీకారం చుట్టింది. అయితే శుక్రవారం జరిపిన ప్రయోగంలో నూటికి నూరుశాతం ఉపయోగించిన పునర్వినియోగ రాకెట్లను తిరిగి సేకరించగలిగింది. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చల్లకెరె సమీపంలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఎటిఆర్) నుంచి పుష్పక్ ప్రయోగం చేపట్టారు. ఇస్రో ఈ పునర్వినియోగ రాకెట్‌కు రెక్కలు అమర్చి పుష్పక్ విమానాన్ని గుర్తుకుతెస్తూ పుష్పక్ పేరుపెట్టింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారుల సమక్షంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఈ ప్రయోగం జరిపారు. ఇందుకు సంబంధించి చిత్రదుర్గలో ఉన్న అనుకూల ప్రదేశాన్ని ఎంచుకున్నారు. ఇంతకుముందు కూడా అక్కడ హెలికాప్టర్ ద్వారా ఆర్‌ఎల్‌వి తరహా ప్రయోగం జరిపి ఉన్నారు. ఇస్రో తయారు చేసిన రీయూజబుల్ లాంచ్ వెహికల్‌లాటనమస్ ల్యాండింగ్ ప్రయోగాన్ని (ఆర్‌ఎల్‌వి ఎల్‌ఇఎక్స్-02)ను విజయవంతంగా జరిపారు. గత ఏడాది ఈ తరహాలో ఎల్ఇఎక్స్-01ను పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు స్వతంత్ర ల్యాండింగ్‌లో ప్రస్తుతం పుష్పక్ సామర్థ్యాన్ని ఎల్ఇఎక్స్-02 ద్వారా పరీక్షించారు. ఇదిపూర్తిగా మన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించడం విశేషం.

**4.5 కిలోమీటర్ల ఎత్తుకు:** ఐఎఫ్‌కు చెందిన చినూక్ హెలికాప్టర్‌లో ఆర్‌ఎల్‌విని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టారు. అవరోధాలు ఏర్పడినా వాటిని సరిదిద్దుకుంటూ నిర్దేశిత మార్గంలోకి వచ్చిన ఆర్‌ఎల్‌వి స్వయంగా ల్యాండ్ అయ్యింది. అత్యంత ఖచ్చితత్వంతో నిర్దేశించిన వేగంతో ప్రయాణించి రన్‌వేపై దిగిన ఈ వాహక నౌక బ్రేక్ పారాషూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్స్ స్టీరింగ్ సిస్టం సాయంతో తనకు తానుగానే నిలిచిపోయింది. ఆర్‌ఎల్‌వి స్వతంత్ర ల్యాండింగ్‌కు అవసరమైన నావిగేషన్, కంట్రోల్ సిస్టమ్స్, ల్యాండింగ్ గేర్ వంటి వాటిని డిసిలరేషన్ సిస్టమ్స్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక సామర్థ్యం నిరూపితమైంది. ఎల్ఇఎక్స్-1లో ఉపయోగించిన బాడీ ఫ్లైట్ సిస్టమ్స్‌నే ఈ ప్రయోగంలోనూ వాడారు. దీనితో హార్డ్‌వేర్, ఫ్లైట్ సిస్టమ్స్ పునర్వినియోగ సామర్థ్యం కూడా నిరూపించినట్లయింది. ఎల్ఇఎక్స్-01 పరిశీలనల అనంతరం అధిక లోడ్‌ను తట్టుకునేలా ఎయిర్ ఫ్రేమ్ స్ట్రక్చర్, ల్యాండింగ్ గేర్‌ను ఈసారి మరింత బలోపేతం చేసినట్లు ఇస్రో తెలిపింది. ఈ ప్రయోగాన్ని ఇస్రో ఇనర్షియల్స్ సిస్టం యూనిట్ లిక్విడ్ ప్రొపెల్షన్ సిస్టం సెంటర్‌తో కలిసి విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ వారు విజయవంతంగా చేపట్టారు.

ఐఎఎఫ్, ఎడిఇ, ఎడిఆర్‌డిఇ, సిఇఎంఐ ఎల్‌ఎసి కూడా సహకరించాయి. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌ఎల్‌విరాకెట్‌తో పాటు ఇందులో ఉపయో గించిన పరికరాలను సేకరించారు. ఇది భార తదేశపు మొట్టమొదటిపూర్తిస్థాయి పునర్వినియోగ వాహక నౌకగా చెబుతున్నారు. భవిష్య త్తులో జరిగే గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి క్షేమంగా అంతరిక్షం నుంచి తిరిగి వచ్చే సిస్టంల రూపకల్పనకు ఈ సాంకేతిక పరిజ్ఞానం కూడా అంతో ఇంతో దోహదపడుతుందని నమ్ముతున్నారు.

# పేదరిక నిర్మూలన దిశగా నూతన మేనిఫెస్టో

>> నుండి తప్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి కొత్త అవకాశాలను కల్పిస్తూ వారి అభివృద్ధి, అభ్యున్నతికి ప్రభుత్వం దోహద పడుతుందన్నారు.2019 స్థిరధర సూచి ప్రకారం మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,54,031గా ఉందన్నారు.అప్పట్లో మన రాష్ట్రం 18వ స్థానంలో ఉందన్నారు.మన రాష్ట్రం ఇప్పుడు తలసరి ఆదాయం రూ.2,19,618గా ఉండి,9వ ర్యాంకు సాధించిందన్నారు.మన ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం పరిధిలో గరిష్ట వయోపరిమితిని 60 సంవత్సరాలకు తగ్గించి సంతృప్త స్థాయిలో అమలు చేస్తోందన్నారు.ఈ పథకం కింద పెన్షన్ మొత్తంను జనవరి2024 నుండి నెలకు రూ.మూడువేలకు,ఆరోగ్య ఫించన్లు రూ.10వేలకు పెంచ బద్ధాయన్నారు.2019లో పెన్షనుల పంపిణీ మొత్తం నెలకు రూ.1,385 కోట్లు ఉండేదన్నారు.2024 జనవరి నాటికి రూ.1,986 కోట్లకు పెంచి అమలు చేస్తున్నామన్నారు.2019 నుండి తమ ప్రభుత్వం 66లక్షల,35వేల ఎంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా రూ.84వ731 కోట్లు పంపిణీ చేసామన్నారు.ప్రజల కష్టాలను పాదయాత్ర సమయంలో తాను నేరుగా గమనించానన్నారు.పేదరికం ఎంత భయంకరమైందో కొన్ని కుటుంబాలను చూసినప్పుడు గమనించానన్నారు.పేదరిక నిర్మూలన దిశలో మన ప్రభుత్వం ఉండాలనే సంకల్పం ఆ క్షణంలోనే ఏర్పడిందన్నారు.కష్టమొస్తే మా జగన్ అన్న,మా బిడ్డ ఉన్నాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.అందుకే తాను వారితోనే పొత్తుతో ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రజలే మన పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు.మంచి చేస్తాం.ప్రజలను వారి మద్దతు అడుగుతున్నామన్నారు.సీఎం జగన్ ఒక పక్క ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే “మేమంతా సిద్ధం” బస్సు యాత్రకు సన్నద్ధమగుతూనూ వీలైనంత వరకు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు.అక్కడి నేతలు,కార్యకర్తలతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతున్నారు.పార్టీలో క్షేత్రస్థాయి కేడర్,గృహ సారథులకు ఆయన పద నిర్ధేశనం చేస్తున్నారు.కచ్చితంగా అన్ని అసెంబ్లీలో గెలిచే దిశలో పార్టీ క్యాడరు కృషి చేయాలని కోరుతున్నారు.

# చంద్రబాబు, పురందేశ్వరి బంధువులు

>> లో మాపైనే ఆరోపణలు చేస్తున్నారు. మళ్ళీ ముఖ్యమంత్రి అవుతానని చంద్రబాబు కలలు కంటున్నారు.వాళ్ళకు చెప్పుకోవడానికి ఏమీ లేక ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. డ్రగ్స్ విషయంలో నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐకి లేఖ రాస్తామన్నారు. ఎన్నికల మిషన్ కుడా డ్రగ్స్‌పై దృష్టి పెట్టాలని కోరుతామన్నారు. ప్రజలను కన్ఫ్యూజ్‌చేసి పబ్బం గడుపుకోవాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు.డ్రగ్స్ కేసులో దొంగా దొంగా అన్నట్లు టీడీపీ ఆరోపణలు చేస్తోందన్నారు.చంద్రబాబడు,లోకేష్‌కుడా దీనిపై ట్వీట్ పెట్టడం ఎంటీ అన్నారు. నిజాలు తెలుసుకోకుండా ట్వీట్ ఎలా పెడతారు? పురందేశ్వరి కుమా రుడు,వారి వియ్యంకుడు ఆ కంపెనీలో వాటాదారులు,చంద్రబాబు బంధువులు కుడా ఉన్నారు. వారి ప్రమేయం బయటపడటంతో ఇప్పుడు మాపై వేస్తున్నారు.ఈ డ్రగ్స్ దొరకటం వలన దేశానికి పెద్ద రిలీఫ్, దీని వెనుక ఎవరు ఉన్నారో ఇప్పుడు దర్యాప్తులో తేలుతుంది.గతంలో గంజాయిని బాబు ప్రోత్సహిస్తే, గంజాయిని మా ప్రభుత్వం ధ్వంసం చేసింది. గంజాయి సాగు చేసేవారిని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించింది.డ్రగ్స్ ఇంపోర్టు చేసుకున్న సదురు ఆక్వా కంపెనీ మీద తమ ప్రభుత్వమే కేసులు కూడా పెట్టింది.డ్రగ్స్ కంటైనర్ వ్యవహారంపై పూర్తి విచారణ జరపాలని మిగతా దర్యాప్తు సంస్థలను కోరతామన్నారు.ఈ వ్యవహారానికి సంబంధించి తమపై తప్పుడు రాతలు రాసిన ప్రచురణ మాధ్యమాలపై ప్రెస్‌కౌన్సిల్‌కి ఫిర్యాదు చేసామన్నారు.రాష్ట్రంలో మళ్ళీ సీఎం జగన్ ప్రభుత్వమే వస్తుంది, ఇందులో డౌట్ లేదు, ఎలా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్నదే చంద్రబాబు ఆలో చనన్నారు.మేము పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నామన్నారు.సీఎం జగన్ “మేమంతా సిద్ధం” పేరిట బస్సు యాత్రకు బయలు దేరుతుంటే చంద్రబాబు ఉలికిపడుతున్నారన్నారు.పవన్ కల్యాణ్ ఎక్కడ పోటీ చేసినా తమ పార్టీ అభ్యర్థులు గెలుస్తారన్నారు.పిఠాపురంలో తమ పార్టీ వంగ గీత పవన్ కల్యా ణ్‌పై అత్యధిక భారీ మేజార్టీతో గెలుస్తారన్నారు.

# రూ.9.75 లక్షల నగదు స్వాధీనం

>> మేనేజర్ కూడా అధికారుల వద్దకు వచ్చినట్లు తెలిసింది. నగదు లభ్యం అయిన నేపథ్యంలో అల్లవరం తహశీల్దారు పి.సునీల్‌కుమార్ కూడా వచ్చి పరిశీలించారు. నగదుకు సంబంధించి పత్రాలు సంతృప్తి కరంగా ఉంటే నగదు వెనక్కు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎంపిడీఓ కృష్ణమోహన్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ శేఖర్‌బాబు, ఏంఈఓ 2 ఎస్ ఏడుకొండలు, కానిస్టేబుల్ లక్ష్మీ పాల్గొన్నారు.

# టిడిపి మూడో జాబితాలో బిసిలకు పెద్దపీట

>> ప్రయోజనాలే లక్ష్యంగా, అజెండాగా ఎన్డీఏలో చేరినట్టు తెలి పారు. పార్లమెంట్‌లో బలమైన గళం విన్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం పోరాటం చేయగలిగిన నాయకులనే అభ్యర్థులుగా బరిలోకి దించుతు న్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకే ఎంపిక చేసి ప్రకటిస్తున్నామని, రాష్ట్ర ప్రజలంతా ఆశీర్వదించాలని చంద్రబాబు కోరారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/03/24

| DAY - SINGAM SERIES Dr No:231 | DAY - KUIL SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 285237 | 1st Prize Rs.100000/- 329996 |
| 2nd Prize Rs.7000/- 15581 | 2nd Prize Rs.7000/- 21415 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15461 31659 48841 52439 56103 | 15333 27141 35098 35202 38270 |
| 66150 84718 85323 88796 98070 | 55474 75320 75840 77436 99380 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0519 0714 0887 1684 2592 2980 3958 | 0280 1228 2828 4643 5083 5458 6147 |
| 5590 6318 9751 | 7883 9426 9501 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1807 1961 2665 4665 5537 6459 6748 | 0551 3329 3793 3930 3946 5108 8035 |
| 7449 8433 8681 | 8642 8705 9553 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1776 3869 5195 6544 8036 8954 | 0085 1401 2645 4539 5315 6691 8428 |
| 0366 1895 3887 5206 6644 8161 8959 | 0105 1601 2788 4544 5373 6847 8479 |
| 0568 1995 3920 5209 6650 8184 9319 | 0108 1651 3062 4548 5554 7169 8759 |
| 0570 2120 3946 5217 6716 8233 9459 | 0205 1663 3203 4589 5597 7177 8880 |
| 0669 2175 3971 5385 7056 8253 9493 | 0290 1678 3259 4595 5603 7463 8984 |
| 0684 2475 3984 5440 7087 8359 9562 | 0606 1701 3303 4656 5726 7555 9172 |
| 0697 2722 4094 5608 7203 8374 9631 | 0657 1714 3315 4687 5744 7659 9276 |
| 0746 2746 4351 5744 7551 8437 9654 | 0715 1729 3331 4706 5836 7824 9331 |
| 0861 2809 4450 5815 7552 8482 9766 | 0840 1730 3444 4709 5870 7869 9615 |
| 0875 2912 4544 5935 7637 8495 9811 | 0856 1876 3490 4777 5953 7935 9836 |
| 0935 3251 4625 5963 7643 8512 | 0927 1982 3718 4854 6331 8095 |
| 0997 3290 4823 5995 7847 8589 | 0992 1994 3728 5095 6505 8183 |
| 1191 3525 4876 6053 7866 8672 | 1086 2025 3933 5143 6561 8278 |
| 1314 3529 4913 6076 7881 8695 | 1089 2061 4004 5168 6631 8318 |
| 1552 3745 4929 6405 7884 8812 | 1235 2268 4215 5232 6677 8397 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/03/24

| DAY - ROSA SERIES Dr No:231 | DAY - DEAR SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 171585 | 1st Prize Rs.100000/- 631439 |
| 2nd Prize Rs.7000/- 83249 | 2nd Prize Rs.7000/- 94882 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11224 12740 16590 53116 59599 | 02318 23208 37625 39796 46726 |
| 63152 77509 82954 83285 94667 | 58380 63054 65187 80833 99635 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0025 2076 3767 3952 4406 5265 5893 | 0496 2424 2552 2635 3179 5567 5850 |
| 7588 7811 9503 | 7955 8677 8970 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0286 0383 1505 1578 1741 2467 2643 | 0099 0851 1597 2983 4565 5195 6016 |
| 3816 5675 7006 | 7721 9133 9444 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0255 1544 3159 4505 5692 7660 9580 | 0003 1256 2656 4717 6178 7699 8921 |
| 0343 1560 3219 4558 5861 7679 9621 | 0031 1424 2768 4813 6246 7989 8957 |
| 0434 2111 3270 4736 5898 7744 9636 | 0046 1591 2922 4872 6269 8009 9169 |
| 0462 2127 3455 4816 6015 7814 9675 | 0110 1732 3004 5096 6313 8075 9182 |
| 0473 2229 3525 4830 6118 7817 9776 | 0385 1842 3182 5150 6405 8463 9285 |
| 0509 2277 3653 4842 6163 8094 9804 | 0472 1877 3226 5291 6491 8483 9358 |
| 0535 2379 3681 4991 6223 8120 9810 | 0505 1990 3477 5375 6612 8500 9622 |
| 0697 2451 3693 5080 6470 8500 9821 | 0534 2031 3606 5571 6960 8512 9782 |
| 0736 2697 3910 5228 6548 8618 9833 | 0594 2066 3731 5624 6974 8514 9885 |
| 0855 2774 4002 5259 6777 8722 9911 | 0683 2084 4080 5752 7235 8538 9964 |
| 1105 2798 4027 5270 6821 9099 | 0879 2221 4306 5753 7369 8582 |
| 1111 2808 4079 5338 6827 9132 | 0983 2245 4392 5977 7490 8602 |
| 1114 2837 4341 5394 6839 9286 | 1054 2250 4439 6098 7563 8760 |
| 1134 3020 4356 5654 7169 9488 | 1104 2464 4638 6142 7586 8765 |
| 1204 3134 4438 5667 7330 9495 | 1115 2560 4702 6144 7666 8787 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/03/24

| DAY - THANGAM SERIES Dr No:231 | DAY - VAIRAM SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.100000/- 462884 | 1st Prize Rs.50000/- 719916 |
| 2nd Prize Rs.7000/- 38768 | 2nd Prize Rs.7000/- 43466 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04870 07876 08649 50455 51278 | 05518 12322 32210 34351 43961 |
| 53827 59193 73258 93119 98511 | 47611 56100 58464 76279 85188 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0104 0869 2665 4680 5731 7190 8010 | 0351 0418 1503 4001 4716 4951 5670 |
| 8213 8898 8964 | 7115 7866 7917 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1013 2785 3014 3209 5248 5776 6352 | 1092 1413 2584 3094 4593 6069 6583 |
| 6456 8016 8035 | 7167 7485 7522 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0507 1676 2846 4722 6041 7635 8747 | 0170 1707 3703 5547 7080 8063 9347 |
| 0676 1878 3065 4737 6121 7741 8769 | 0179 1906 3811 5597 7099 8076 9498 |
| 0703 1909 3166 4739 6193 7787 8813 | 0220 2150 3879 5637 7160 8097 9558 |
| 0735 1914 3207 4938 6208 7834 8859 | 0275 2300 4052 5976 7257 8269 9586 |
| 1012 1991 3620 4948 6340 7879 9328 | 0468 2429 4088 6143 7277 8295 9621 |
| 1114 2017 3738 4966 6426 7918 9334 | 0556 2455 4115 6286 7390 8339 9772 |
| 1243 2019 3781 5190 7075 7984 9467 | 0571 2473 4216 6508 7456 8402 9794 |
| 1323 2046 3947 5389 7087 8101 9481 | 0654 2509 4484 6517 7642 8527 9823 |
| 1334 2409 4078 5449 7104 8106 9506 | 0782 2556 4557 6778 7691 8613 9917 |
| 1346 2517 4167 5508 7247 8401 9647 | 1024 2644 5057 6808 7695 8641 9990 |
| 1387 2579 4259 5568 7270 8454 | 1492 2711 5156 6855 7763 8695 |
| 1535 2617 4288 5616 7289 8489 | 1626 2851 5239 6892 7797 8801 |
| 1555 2642 4454 5627 7397 8567 | 1632 3203 5358 6999 7803 8843 |
| 1563 2668 4621 5845 7515 8579 | 1645 3266 5364 7024 7804 8921 |
| 1597 2720 4659 5963 7600 8681 | 1670 3684 5479 7051 7823 9111 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:231 | DAY - MANI SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 521339 | 1st Prize Rs.50000/- 824738 |
| 2nd Prize Rs.7000/- 87523 | 2nd Prize Rs.7000/- 07378 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07696 18542 21515 25147 26543 | 21873 32057 34952 40064 48727 |
| 33196 41905 42980 44113 52382 | 60339 70107 71826 78606 79017 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0984 1233 3575 3911 4681 6866 7012 | 0075 0500 1354 2882 3108 3465 3485 |
| 8985 9091 9484 | 5902 6928 9612 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0079 2439 3306 3486 4365 7282 8094 | 1670 2090 2802 3021 3520 3812 4681 |
| 9241 9462 9597 | 4897 7601 8852 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0061 1051 2419 3837 5097 6940 8675 | 0352 1553 3722 4916 6716 7788 8818 |
| 0087 1272 2628 3846 5160 6948 8753 | 0625 1676 3774 5019 6816 7836 8963 |
| 0164 1375 2681 4020 5415 7027 8803 | 0664 1844 3861 5261 6827 8113 8986 |
| 0168 1549 2741 4104 5432 7052 9078 | 0690 1930 3916 5275 6924 8190 9115 |
| 0228 1551 2764 4118 5578 7175 9378 | 0794 2012 3984 5628 6964 8233 9411 |
| 0276 1554 2896 4128 5640 7322 9433 | 0815 2077 4075 5738 7229 8298 9604 |
| 0360 1723 3186 4154 6080 7596 9495 | 0817 2364 4141 5793 7270 8311 9633 |
| 0496 1804 3245 4317 6160 7598 9538 | 0942 2830 4324 5803 7307 8420 9677 |
| 0709 1848 3289 4401 6234 7633 9641 | 0949 2918 4391 5804 7503 8599 9906 |
| 0762 1988 3349 4407 6240 7920 9990 | 0997 3024 4439 6123 7524 8636 9946 |
| 0838 2160 3601 4444 6287 7928 | 1018 3045 4543 6127 7608 8668 |
| 0861 2209 3616 4516 6337 8016 | 1037 3101 4593 6150 7707 8678 |
| 0912 2228 3640 4743 6529 8087 | 1176 3440 4689 6351 7745 8679 |
| 0926 2252 3757 4815 6657 8322 | 1402 3708 4772 6418 7750 8721 |
| 0935 2404 3788 4950 6703 8587 | 1450 3719 4863 6437 7784 8785 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/03/24

| DAY - KUMARAN SERIES Dr No:231 | DAY - VISHNU SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.50000/- 976743 | 1st Prize Rs.50000/- 552314 |
| 2nd Prize Rs.7000/- 57624 | 2nd Prize Rs.7000/- 36765 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01997 11854 41608 44074 55580 | 02131 08318 15139 36671 45780 |
| 68237 68485 77106 79097 84393 | 57686 59719 66815 86365 98587 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2117 2627 2812 2946 3522 4118 4748 | 0025 1140 1348 1436 1959 2847 5933 |
| 5302 6619 8990 | 8794 8900 9723 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2333 4793 5040 6170 6485 7975 8009 | 0186 0507 2088 2715 4502 5517 6026 |
| 8729 9051 9076 | 6123 8797 9174 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1548 4592 5565 6584 8351 9265 | 0066 2185 3635 4173 5655 7093 8197 |
| 0125 1620 4642 5704 6690 8386 9347 | 0114 2229 3700 4180 5942 7124 8513 |
| 0150 1867 4671 5710 6844 8410 9359 | 0116 2249 3711 4200 6032 7187 8916 |
| 0216 2059 4682 5770 6927 8456 9409 | 0390 2361 3732 4222 6170 7198 8944 |
| 0223 2105 4747 5957 7005 8560 9500 | 0476 2534 3818 4309 6214 7425 9238 |
| 0272 2423 4765 6064 7252 8759 9512 | 0733 2588 3848 4602 6251 7528 9258 |
| 0661 3238 4782 6102 7421 8788 9535 | 0858 2639 3894 4627 6270 7534 9344 |
| 0721 3296 4844 6127 7641 8810 9542 | 0973 2769 3972 4782 6310 7591 9610 |
| 0731 3423 4970 6206 7654 8960 9769 | 1246 2797 3984 4810 6383 7626 9749 |
| 1131 3632 5123 6276 7692 9054 9989 | 1300 3302 4029 5053 6385 7895 9811 |
| 1207 3640 5176 6359 7713 9067 | 1406 3322 4068 5058 6530 8014 |
| 1216 3790 5328 6450 7996 9077 | 1580 3347 4088 5097 6540 8042 |
| 1302 3962 5334 6452 8108 9085 | 1786 3388 4103 5121 6715 8125 |
| 1406 4041 5479 6463 8188 9105 | 1859 3406 4113 5227 6735 8162 |
| 1430 4212 5535 6500 8206 9106 | 1864 3626 4128 5504 6998 8177 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/03/24

| SWARNALAXMI SERIES Dr No:231 | DAY - LION SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 735202 | 1st Prize Rs.50000/- 745666 |
| 2nd Prize Rs.7000/- 68712 | 2nd Prize Rs.7000/- 89121 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13704 24332 24632 35951 46451 | 12692 23179 34548 45549 56192 |
| 57766 68372 79143 81678 92201 | 56619 67274 78748 89556 91824 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1333 2285 3915 5844 5923 6179 6251 | 0974 1201 1540 2623 3136 7131 7346 |
| 6428 8062 8248 | 7369 8426 9257 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1051 4118 4479 5177 5244 5330 6354 | 1458 1778 2205 2897 4042 4311 4655 |
| 6921 7448 9307 | 5139 7693 9656 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0194 2101 3977 4827 6419 7270 9099 | 0216 1920 3472 4563 6080 7256 8852 |
| 0482 2227 4087 5071 6430 7542 9207 | 0319 1990 3532 4681 6121 7385 8886 |
| 0486 2236 4093 5122 6548 7685 9282 | 0479 2256 3747 4701 6174 7415 9013 |
| 0563 2248 4126 5134 6598 7868 9292 | 0712 2552 3776 4846 6506 7430 9217 |
| 0889 2428 4129 5148 6633 7878 9434 | 0755 2602 3805 5044 6659 7578 9697 |
| 1106 2506 4246 5153 6690 7922 9570 | 0790 2626 3818 5095 6854 7685 9770 |
| 1114 2668 4436 5219 6782 8182 9655 | 0919 2676 3833 5189 6860 7859 9805 |
| 1250 2781 4454 5521 6829 8214 9918 | 1065 2737 3988 5265 6861 8004 9877 |
| 1320 2786 4539 5800 6875 8242 9922 | 1118 2777 4028 5289 7012 8196 9899 |
| 1350 3003 4550 6038 6966 8301 9941 | 1336 2988 4040 5686 7021 8200 9930 |
| 1537 3059 4650 6119 6991 8442 | 1408 3088 4300 5814 7114 8363 |
| 1590 3417 4659 6264 7092 8726 | 1568 3173 4397 5889 7145 8469 |
| 1672 3592 4751 6350 7149 8858 | 1580 3295 4455 5913 7179 8622 |
| 1682 3916 4779 6355 7228 8954 | 1705 3324 4486 5967 7193 8781 |
| 1914 3919 4792 6374 7250 9060 | 1742 3345 4545 6004 7234 8810 |



శుక్రవారం భూటాన్ ప్రధాని త్సేరింగ్ తోబ్గేతో చర్చలు జరుపుతున్న ప్రధాని మోడీ

# కాంగ్రెస్‌కు బిజెపి ఎంపి కంపెనీ విరాళం

>> బిజెపి టైఅప్‌లో విశాఖ బిజెపికి వెళ్లింది. అందువల్ల ఈస్థానంనుంచే పోటీచేయాలని నిర్ణయించిందని ఆయన చెపుతున్నారు. 2019వరకూ టిడిపిలోనే ఉన్న సిఎం రమేష్ పార్టీ రాజ్యసభ ఎంపిగా తెలంగాణనుంచి 2014నుంచి 2018వరకూ కొనసాగారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఆయన కుమారుడు రిత్విక్‌రమేష్ ఆర్విపిఎల్‌కు ఆపరేషన్స్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. కుటుంబసభ్యులు కూడా కంపెనీ బోర్డులో సభ్యులు. చంద్రబాబు హయాంలోనే సీఎం రమేష్‌కు అనేక భారీ నిర్మాణాలు, సాగునీటిప్రాజెక్టుల కాంట్రాక్టులు కూడా దక్కాయి. టిడిపి ఎంపిగా ఉన్న కాలంలో ఆనాటి వైఎస్ఆర్ సతీమణి వైఎస్ విజయలక్ష్మి హైకోర్టులో పిటిషన్‌వేసి సిబిఐ దర్యాప్తును కోరారు. కంపెనీ రాబడులు 2003లో 61 కోట్లు ఉంటే ఒక్కసారిగా 2009నాటికి 488 కోట్లకు ఎలాపెరిగాయని ఆమెదర్యాప్తు జరిపించాలనికోరారు. అయితే రాజకీయంగా వచ్చిన పిటిషన్ అని హైకోర్టు కొట్టివేసింది. 2018 అక్టోబరునాటికి సీఎం రమేష్ టిడిపి ఎంపిగానే ఉన్నారు. ఆనాడు ప్రముఖ ఆంగ్లదినపత్రికలో ఆదాయపు పన్ను, ఈడీ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారని, కడపనివాసంలోను, ఆర్విపిఎల్ ఆఫీసు ఆవరణల్లోను దాడులునిర్వహించారని, 100 కోట్లకు సంబందించిన లావాదేవీలపై సోదాలునిర్వహించారన్నారు. ఆర్విపిఎల్ లెక్కకు రాని లావాదేవీలతో 74 కోట్ల రూపాయలు నిధులు బదలాయించిందని మరో 26 కోట్లరూపాయలు కూడా ఇదే విధంగాబోగస్ లావాదేవీలు ఉన్నట్లు ఈడీ, ఐటి అధికారులు గుర్తించారు. ఈ దాడులు జరిగిన కొన్ని నెలలకే అంటే 2019 జూన్‌నెలలో సిఎంరమేష్ బిజెపిలో చేరిపోయారు. ఆ తర్వాత ఆయన నివాసంలోకానీ, కార్యాలయాల్లోకానీ ఎలాంటి దాడులు, సోదాలు జరక్క తపోవడం విశేషం.

# వేసవి నీటి ఎద్దడి నివారణకు రూ.115కోట్లు

>> భూగర్జజలాలు తగ్గిన ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తన కార్యాలయం నుంచి వివిధ విభాగాల అధికా రులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పూర్తి కావచ్చిన మంచినీటి పథకాలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని ఆదేశించారు.మంచినీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప. క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థానిక సంస్థలు మంచినీటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు,శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా దృష్టిపెట్టి మరి చేయాలన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక నిర్దేశిత కార్యచరణ క్రమం తప్పకుండా జరగాలన్నారు..పంచాయితీల పరి ధిలో బోర్లుకు మరమ్మత్తులు చేయాలన్నారు. అవసరమైన చోట కొత్తబోర్లు ఏర్పాటు చేయా లన్నారు.రక్షిత మంచి నీటి పథకాల ట్యాంకులు అవసరతలకు అనుగుణంగా నీటిని కలిగి ఉండాలన్నారు.సంప్‌వెల్స్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మంచినీటి నిల్వలను కలిగి ఉండాలన్నారు.మంచినీటి కుళాయి ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు.ఎక్కడైనా మం చినీటికి ఇబ్బంది కలిగితే 1904 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్క రించాలని ఆదేశించారు. పశువుల దాహార్తి కోసం నీటికి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు బోరులను అద్దెకు తీసుకోవడంతో పాటు ఇప్పటికే ఉన్న బోరుల లోతు మరింతగా చేయాలన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపడం వంటి పనులు చేస్తున్నట్లు చెప్పారు.నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలు,శివారు కాలనీలకు ట్యాంకర్లు ద్వారా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు. నీటి ఎద్దడి ఉన్న 1,354 ఆవాసాలకు జూన్ వరకు ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేయాలని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.ఈ నెలలో 109 ఆవాసాలకు ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరాకు అనుమతి మంజూరు చేసామని తెలిపారు. మున్సిపల్ పరిపాలన శాఖ కమీషనర్ శ్రీకేశ్ బాలాజీరావు,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్ఎస్ రావత్,కేవీవీ సత్యనారాయణ,ఆర్వీ కృష్ణారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. ఆరు రోజుల కస్టడీ

>> వాదించారు. సౌత్ గ్రూప్ తరపున కొందరి నుంచి కేజ్రీవాల్ వంద కోట్ల రూపాయలను డిమాండ్ చేశారని ఈడీ తరపున వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులపై ఆప్ అధినేత కేజ్రీవాల్ నిఘా వుంచి, వారి రాకపోకలపై వివరాలను ముందుగానే సేకరించినట్లు తమకు ఆధారాలు లభించాయని ఆయన కోర్టుకు విన్నవించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ పాత్రపై ఇ ప్పటికే అరెస్టయిన నిందితులు అప్రూవర్లుగా మారి వాంగ్మూలం ఇచ్చారని, వీటన్నింటిని క్షుణ్ణంగా ప రిశీలించిన తరువాతే కోర్టు అనుమతితో ఆయన్ను అరెస్టు చేశామని, ఈ సందర్భంగా ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదని, కేజ్రీవాల్ అరెస్టుపై కుటుంబ సభ్యులకు 28 పేజీలతో కూడిన రాతపూర్వక సమాచారం అందించామని అదన పు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కేజ్రీవాల్‌ను విచారించేందుకు వరుసగా తొమ్మిదిసార్లు సమన్లు జారీచేసినా విచారణకు రాలేదని, ప్రతీసారి ఏదో కహాని చబుతూ గైర్హాజర్ అవడం పరిపాటిగా మారిందని ఆయన తెలిపారు. ఈ కేసులో కేజ్రీవాల్ నుంచి అనేక విషయాలను రాబట్టాల్సి వున్నందున ఆయనను పది రోజుల కస్ట డీకి ఇవ్వాలని అదనపు సొలిసి టర్ జనరల్ కోర్టును అభ్యర్థించారు. కేజ్రీవాల్‌తో పాటు ఇప్పటికే ఈడీ కస్టడీలో వున్న కవిత నుంచి లభించిన సమాచారం ఆధారంగా వి చారణలో కొత్త విషయాలు వె లుగుచూసే వీలుందని ఆయన తెలిపారు. ఈ కేసులో కవిత వెల్లడించిన వాంగ్మూలంలోనూ కేజ్రీవాల్ పాత్రపై నమ్మదగ్గ ఆధారాలు లభి ంచాయని ఆయన కోర్టుకు వివ రించారు. లిక్కర్ స్కాంలో భారీగా డబ్బులు చేతులు మారాయని, ఇదంతా హవాలా రూపంలో కొనసాగిందని, ఇందులో మనీలాండరి ంగ్ కోణం దాగి వుందని అదనపు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కాగా కేజ్రీవాల్‌పై ఈడీ అధికారులు మోపిన అభియోగాలను ఆయన తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఇది ముమ్మాటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా అంతమొందించడానికేనని వారు పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని ఈడీ చెబుతు న్నదాంట్లో ఎంతమాత్రం వాస్తవం లేదని, ఇందులో ఆప్ నేతల పాత్ర వుందనడానికి కూడా ఎలాంటి సాక్ష్యాలు లేవని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు కోర్టుకు వివరి ంచారు. ప్రతీ రాష్ట్రం తనకు అనుకూ లమైన మద్యం పాలసీని తయారు చేసుకున్నట్లుగానే ఢిల్లీ కూడా సొంతంగా ఒక విధానాన్ని ఎంచుకుందని, ఇందులో ఎవరికీ ఎ లాంటి అభ్యంతరాలు వుండాల్సిన అవసరం లేదని వారు వాదించారు. ఇతర రాష్ట్రాల మద్యం పాలసీల్లో లేని అడ్డంకులు ఒక్క ఢిల్లీలోనే వున్నాయని ఈడీ ఆరోపిస్తుండడం వింతగా వుం దని కేజ్రీవాల్ తర పు న్యాయవాదులు వెల్లడించారు. కేజ్రీవాల్ ప్రస్తుతం ఢిల్లీ సిఎంగా వుండడంతో పాటు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎని ్నకల్లో కీలకంగా వ్యవహ రించనున్నారని, ఈ సమయంలో ఈడీ అధికారులు కావాలని ఆయనను అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర వుందని వారు వాదించారు . పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి ఆప్‌ను ఒంటరి చేయాలనుకోవడంలో ఇదో కుట్రగా వారు అభివర్ణించారు. కేజ్రీవాల్ అరెస్టు పూర్తిగా అక్రమ మని, ఆయనను వెంటనే విడుదల చేయాలని న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కేజ్రీవా ల్‌కు ఆరు రోజుల ఈడీ కస్టడీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చారు. అంతకు ముందు దీనిపై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో కస్ట డీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఆదేశాల తరువాత ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను తమ కార్యాలయానికి తరలించారు. మరోవైపు కోర్టులో కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడవున్నా తన జీవితం పూర్తిగా ప్రజలకే అంకితమని పేర్కొన్నారు.

**ముగిసిన కవిత ఆరవ రోజు ఈడీ విచారణ:** ఇదిలావుండగా లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి ఈడీ కస్టడీలో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఆరవ రోజు విచారణ శుక్రవారం నాడు ముగిసింది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ విచారణలో ఈడీ తరపున డిప్యూటీ డైరక్టర్ భానుప్రియా మీనాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆరవ రోజు విచారణలో ఈడీ అధికారులు పలు అంశాలను కవిత ముందు వుంచి ప్రశ్నల వర్షం కురిపించారని సమాచారం. ఈడీ అధికారుల ప్రశ్నలకు కవిత కొన్నిం టికే సమాధానాలు ఇచ్చారని, మిగతా వాటికి మౌనం వహించారని తెలిసింది. మరోవైపు కవిత ఈడీ కస్టడీ శనివారంతో ముగియనుంది. మధ్యాహ్నం 12 గంటల స మయంలో కవితను ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. అనంతరం కవితను తీహార్ జైలుకు తరలించే వీలుంది. మరోవైపు ఇదే కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సైతం ఈడీ కస్టడీకి రావడంతో శనివారం ఉదయం ఆయనను, కవితను ఎదురెదురుగా వుంచి విచారించే వీలుందని సమాచారం. ఇందుకోసం ఈ డీ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో కవితతో పాటు కేజ్రీవాల్ కీలకంగా వ్యవహరించారని ఈడీ అధికారులు మొదటి నుంచి ఆరోపిస్తుండడం తెలిసిందే. వీరిద్దరిని కలిపి విచారిస్తే అనేక విషయాలు వెలుగు చూస్తాయని కూడా ఈడీ అధికారులు అనేకమార్లు తెలిపారు. ఈ అవకాశం ఇప్పుడు లభిం చడంతో ఈడీ అధికారులు శనివారం నాడు కవితతో పాటు కేజ్రీవాల్‌ను ఒకేచోట వుంచి విచారించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. మరోవైపు కవితను మరో వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోరే వీలుంది. వారం రోజుల కస్టడీలో కవిత పెద్దగా సమాచారం ఏమీ వెల్లడించనందున ఆమెను మరోదఫా విచారి ంచేందుకు అనుమతించాలని ఈడీ కోర్టును కోరనుందని సమాచారం. కేజ్రీవాల్ కూడా తమ కస్టడీలో వుండడంతో ఈ కేసులో ఇద్దరిని కలిపి విచారిస్తే మరిన్ని విషయా లు వెలుగుచూసే వీలుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. దీనిపై కోర్టు ఎలా స్పందిస్తుందో చూడాల్సి వుంది.

## వారం - వర్జ్యం

తేది: 23-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి ఉ 7:18 , పుబ్బ పూర్తి
వ,మ 01:29 -3:17,
దు:ఉ 06:18 - 07:55,
శుభసమయం ఉ.8:00-8:30,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభ**:నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం**: నూతన పెట్టుబడులకు అనుకూలం కాలం. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలం.

**కర్కాటకం**: సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**సింహం**: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య**: ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. అనుకోని అతిథి నుంచి శుభవార్తలు వింటారు.

**తుల** : నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృశ్చికం**:నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**ధనుస్సు**: సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**మకరం** :దూరప్రయాణాలు లాభిస్తాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం**:ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం**: బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీతం ఆకర్షిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## కోనలో పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న మాజీ సిఎం చంద్రబాబు

**రాపూరు,(నెల్లూరు) మార్చి22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శించుకోన్నారు. హైదరాబాదులోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి గోనుపల్లికి హెలికాప్టర్‌లో చేరుకున్న చంద్రబాబు నాయుడు అక్కడి నుండి నేరుగారోడ్డు మార్గాన పెంచలకోన చేరుకున్నారు.కోనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆలయ అధికారులు సాధర స్వాగతం పలికారు. కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాములు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆధికారులు ఆయనకు స్వామి వారి చిత్రపతాన్ని,స్వామి వారి ప్రసాదాన్ని ఆందజేశారు. అర్చకస్వాములు ఆయనకు వేదమంత్రాలతోఆశీర్వచనాలు ఆందజేశారు.అనంతరం ఆయన నేరుగా గోనుపల్లి గ్రామం వద్ద వున్న హెలిఫ్యాడ్‌కు చేరుకోని విజయవాడకు బయలుదేరి వెళ్లారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి,టిడిపి పాలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, వెంకటగిరి,సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులుకురుగోండ్ల సాయిప్రియ,మాజీ ఏమ్మెల్యేలు నెలవల సుబ్రమణ్యం,పరసా రత్నం, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కోండేపి గంగా ప్రసాద్,వేమిరెడ్డి పట్టాబి రామి రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, రాపూరు మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, కోండ్లపూడి రాఘవ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, తిరుపతిపార్లమెంట్ టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్, పెంచలకోన దేవస్థానం మాజీ సభ్యుడు పీర్ల సోమయ్య, వెంకటగిరి,రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్‌లు రాజేశ్వర రావు, బెల్లంకోండ మస్తాన్ నాయుడు, వెంకటగిరి నియోజకవర్గం పరిధి లోని పలువురు టిడిపి,జనసేన నాయకులు వున్నారు.

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత!



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో శుక్రవారం పోలీసులు గంజాయి పట్టుకున్నారు. భద్రాచలం మీదుగా హైద్రాబాద్‌కు బొలేరో వాహనంలో తరలిస్తున్న గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. 66 కేజీల గంజాయి పట్టుకున్నట్లు తెలిసింది. 32 ప్యాకెట్ల రూపంలో దొరికినట్లు సమాచారం. దీని విలువ సుమారు రూ.17లక్షలు అంచనా ఉండవచ్చునని తెలుస్తోంది. గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన జారీ చేయలేదు.

## ప్రచారాల్లో పాల్గొన్న వలంటీర్లు ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

### రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి



**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 22,ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రచారాల్లో ఉద్యోగులు,వాలంటీర్లు,ఔట్‌సోరి ్సంగ్ ఉద్యోగులు ఎవరూ పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు.సార్వత్రిక ఎన్నికల ఎన్నికకోడ్ అమల్లోకి వచి ్చన అనంతరం రాజకీయ నాయకుల సమావేశాలకు హాజరైన 12మంది వాలంటీర్లను,ప్రజాప్రతినిధులతో ప్రచారాల్లో ఉన్న ఇద్దరు ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను తొలగిస్తూ కమీషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాల్సి ందేనని,నిబంధనలు మీరి ఉద్యోగులు రాజకీయ పార్టీల ప్రచారాలు సభలో పాలొ ్గంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ప్రత్తిపాడు నియోజకవర్గ ఓ రాజకీయ పార్టీ అభ్యర్థి ్ధ తన ఇంట్లో నిర్వహించిన రాజకీయ సమావేశానికి స్థానిక సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు హాజరైనట్లు గుర్తించడం జరిగిందన్నారు. గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నివేదిక మేరకు సమావేశానికి హాజరైన అల్లాడి పార్వతి, ఎస్. సుధాకృష్ణవేణి, కె.నాగవర్ధినిదేవి, యు. పుషా ్పంజలి,డి.నీలిమ, ఎం. నాగేశ్వరరావు, ఎ.భాగ్యలక్ష్మీ, ఎం.శిరీష, డి.శిరీష, బి. సాయి, పి.భాగ్యశ్రీ, పి. సురేంద్రబాబులను వాలంటీర్ విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.అలాగే నగరపాలక సంస్థకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధి వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇద్దరు మినహా అందరూ రిపోర్టు చేశారని,రిపోర్టు చేయకుండా ఎన్నికల ప్రచారంలో ఉన్న ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులైన నాగ కుమార్,సతీష్‌లను విధుల నుండి తొలగించామన్నారు.అలాగే డిప్యూటీ మేయర్‌ల వద్ద ఉన్న నగరపాలక సంస్థ ఔట్‌సోరి ్సంగ్ సిబ్బంది అందరూ నగరపాలక సంస్థకు రిపోర్టు చేయడం జరిగిందన్నారు.

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు,ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగులు ఎవరైనా రాజకీయ పార్టీల ప్రచారాల్లో లేదా సభలో పాలొ ్గంటే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## విశాఖ డ్రగ్స్ అంశంపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్సీ ఫిర్యాదు

### - ఘటన పరిధిలో చంద్రబాబు, లోకేష్, పురేందశ్వరిల పాత్రపై అనుమానం



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,మార్చి22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో డ్రగ్స్ పట్టుబడ్డ అంశంపై ఏపీ అధికార పార్టీ వైఎస్సార్సీపీ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసింది. విశాఖ మాదక ద్రవ్యాల ముఠా పరిధిలో టీడీపీ అధినేతలు నారా చంద్రబాబు,ఆయన కుమారుడు లోకేష్‌ను,మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి, ఇతర కుటుంబ సభ్యుల కార్యకలపాలపై రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి ఫిర్యాదు చేసారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులను ప్రోత్స హించడడానికి టీడీపీ నేతలు ఈ డ్రగ్స్‌ని తెప్పించే ప్రయత్నం చేసారని ఫిర్యాదులో ఆరోపించారు. వై కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్ని వెంకట్రామయ్య (నాని), లేళ్ళ అప్పిరెడ్డి, మల్లాది విష్ణు, మనోహర్ రెడ్డి, నారాయణ మూర్తి సీఈవో తో బేటీ అయ్యారు. చంద్ర బాబు అవాస్తవాలతో వై ఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన ఎక్స్ వేదికలో చేసిన ట్వీట్‌పైన చర్యలు తీసుకోవాలని వారు తమ ఫిర్యాదులో పేర్కోన్నారు.ఈ అంశంపై లోతుగా విచారణ జరపాలన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అధికారికి డ్రగ్స్ వ్యవహారంపై ఫిర్యాదు చేసామన్నారు.ఈ ఘటనలో చంద్రబాబు, పురందేశ్వరి,లోకేష్ పాత్రలపై విచారణ జరపాలని కోరారమన్నారు.ఈ డ్రగ్స్ వ్యవహారం బయటకు రాగానే తమ పార్టీని బదనాం చేసేందుకు ఎందుకు చంద్రబాబు అతని అనుకూల మాధ్యమాలు ప్రయత్నిం చాయో కుడా నిగ్గు తేల్చాలని డిమాండ్ చేసారు. విశాఖలో డ్రగ్స్‌ను సీబీఐ పట్టుకుందన్నారు.ఈ విషయంలో సీబీఐ నోరు విప్పకుండానే చంద్రబాబు తమ పార్టీపై విషం కక్కాడన్నారు.ఆ డ్రగ్స్ లావాదేవీలు జరిపిన సంస్థలు ఎవరో తెలకుండానే చంద్రబాబు ట్వీట్ చేసాడు. చంద్రబాబు మరిది, వదినకి చుట్టాల పిల్లలే డ్రగ్స్ వ్యవహారంలో ఉన్నారన్నారు. చంద్రబాబు ఓటు కోసం డ్రగ్స్ పంచేందుకు తెచ్చారేమో అన్న అనుమానం ఉందన్నారు. దీనిలో చంద్రబాబు,లోకేష్‌లపై విచారణ జరపాలని కోరామన్నారు.గతంలో అయిదేళ్ళ కిందట సింగ్‌పూర్ మంత్రిని తెచ్చాడు. ఆ మంత్రి జైల్లో ఉన్నాడు,చంద్రబాబుకు పలు దేశాల్లో మాఫియాలతో అంటకాగిన చరిత్ర ఉందన్నారు.

రాజకీయాల కోసం ఆయన ఎంతకైనా దిగజారి పోతారన్నారు. డ్రగ్స్‌ను ఓట్లను పంచకుండా అడ్డుకోవాలని ఈసీని కోరామన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఈసీ నిబంధనలు ఉన్నాయన్నారు.చంద్రబాబు సతీమణి ఎన్నికల కోడ్‌ను వినియోగించి ఓటర్లను ప్రభావితం చేయడానికి చెక్కులు పంచారన్నారు.ఈ వ్యవహారాలన్నింటిపై ఈసీని విచారణ కోరామన్నారు.

## విజయవాడలో కారులో తరలిస్తున్న రూ.1.60కోట్లు విలువైన నగలు,నగదు స్వాధీనం

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలను అనుసరించి ఏపీలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.ఈ క్రమంలోనే విజయవాడ గవర్నర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 1,60కోట్లు నగలు.నగదును ఒక కారునుంచి స్వాధీనం చేసుకున్నారు.గాదె రవీంద్రబాబు అనే వ్యక్తి ఎన్టీఆర్ కాంప్లెక్స్ సమీపంలో కారును పార్కు చేస్తుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇంచార్జీ గోవింద్‌హకుమార్, జి.సుబ్బారెడ్డి,గవర్నర్‌పేట సీఐ.ఎస్ఐ అనుమానంతో పట్టుకున్నారు.కారును తనిఖీ చేయగా 26.33లక్షల నగదు,2.6కేజీల బంగారు నగలు గుర్తించారు.వీటికి రవీంద్రబాబు తగిన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసారు.వాటిని ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీకి పరిశీలన కోసం సమాచారం అందించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసారు.

నగలు.నగదుకు సఒబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు. నగదు అంశాల గురించి పోలీసులు బస్సు.రైలు ప్రయాణీకులను తనిఖీ చేస్తున్నట్లు సమాచారం.

## రాష్ట్రంలో నెలాఖరు వరకు పలు రైళ్ల రద్దు

### - మరికొన్ని దారి మళ్లింపు..

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజన్‌లో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో, బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతం చెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల న ఇర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ నెలాఖరు వరకు పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54, ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 27నుంచి 30 వరకు రద్దు చేయడంతోపాటు, గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి 31 వరకు రద్దు చేశారు. గుంతకల్లు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 07288 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, ద్రోణాచలం-గుత్తి-గ్రోణాచలంల మధ్య తిరిగే నెంబర్ 07289/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లను ఈ నెల 27 నుంచి 30 వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07291 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, కర్నూలు నుంచి నంద్యాల వెళ్లే నెంబర్ 07499 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, నంద్యాల నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్07498 ప్రత్యేక పాసింజర్ రైలును ఈనెల 27 నుంచి 31 వరకు,కర్నూలు సిటీ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07292 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి 31 వరకు రద్దు చేశారు.ఈనెల 27న, హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి కోటల మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 29న, సత్యసాయి ప్రశాతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 2283 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి కోటల మీదుగా మళ్లించామన్నారు.

## ప్రతి ఒక్కరు జకాత్ చెల్లిస్తే ముస్లిం సమాజంలో పేదరికమే ఉండదు! :హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్



జామియా మజిద్‌లో ప్రసంగిస్తున్న రేహాన్

**శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త** ఇస్లాం మతంలో పేర్కొన్నట్లు మానవుడు ఆచ రించాల్సిన ఐదు సిద్ధాంతాల్లో ఒకటైన జకాత్ చెల్లింపును నిబంధనల మేరకు చెల్లిస్తే ముస్లిం సమాజంలో పేదరికమే ఉండదని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు.శుక్రవారం జామియా మస్జిద్‌లో రంజన్ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక సమావేశంలో ఆయన ముస్లింలకు దిశ దెశ నిర్దేశం చేస్తూ జకాత్,ఫిత్రా చెల్లింపులకు సంబంధించి వివరించారు.నేడు సమాజంలో పేదరికం విలయ తాండవ చేస్తుందన్నారు.ఈ దుర్భర పరిస్థితి పోవాలంటే ప్రతి ఒక్కరు ఇస్లాం మత సిద్ధాంతం మేరకు జకాత్‌ను చెల్లించాలని సూచించారు. ముస్లింగా జన్మించిన ప్రతి ఒక్కరు తన సంపాదనలో ఏడాదికి ఒక సారి 2శాతం జకాత్ గా నిరుపేదలకు అందించాలని దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొనబడిందన్నారు. అలాగే మన వద్ద ఉన్న బంగారు మీద కూడా లెక్క కట్టాల్సి ఉంటుందన్నారు. ముస్లింలు ఆచరించాల్సిన ఐదు ధర్మాలు కలిమా, నమాజు, ఉపవాస దీక్ష,హజ్, జకాత్ ఎంతో ప్రాధాన్యత కల్గినదన్నారు. కలిమా,నమాజు ప్రతి రోజు ఆచరించాల్సి ంది కాగా రంజాన్ పవిత్ర మాసంలో అల్లాహ్ ఇచ్చిన వరం ఉపవాసదీక్షలతో పాటు జకాత్ చెల్లించాలన్నారు. అయితే జకాత్ నిరుపేదలైన బంధువులకు, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అందించాలని సూచించారు.మనం ఇచ్చే ఆర్థిక సహాయంతో ఆ కుటుంబం బాగుపడాలన్నారు. మనం అల్లాహ్‌పేరుతో అందించే సహాయం మన సంపాదనలో ఎంతో ఒదుగు అవుతుందన్నారు. అలాగే జీవించి ఉన్న ప్రతి ఒక్కరు ఫిత్రా చెల్లించాలన్నారు. పూర్వం అందించిన సమాచారం మేరకు గోధుమలు రెండుంపావు కిలో లేదా మూడుకిలోల ఎండు ద్రాక్ష,లేదా ఖర్జూరపు కాయలు, బార్లీ బియ్యం ధరలను బేరిజు వేసుకొని ఫిత్రా చెల్లించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు రాత్రి వేళ తరావీహ్ నమాజులను ఆచరించాలని పిలుపు నిచ్చారు.

## కోతుల దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త :** కోతులు నుండి ప్రాణాలు రక్షించుకునే క్రమంలో మొదటి అంతస్తు నుంచి కింద పడిపోయిన విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన గోపాలపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులు ముస్తఫా, షహనాజ్ మాట్లాడుతూ గోపాలపురం మసీదు వీధిలో ఒక బిల్డ ింగ్‌లో మొదటి అంతస్తులో గత కొంతకలంగా అద్దెకు ఉంటున్నారు. తమ కుమారుడు సయ్యద్ అమన్ వేలచింతలగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్నం నుండి స్కూల్ జరగడంతో స్కూలుకు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా సుమారు 10 కోతులకు పైగా ఆ విద్యార్థినిపై దాడికి తెగబడ్డాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో మొదటి అంతస్తు నుండి ఒక్కసారిగా కిందకు పడిపోయాడు. వెంటనే తల్లిదండ్రులు, బంధువుల సహాయంతో హుటాహుటీన కొయ్యలగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ స్కానింగ్లు నిర్వహించగా ఎడమ చెయ్యి పెరగడంతో చెయ్యికి సిమెంట్ కట్టు వేసినట్లు తెలిపారు. నడుము భాగంలో, దెబ్బలు తగలాయని తల్లిదండ్రులు వాపోయారు.

కోతులు బెడదతో బెంబేలెత్తిపోతున్నామని అధికారులకు ఎన్నిసార్లు మరో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఎప్పటికైనా వాటిని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదలాలని కోరారు.

## రాజంపేట పార్లమెంట్ పై ఉత్కంఠ

### కడప ఎంపిగా వీరశివారెడ్డి, ఉమ్మడి కడప జిల్లాలో పెండింగ్‌లోనే నాలుగు అసెంబ్లీ స్థానాలు

**కడప,ప్రభాతవార్త బ్యూరో,మార్చి 22 :** తెలుగు దేశం పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. ఆపార్టీ పోటీ చేసే 144 స్థానాల్లో ఇప్పటి వరకు 3 విడతల్లో 139 మంది అభ్యర్థులను మాత్రమే ప్రకటించింది. కేవలం 5 సీట్లు మాత్రమే ప్రకటించాల్సి ఉంది. వీటిలో 4 సీట్లు ఉమ్మడి కడప జిల్లా పరిధిలోనివే జమ్మలమడుగు, బద్వేల్, రాజంపేట, రైల్వే కోడూరు స్థానాలు ఉన్నాయి. బిజెపి, జెనసేన పొత్తుల కారణంగా ఈ సీట్లపై ప్రతిష్టంభన కొనసాగుతొంది జమ్మలమడుగు, బద్వేల్ సీట్లను బిజెపీ కి కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. అలాగే రైల్వే కోడూరు జనసేనాకు కేటాయించినట్లు సమాచారం. రాజంపేట మాత్రం టిడిపికే దక్కుతుందని తెలుగు తమ్ముళ్లు బావిస్తున్నప్పటికి కొంత సందిగ్దత నెలకొంది జమ్మల మడుగు, బద్వేల్ బిజెపి ఖాతాలోనికి పోయినప్పటికీ బద్వేల్ లో భలమైన అభ్యర్థి లేకపోవడంతో టిడిపికే కేటాయిస్తారన్నది కూడా సస్పెన్స్ గానే ఉంది. ఎలాగైనా తమకే కేటాయించాలని స్థానిక టిడిపి నేతలు పట్టుబడుతున్నారు. దీంతో అభ్యర్థుల ప్రకటనలో గందరగోళం నెలకొంది. రాజంపేట పార్లమెంట్‌కు అభ్యర్థి ఎంపికలో హై టెన్స్ న్ నెలకొంది. టిడిపి కా లేక బిజెపి కి పోతుందా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. చంద్రబాబు హామీతో సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట టిడిపి ఎంపీ అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారు. అయితే బిజెపికి ఈ సీటు వెళుతుందని జోరుగా ప్రచారం జరుగుతుండడంతో బాల సుబ్రమణ్యం ముందుకు వెళ్లాలంటే ఆలోచనలో పడ్డారు. రాజంపేట నుండి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బిజెపి తరపున పోటీ చేయడం ఖాయమని ఆపార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ సీటు కోసం బిజెపి డిల్లీ పెద్దలు చంద్రబాబు నాయుడుపై వత్తిడి తీసుకువస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగుదేశం పార్టీ 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుండగా ఇప్పటికీ మెదటి విడతలో 13 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. రాయలసీమలో అనంతపురం, తిరుపతి, రాజంపేట, కడప సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో బిజెపి కి ఎన్ని సీట్లు కేటాయిస్తారన్నది తేలాల్సి ఉంది. కడప బరిలో కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ని దింపున్నట్లు తెలిసింది. ఇటీవలే చంద్రబాబు సమక్ష్యంలో టిడిపిలో చేరిన వీరశివారెడ్డిపై సర్వే చేస్తున్నట్లు సమాచారం శనివారం విజయవాడలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. పొత్తుల కారణంగా టిక్కెట్లు కోల్పోతామని బావించిన కొంత మంది ఆశావహులు ప్రచారాలకు దూరంగా ఉండడంతో ఆయా నియోజక వర్గాల్లో పార్టీ కార్యక్రమాలు స్థంబించాయి.

# తిరుమల సమాచారం

## తుంబురుతీర్థ ముక్కోటి భక్తులకు సకల సౌకర్యాలు

### -24,25తేదీల్లో నిర్ణీత సమయంలోనే అనుమతి



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణి మాసం ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో పౌర్ణమి సందర్భంగా ఆది,సోమవారాల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు జరగనున్నాయి. ఈ తీర్థంలో వేలాదిమంది భక్తులు పవిత్రస్నానాలాచరించేందుకు వస్తుండటంతో అవసరమైన సకల సౌకర్యాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే తుంబురుతీర్థం వెళ్ళే అటవీప్రాంతంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, తాగునీటి సదుపాయం. అల్పాహారం, అన్నప్రసాదాలు ,వైద్యసదుపాయాలు సిద్ధం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించారు. పూర్తిగా టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, పోలీసు,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. ఇప్పటికే తుంబురుతీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నందకిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ ,2టౌన్ సిఐ సత్యనారాయణతో సమీక్షించారు. 24,25తేదీల్లో ఆదివారం.సోమవారం రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటితీర్థంకు భక్తులను అనుమతించనున్నారు. తొలిరోజు ఆదివారం ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు భక్తులను అనుమతించి తీర్థంలో పుణ్యస్నానాలాచరించేలా చూస్తారు. 25వతేదీ పౌర్ణమి వేళ ఉదయం 5గంటల నుండి 11గంటల వరకు మాత్రమే అనుమతినిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. తీర్థానికి విశేషంగా భక్తులు విచ్చేస్తున్నారు. తీర్థానికి అటవీప్రాంతంలో ఎక్కువ దూరం నడవాల్సి వస్తుండటంతో గుండె,శ్వాసకోశ సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతిలేదు. భక్తులు వంటసామాగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేసింది. ప్రకృతి సౌందర్యాలనడుమ నిర్వహించే తుంబురుతీర్థ ముక్కోటిని దర్శించి స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు.

## తెప్పపై మురిసిన మలయప్ప



**తిరుమల, మార్చి 22ప్రభాతవార ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలోని ఆలయ పుష్కరిణిలో జరుగుతున్న సాలకట్ల వార్షిక తెప్పోత్సవాల్లో మూడవరోజు శుక్రవారం రాత్రి శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి దర్శన మిచ్చారు. సాయంత్రం ఆలయం నుండి నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు చేరుకుని ఇక్కడ తెప్పపై ఉత్స వ మూర్తులను వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఉభయదేవేరులను, స్వామి వారిని కొలువుదీర్చి భక్తుల గోవింద నామ స్మరణల మధ్య తెప్పను కదిలించారు. పుష్క రిణిలో నాలుగు చుట్లు ప్రదక్షణలు చేశారు. ఈ తెప్పోత్స వంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఓలు నందకిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2 టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చకులు ,భక్తులు పాల్గోన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదంకు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అక్షయపాత్రలా నిర్వహిస్తున్న అన్నప్రసాదం కోసం ఎస్వీ అన్నదాన ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు విరాళం డిడి అందజేశారు. తిరుపతికి చెందిన దాత, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.నారాయణరావు దంపతులు శుక్రవారం సాయంత్రం ఈ విరాళాన్ని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## శ్రీవారి అభిషేకసేవలో బల్వంత్ వెంగ్‌సర్కార్






**తిరుమల, మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్,మాజీ క్రికెటర్ దిలీప్ బల్వంత్ వెంగ్‌సర్కార్, రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్ పాల్గోన్నారు. వేకువజామున వీళ్ళు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారి విశేషమైన అభిషేకసేవలో పాల్గోని కానుకలు సమర్పించారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏప్రిల్ 5నుండి 13వరకు కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 5వతేదీ నుండి 13వతేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 4న



బ్రహ్మోత్స వాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8.30గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 8.30గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరుగుతాయి. బ్రహ్మోత్స వాల్లో వాహనసేవలు ఏప్రిల్ 5వతేదీ శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, ఏప్రిల్ 6వతేదీ శనివారం ఉదయం చిన్న శేషవాహనం,రాత్రి హంస వాహనం, 7వతేదీఉదయం సింహవువాహనం,రాత్రి ముత్యపుపందిరివాహనం, 8న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 9వతేదీ మంగళవారం ఉదయం పల్లకీ ఉత్స వం,రాత్రి గరుడవాహనం, 10న ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 12వతేదీ శుక్రవారం ఉదయం రథోత్స వం, రాత్రి అశ్వవాహనం, 13వతేదీ శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.

అడుగు తర్వాత అడుగు వేసుకుంటూనే ఏ నిచ్చెన అయినా ఎక్కడం అవసరం.

-అర్బత్ నాట్

# సూత్రధారులే మూలం

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన, కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాలనిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు రోజులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటుపాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగాఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా ఒకటి, రెండు కాదు. వేలాది టన్నుల మాదకద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మత్తుపదార్థాలు పట్టుబడుతున్నా, కేసులుపెట్టి జైళ్లకు పంపుతున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతన్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఇప్పుడు ఎక్కడ పట్టుకున్నా వందల కోట్లల్లో పట్టుబడుతుంది. రెండేళ్ల కిందట విజయవాడ చిరునామాతో అఫ్ఘనిస్థాన్ నుంచి వచ్చిన వేలకోట్ల రూపాయల విలువైన హెరాయిన్ గుజరాత్‌లో ముంద్రాపోర్టులో పట్టుబడడం సంచలనం అయితే ఇప్పుడు తాజాగా ఎన్నికల తరుణంలో నేరుగా బ్రెజిల్ నుంచి విశాఖపోర్టుకే లక్షలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడడం గురువారం పెను సంచలనంగా మారింది. సిబిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నది. గతంలో కేరళ సమీపంలో, అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అప్పట్లో అధికార వర్గాలు అంచనా వేశాయి. ఆ తర్వాత కూడా అరేబియా సముద్రంలో పట్టుబడుతూనే ఉన్నాయి. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నవి, అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నవి కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నవి, ఇక్కడాఅక్కడా అని కాదు నిత్యం ఈ తనిఖీల్లో పట్టు బడుతున్నాయి. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణా, పంపిణీ చేస్తున్న బాగోతం దేశంలో పలురాష్ట్రాల్లో వెలుగుచూస్తూనే ఉన్నది. పంజాబ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నదని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబయి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడంలేదు. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలిస్తున్నాయో అంచనాలకే అందవు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు అవుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా రెండు, మూడునెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతాల్లో ఉన్న అమాయక రైతు కూలీలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. సూత్రధారులు మాత్రం తమచేతికి మట్టి అంటకుండా మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. అందుకే గంజాయి ఆంధ్రప్రదేశ్ నుంచి దేశమంతా సరఫరా అవుతున్నదని వస్తున్నవార్తలను ఖండించలేనిపరిస్థితి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది కోట్లవిలువైన వ్యాపారం జరుగుతున్నది. తరచుగా నైజీరియన్లు పట్టుబడుతున్నారు. వారిని పట్టుకొని కేసులుపెట్టి, జైలుకుపంపించి శిక్షలువేయించినా తిరిగి వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీమళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంమీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈమత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు తల్లిదండ్రులుపడుతున్న వ్యయప్రయాసలు అన్నీ ఇన్నీ కావు. బయటకు చెప్పుకోలేరు. అలాని మాన్పించే ప్రయత్నం కోసం డాక్టర్ల వద్దకు వెళ్లకుండా ఉండలేరు. ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. కొన్ని నగరాల్లో సిగరెట్లల్లో మాదకద్రవ్యాలు నింపి అమ్ముకుంటున్నారు. మాదకద్ర వ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింతపదును పెట్టాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వవ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్నిదేశాలు పరిగణిస్తున్నాయి. వియత్నాం, కాంబోడియా, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరానికి ఏకంగా మరణశిక్షను విధిస్తున్నాయి. పాలకులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టి సారించాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను కూడా పట్టుకోవాలి. అందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈజాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి, నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు



వివేకానంద

ఇతరులు అనుసరించడానికి తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



### పబ్లిక్ రిలేషన్స్ ముఖ్యం

**సామాన్య** ప్రజలతో ఎలాంటి సంబంధం లేకుండా ఖరీదైన బెంజికార్లలో తిరగడం పెద్ద పెద్ద భవనాల్లో, ఎసి రూముల్లో కూర్చుని విలాసవంతమైన జీవితాలు గడపడం సినిమా స్టార్‌లకి, బడా వ్యాపారస్తులకు, కార్పొరేట్ శక్తులకు చెల్లుతుంది. కానీ రాజకీయ నాయకులకు ఇలాంటి కుదరవు. వారు పేదలు, సామాన్య జనాల గురించి ఆలోచిస్తూ వారిమధ్యకొచ్చి తిరుగుతుండాలి. కష్టసుఖాలు తెలుసుకుంటుండాలి. ఇలా ఉండే నాయకులువెంటనే కాకపోయినా కొంతకాలానికైనా షైన్‌అవుతారు. రాజకీయాలలో రాణించి ఉన్నత పదవులను పొందుతారు. గతంలో పనిచేసిన కొందరు ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు, సెక్యూరిటీ ప్రాబ్లమ్ ఉన్నా లెక్క చేసేవారు కాదు. ప్రజల గుంపులోకి వెళ్లిపోతుండేవారు వారి సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపుతుండేవారు. నాటి పాలకులకి మాటల కన్నా చేతలు ఎక్కువగా ఉండేవి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వాహనాలపై పర్యవేక్షణ అవసరం

**విద్యార్థులను** బడికిచేర్చే ఆటోలభద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రైవేట్ బస్సులకు ఫీజులు చెల్లించే స్థోమత లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటోలో పంపించాల్సి వస్తోంది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసి బడిఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూల్స్ చేర్చే ప్రైవేట్ వాహనాలపై పర్యవేక్షణ లేకపోవడం కలవరానికి గురి చేస్తోంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### గోహింస మహాపాపం

**గోమాత** దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూమాతలాగా ఆవుకూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమ యం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-ఎం.సుధాకర్‌గౌడ్, కరీంనగర్

### కాంగ్రెస్‌కు కష్టమే

**ముఖ్యమంత్రి** రేవంత్‌రెడ్డి పనితనంలో వేగాన్ని కనబరుస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు ఎన్ని విమర్శలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ఆరు గ్యారెంటీల అమలుకోసం ప్రయత్నిస్తూ ముందుకు పోతున్నారు. తమది చేతల ప్రభుత్వమని నిరూపిస్తున్నారు. ఇంతకు ముందు పనిచేసి, ముఖ్యమంత్రులకు భిన్నమైన పాలన అందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలన ఇలానే కొనసాగి పేద ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడాలి. బిజెపి గెలిస్తే రేవంత్‌రెడ్డి హయంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు తప్పవు. ప్రభుత్వ మనుగడ కూడా ప్రశ్నార్థకమవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఓటు రూటు మారుతున్నది!

**ఒకనాడు** ఎన్నికల్లో నిలిచేనాయకులు ప్రజలు తమను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే వారు. నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పి ఓట్లు అడిగేవారు. సేవాభావంతో మెలుగుతామని హామీ ఇచ్చేవారు. కానీ నేడు ఎన్నికల ప్రచారంలో ఆతరహా ప్రస్తావన తగ్గిపోతున్నది. ఎంతసేపటికీ కరెంట్‌ఫ్రీ, బస్సు ఫ్రీ, వంటగ్యాస్ ఫ్రీఅంటూ ఉచితాల లిస్టు ఏకరువు పెడుతున్నారు. ఇంకా పెన్షన్ పెంచుతాం, యువతకు నిరుద్యోగ భృతి పెంచుతాం అంటూ ప్రలోభాల ఎరకు గురి చేస్తున్నారు. ఇంకా మద్యపాన ప్రియులకు మందుఇస్తాం, ఓటస్తే మాకు నోటిస్తాం అని తెగబడి చెప్తున్నారు. ఈ విధంగా తయారైంది మన నాయకుల పోకడ. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి విలువైన ఓటు ఉచితాల రూటు పట్టిపోవడం ప్రలోభాల ఎరలో చిక్కుకుపోవడం విచారకరం.

-తాతినేని, తులసీమోహన్, గుంటూరుజిల్లా

### వేసవి జాగ్రత్తలు

మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. ఎండకు గొడుగులు పట్టుకునే అవకాశం ఏర్పడుతుంది. దాహం కోసం వాటర్ బాటిల్‌లు అందుబాటులో ఉండాలి. తెల్లటిటవల్ తలకు చుట్టుకోవాలి. ఏప్రిల్ నెలలో వడగాలులు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. అవసరమైతేనే కల్తీలేని చల్లటిపానీయాలను తీసుకోవాలి. విద్యార్థులకు వేసవి సెలవుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు స్నేహితులతో కలిసిఈతలు కొట్టడం, ఎండ సమయంలో వాహనాలు నడవడం వంటివి చేయరాదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐక్యతతోనే లక్ష్యం సాధ్యం!

**కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడి ధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు చేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయపడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజల నుండి మద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం.**

డాక్టర్ తిరునహరి శేషు

వంద రోజుల పరిపాలనలో ఒక ప్రభుత్వ పనితీరుని అంచనా వేయటం అంత సహేతుకం కాదు కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలను, ప్రభుత్వ ఉద్దేశాలను తెలుసుకోవడానికి 100 రోజుల సమయం సరిపోతుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి విజయం సాధించి డిసెంబర్ 3న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అటు ప్రజలు ఇటు రాజకీయ వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. మార్పుకావాలి కాంగ్రెస్ రావాలనే నినాదంతో శాసనసభ ఎన్నికలను ఎదుర్కొన్న కాంగ్రెస్‌పార్టీ దరిదాపు దశాబ్దకాలం పాటు పాలించిన బిఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన నేపథ్యంలో ఈ వందరోజులలో కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయబోతుందనే నమ్మకం కలిగిందనే చెప్పాలి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఒక దశాబ్దం పాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టక పోవడం వలన ఆపార్టీ ఓటమి పాలైంది అనే విషయాన్ని చెప్పాలి. పాలన ప్రజల కేంద్రంగా కాకుండా ప్రజల అభీష్టం మేరకు కాకుండా ప్రాజెక్టులు పథకాలు, ప్రభుత్వ విధాన నిర్ణయాలు అన్ని ప్రభుత్వ అధినేత అభీష్టం మేరకే తీసుకున్నారనే అభిప్రాయం కలగక మానదు. నాటి ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చటంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని ప్రజలు భావించారు. కాబట్టే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుండి దించివేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు లాంటి ప్రధాన అంశాల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఆ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణమైందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వందరోజులలో శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకి హామీగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలులోకి తెచ్చినమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగించే గృహాలకి ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు లాంటి హామీలను అమలులోకి తీసుకురావటం ఆరు గ్యారంటీల అమలు కోసం బడ్జెట్‌లో 53000 కోట్ల రూపాయలను కేటాయించటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ముఖ్యంగా మహిళా వర్గాలలో నమ్మకం కలిగిందనే చెప్పాలి. విద్యుత్ బిల్లులు గ్యాస్ సిలిండర్ ధరలు భరించలేని, పేద మధ్యతరగతి వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీల అమలు ఊరట నిలిచిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత



ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల ద్వారా లబ్ధి పొందటానికి అభయహస్తం కింద దరిదాపు ఒక కోటి 25 లక్షల మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారంటేనే ఆరు గ్యారెంటీలపై ప్రజలు పెట్టుకున్న ఆశలను అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజులలో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయకుండా వదిలి వేసిన పోలీస్ కానిస్టేబుల్స్, నర్సింగ్ ఆఫీసర్స్ సింగరేణి గురుకులాలకు సంబంధించిన ఉద్యోగాల భర్తీకి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించిన 31 వేలమంది నిరుద్యోగులకు, ఉద్యోగనియామక పత్రాలు అందజేయటమే కాదు. రాష్ట్రంలో ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన ఈపిఎస్సీ ఎస్సీని ప్రక్షాళన చేసే యువత నిరుద్యోగులు, విద్యార్థులలో ఒక విధంగా నమ్మకం కలిగించారనే చెప్పాలి. గ్రూప్‌వన్ కొత్త నోటిఫికేషన్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ ఇవ్వటం కూడా నిరుద్యోగులలో ప్రభుత్వం పట్లనమ్మకం పెంచిందనే చెప్పాలి. గత ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి ముఖ్యంగా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి నిర్మాణంలో నాణ్యతా లోపాలను రాష్ట్ర ప్రభుత్వంపై మోపిన అప్పుల భారాన్ని శ్వేతపత్ర రూపంలో ప్రజల ముందు పెట్టడమే కాదు. రాష్ట్ర అభివృద్ధికి దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొని 43 వేలకోట్ల రూపాయల పెట్టుబడులకి సంబంధించిన ఒప్పందాలను వివిధ కంపెనీలతో చేసుకోవటంతోపాటు గత ప్రభుత్వానికి భిన్నంగా కేంద్రంతో ఫెడరల్ స్ఫూర్తితో స్నేహ సంబంధాలను మెరుగుపరుచుకొని నిధులను అనుమతులను సాధించడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నాలే కృషి రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలను విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం కూడా ప్రజలలో ప్రభుత్వ ప్రతిష్టను పెంచింది. ప్రభుత్వం ఏర్పాటైన ఈ మూడునెలల్లోనే రెండు ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్ర నుండి అనుమతులు సాధించటం ప్రధాన మంత్రి రాష్ట్రపర్యటన వచ్చిన సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతి పత్రం అందించటం, హైదరాబాద్ లాంటి కీలకమైన నగర అభివృద్ధికి మూడుఅంచెల విధానం చేపట్టటం రాష్ట్ర అభివృద్ధిపట్ల కొత్త ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతకాంగ్రెస్ ప్రభుత్వాలకు భిన్నంగా కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగ ఆ కాంగ్రెస్ సాంస్కృతికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా కలిసి పనిచేస్తున్నారనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడిధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలుచేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయ పడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలమేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజలనుండిమద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం. •

# మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోన్న వాతావరణం

ఎక్కులూరి నాగార్జున్‌రెడ్డి

ప్రకృతి తన సహజమైన నీరు, ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్, చక్రీయ విధానాలతో పర్యావరణంలో సామరస్యత నేర్పుతూ మొదట్లో మానవుడు తనచర్యల ద్వారా పర్యావరణానికి ఏ ఇబ్బంది కలుగని విధంగా జీవించాడు. కాని కాలక్రమేణా మన జీవన శైలిని మార్చుకునే క్రమంలో ప్రకృతి నిర్వహిస్తున్న సమతాస్థితికి ఆటంకాలు కలిగిస్తున్నాడు. తన ఆశలు అవసరాలు తీర్చుకుని వాటికోసం ప్రకృతిలోని సహజ వనరులను విపరీతంగా వాడుకోవడం మొదలుపెట్టి తన మనుగడకే ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారు. జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. మానవుడు ప్రకృతిలో లభ్యమయ్యే ఎన్నో పదార్థాలను కృత్రిమంగా తయారు చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఎన్నో పరిశ్రమలు స్థాపిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడు. ఇలా ఎన్నో సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యకలాపాలతో ఎన్నోవ్యర్థ పదార్థాలు, పర్యావరణంలోకి వచ్చి దాన్ని భయంకరంగా కలుషితం చేస్తున్నాయి. దీంతో కాలుష్య భూగోళ ప్రక్రియగా మారింది. కాలుష్యానికి కారణాలు జనాభా పెరుగుదల, పట్టణాభివృద్ధి, అడవుల నరికివేత, ఇంధన దహనం మొదలైనవి కాలుష్యానికి కారణాలు. దుమ్ము, వాయువు, తేమ, వాసన, పొగ, పొగమంచు, ఆవిరులు వంటి మలినాలు మనుషులకు, మొక్కలకు నష్టం కలిగించే మోతాదులో వాతావరణంలో ఉంటే దాన్ని వాయు కాలుష్యం అంటారు. ఇది గాలిలోని సమతుల్యాన్ని దెబ్బతీసే జీవరాశులపై దుష్ప్రభావాలను చూపుతుంది. గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫరాక్సైడ్, ఓజోన్, క్లోరోఫ్లోర్ కార్బన్, హైడ్రోకార్బన్, మోగ్ లోహాలు, ధూళీ వంటి కాలుష్య కారకాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుంది. కాలుష్య ప్రభావం వాతావరణం కాలుష్యం తీవ్ర ప్రభావాలను చూపుతూ మానవుని మనుగడనే ప్రశ్నిస్తున్న రోజులివి. కార్బన్ డై ఆక్సైడ్‌వల్ల దృష్టి కోల్పోవడం, తలనొప్పి, అలసట, స్పృహ కోల్పోవడం చివరకు మరణం సంభవించవచ్చు. నైట్రోజన్ ఆక్సైడ్ వల్లపళ్లు ఎర్రగా మారుట. శ్వాసకోశ సంబంధ వ్యాధులు కలుగుట, కిరణజన్య సంయోగక్రియ వేగం తగ్గి ఆకులు నాశనం అగుట, మానవ జీవ కణాలకు, లోహాలకు హాని కలిగించుట, సల్ఫరాక్సైడ్ వల్ల నైట్రోజన్ ఆక్సైజ్‌లతో కలిసి వర్షపు నీటితో వర్షాల రూపంలో భూమిని చేరుతుంది. దీంతో పురాతన కట్టడాలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. క్లోరోఫ్లోర్ కార్బన్‌వల్ల పరిశ్రమలకు వరాలు కాని పర్యావరణానికి శాపాలు అని చెప్పవచ్చు. చవకగా ఉండటం సులువుగా ఉపయోగించడం వల్ల శీతలీకరణ సామాగ్రిలో రాలుతున్నాయి. కాని ఇది చెడిపోతే వాతావరణంపై తీవ్రప్రభావాన్ని చూపి ఓజోన్‌పొరను విచ్ఛిత్తి చెందిస్తాయి. దీంతో సూర్యుని నుంచి వెలువడే అతినీల లోహితకిరణాలు నేరుగా భూమిపై ప్రసారం చెందడంతో చర్మ కేన్సర్, దృష్టిలోపం మరణం సంభవించును. శిలాజ ఇంధనాల దహనాన్ని ఆపాలి. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు తమ బాధ్యతలను సరిగానిర్వహించాలి. సామాన్యునికి వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. •

# వైద్యనారాయణుడు సుధాకర్

దామెర్ల సాయిబాబ

మరణించిన వారందరూ కీర్తిశేషులు కాలేరు. కీర్తించబడే సేవలు శ్రమ, నిస్వార్థంగా సమాజానికిఅందించిన వారు మాత్రమే కీర్తిశేషులవుతారు. డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకరరావు మరణం బంధుమిత్రులనేకాదు అనుచరులను, అభిమానులను ముఖ్యంగా ఆయనతో వైద్యసేవలు పొందిన ఎందరి మనసులనో కలచివేసే విషాదం. ప్రభుత్వ వైద్యుడుగా జీవితప్రస్థానం ప్రారంభించి ప్రజావైద్యుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా ఆయన అందించిన వైద్యసేవలు గురించి గొప్పగా చెప్పుకుంటారు. రోగి జేబును చూసి వైద్యంచేసే ఈ దురదృష్టపురోజుల్లో ఆయన ఎప్పుడూ డబ్బుకోసం వైద్యం చేయలేదు. అదొక విధిగా, ధర్మంగా భావించేవారు. గాంధీ ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ డిపార్టుమెంట్ అధిపతిగా ఎదిగేవరకు నిరుపేదలకు ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. నిరుపేదలు అనారోగ్యసమస్యలతో తనవద్దకు వస్తే తన విభాగానికి సంబంధించిన సమస్య కాకపోయినా సంబంధిత డాక్టర్ల వద్దకు స్వయంగా ఆయనే వెళ్లి చికిత్స ఏర్పాట్లు చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. కొన్నిసార్లు మందుల కొనుగోళ్లకు చివరకు బస్సుఛార్జిలకు కూడా డబ్బులేకపోయినా ఆయనే ఇచ్చి పంపేవారు. ఇటు పేదలకే కాదు అటు సంపన్నులకు, రాజకీయ నాయకులకు ఉన్నతాధికారులకు వైద్యం అందించేవారు. ఆయన ఆకస్మిక మరణం అలాంటి వారి మనసులను అతలాకుతలం చేస్తున్నది. మందుల విషయం లోకూడా రాజీపడేవారు కాదు. కొన్ని హైడోసులను వ్యతి రేకించేవారు. ఒకసారి ఇలాంటి అనుభవం సాక్షాత్తూ తెలుగుదేశాధీశుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు ఎదురైంది. ఎన్టీఆర్‌కు చక్కెర వ్యాధికి సంబంధించినంతవరకూ డాక్టర్ సుధాకర్‌రావు సలహాలు తీసుకొనేవారు. డాక్టర్ సుధాకర్‌రావును ఎన్టీఆర్ ఒకసారి పిలిచారు. తాను బలహీనంగా ఉన్నానని, బలం పెంచుకోవడానికి పలానా ఇంజెక్షన్ వాడవచ్చా అని అడుగుతూ ఒక చీటి చూపించారు. దానిని ఒక మిత్రుడు రాశాడని చెప్పారు. డాక్టర్ దిగ్భ్రాంతికి గురయ్యారు. అవి చాలా ప్రమాదకర ఔషధాలని, ఎమ్‌జిఆర్ ప్రాణాలు పోగొట్టుకున్నది ఇటువంటి మందులతో నేనని డాక్టరు సుధాకర్ ఎన్టీఆర్‌కు చెప్పారు. ఆ ఇంజెక్షన్ ఇవ్వడం వృత్తి పరమైన విలువలకు విరుద్ధమని, తాను ఆ పని చేయలేనని, స్పష్టంగా చెప్పడంతో ఎన్టీఆర్‌కు నచ్చలేదు. దాంతో ఎంతోకాలంగా కొనసాగుతున్న సంబంధాలు తెగిపోయాయి. ఎందరో విఐపిలకు ఆయన వైద్యం అందించేవారు. ఒక దశలో ఆయన ఉమ్మడిరాష్ట్రంలో ఉన్న అరడజన్ మంది సుప్రసిద్ధ దయాబెటిక్ స్పెషలిస్టుల్లో ఆయన ఒకరుగా గుర్తింపు తెచ్చుకున్నారు. దేశవ్యాప్తంగానే కాదు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని ప్రసంగాలిచ్చారు. వైద్యవృత్తి అంటే ఎనలేని అభిమానం. అందుకే కుమారుడు, కుమార్తెను, డాక్టర్లుగా చేయడమేగాక అల్లుడు, కోడలు కూడా డాక్టర్లనే తెచ్చుకొన్నారు. వైద్యవృత్తిపై అచెంచెల మక్కువ, సేవాతత్పరత లాంటి బలాలెన్నో ఉన్నా మానవ సహజమైన బలహీనతలు కూడా కొన్నిఉన్నాయి. రాజకీయ వ్యాపకంపై మక్కువ ఎక్కువ. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తండ్రి శ్రీ యతిరాజారావు ఏడుసార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై పంచాయితీ రాజ్‌పరిషత్ ఛైర్మన్‌గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పని చేసా రు. తల్లి శ్రీమతి

## ఒక్క మాట



డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు

విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా వరం గల్ జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సుధాకరరావు కూడా ఒకసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. క్రమేపీ రాజకీయమే ప్రధాన వ్యాపకంగా మారడంతో తనకు అత్యంత ప్రీతి పాత్రమైన వైద్యవృత్తికి కొంతదూరం అయ్యారు. అయితే రాజకీయాలకు అవసరమైన అత్యంత కీలకమైన, గజకర్ణ, గోకర్ణ టక్కుటమార విద్యలలో ఆరితేరకపోవడంతో అంతగా రాణించలేక పోయారు. రెండుసార్లు పరాజయంపాలయ్యారు. అందుకే ఆయన అభిమానులు, అనుచరులు డాక్టర్‌సాబ్ అమాయకుడు ఇప్పటి రాజకీయాలకు సరిపోడు అంటుంటారు. అటు రాజకీయాలు ఇటు వైద్యసేవలు అనుచరుల సమస్యలు, సమన్వయపరుచు కుంటూ వేళాపాళా లేకుండా నిర్విరామంగా తిరగడంతో ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అప్పుడప్పుడూ ఆసుపత్రిలోచేరి చికిత్స చేయించుకుని బయటకు రావడం సాధారణం అయిపోయింది. మొన్న చివరిసారిగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరారు. అక్కడ పని చేస్తున్న డాక్టర్లు, సిస్టర్లు, సిబ్బంది ఆయనకు సుపరిచితులే. కొందరు డాక్టర్లు ఆయన్ను గురువుగా భావిస్తారు. చికిత్స విషయంలో ఎలాంటి లోపం లేకుండా సేవలందించారు. ఈ ప్రతినిధికి కూడా అప్పుడ ప్పుడూ వెళ్లిచూసి కొంతసేపు మాట్లాడే అవకాశం దక్కింది. ఈనెల 13వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఆసుపత్రికి ఈ ప్రతినిధి వెళ్లాడు. కొద్దిసేపు లోకాభిరామాయణం మాట్లాడుకున్న తర్వాత తనకు దోసె కావాలని అక్కడ ఉన్న తన శ్రీమతి విజయలక్ష్మిని అడిగారు. దోసె తిన్న తర్వాత మంచినీళ్లు, టీ తాగారు. కుమార్తె డాక్టర్ కార్తీక వచ్చారు. పదిన్నర గంటలప్రాంతంలో శ్వాస తీసుకోవడం కొంత ఇబ్బందిగా మారింది. సిస్టర్లు చేసిన ప్రయత్నాలు ఆయనకు సంతృప్తి నివ్వలేదు. డాక్టర్లకు సమాచారం అందడంతో నిమి షాల్లోనే డాక్టర్ శశికాంత్ చేరుకున్నారు. ఆయన్ను చూడగానే ఇబ్బందిగా ఉంది. తనను వెంటనే ఇన్సెంటివ్‌కేర్ యూనిట్‌కు మార్చాలని కోరారు. డాక్టర్ శశికాంత్‌కూడా మరో ఆలోచన లేకుండా ఆఘమేఘాలపై 11 గంటల ప్రాంతంలో ఐసియులోకి మార్చారు. అప్పటినుండి రాత్రి వరకూ మృత్యువుతో పోరాడిపోరాడి ఎనిమిది గంటల ప్రాంతంలో ఈ లోకం వీడిపోయారు. డాక్టర్‌సాబ్ మరణించారన్న వార్త తెలియగానే బంధుమిత్రులు పలువురు రాజకీయ నాయకులు విషణ్ణ వదనాలతో ఆసుపత్రికి చేరుకున్నారు. అంత్యక్రియలు ఆయన కోరికమేరకే మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఆయన స్వగ్రామం వద్దేకొత్తపల్లిలో చేయాలని, ఆరాత్రి యశోద ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. మరుసటి రోజు ఉదయం ఆయనతో పనిచేసిన డాక్టర్లు, సిబ్బంది తదితరులు చివరిసారి కొద్ది సేపుచూసే అవకాశం కల్పించేందుకు ఆ నిర్ణయం తీసుకొన్నారు. ఉదయం ఆరుగంటల నుండే బంధుమిత్రులు డాక్టర్లు రాజకీయ నాయకులు రావడం ఆరంభం అయింది. కానీ డాక్టర్ సుధాకర్ భౌతిక కాయాన్ని సెల్లార్‌లోని పార్కింగ్‌లో ఉన్న చిన్న మార్చురీలో పెట్టడంతో దానిలోకి వెళ్లడం పూల మాలలు, పూలు సమర్పించి నివాళ్లు అర్పించడం ఇబ్బందిగా మారింది. అంత పెద్ద డాక్టరు, మరెంతో రాజకీయ నేపథ్యం ఉన్నా ఏమిటీపరిస్థితి అక్కడికి వచ్చిన ప్రముఖులు కూడా బాధపడ్డారు. ఈలోగా మాజీ మంత్రులు వస్తున్నారని సమాచారం అందడంతో హడావిడిగా ఆ శవాల గది నుంచి బయటకు తెచ్చిపెట్టారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, దయాకరరావు, పొన్నాల లక్ష్మయ్య మరికొందరు ఉన్నతాధికారులు వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి 8.30 గంటలకు బయలుదేరి 11.30 గంటల ప్రాంతంలో వద్దేకొత్త పల్లికి చేరుకునేసరికి జనం అక్కడ కిటకిటలాడిపోతున్నారు. పల్లె జనంఅయితే దుఃఖం ఆపుకోలేక వలవలా ఏడ్చారు. ఆప్తుణ్ణి, ఆత్మీయుణ్ణి కోల్పోయిన వారిలా కలత చెందారు. అశ్రునయనాలతో, విషణ్ణవదనాలతో ఆయన అంతిమయాత్ర నాలుగు గంటలప్రాంతంలో ప్రారంభమై ఆరున్నర గంటలకు ఆయన కుమారుడు డాక్టర్ వెంకట్ అనంతరావు చితికి నిప్పంటించడంతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. అందుకే అంటారు మనం పుడితే తల్లిదండ్రులు సంతోషించాలి. బతికితే సమా జమే సంబరపడాలి. మరణిస్తే స్మశానం కూడా కన్నీరు పెట్టాలి. అదే జీవితం అంటారు. అలాంటి సార్థక మైన జీవితమాయనిది. ఒకసారి పదవివస్తే కోట్లాది రూపాయలు కూడపెట్టుకొనే ఈ దురదృష్టపు రోజుల్లో దశాబ్దాల తరబడి అటు సుప్రసిద్ధ వైద్యుడిగా, ఇటు రాజకీయాల్లో సేవలు అందించి తనకంటూ ఏమి సమకూర్చుకోకుండా, సంపాదించింది, వారసత్వంగా వచ్చిన సంపద ప్రజాసేవకు వెచ్చించిన నిస్వార్థపరుడు. అందుకే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు కీర్తిశేషులు. •



## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి..

### శిథిలాల కింద పడి ఒకరు మృతి, 30మందికి పైగా గాయాలు

**పాట్నా, మార్చి 22:** బీహార్‌లోని సుపాల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగులైన్ల వంతెన శుక్రవారం ఒక్కసారిగా పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. సుపాల్ జిల్లాలోని మరీచా సమీపంలో భైజాం బకౌర్ మధ్య కోసీ నదిపై భారీ వంతెనను నిర్మిస్తున్న విషయం విదితమే. నిర్మాణంలో ఉన్న ఈ వంతెన శుక్రవారం ఉదయం 7 గంటలకు బ్రిడ్జిలోని కొంత భాగం కూలిపోయింది. అప్పటికే నిర్మాణపనులు జరుగుతుండడంతో శిథిలాల కింద పడి 30 మందికిపైగా కార్మికులు చిక్కుకుపోయారు. కార్మికుల ఆహాకారాలతో ఆ ప్రాంతం అంతా భయంకరంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు, పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గాయాలపాలైన తొమ్మిది మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు సుపాల్ డీఎం కౌశల్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా కోసీ నదిపై రూ.1700 కోట్లకుపైగా వ్యయంతో వంతెనను నిర్మిస్తున్నారు. భగల్‌పూర్, ఖగారియా జిల్లాలను కలిపేలా ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. 2014లో దీని నిర్మాణానికి బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 2019 నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇంకా కొనసాగుతునే ఉన్నాయి. ఈ ప్రమాదం బీహార్‌లోని భాగల్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోవడాన్ని పోలి ఉందని పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో తాజా ఘటన రాష్ట్ర అధికార ప్రభుత్వం, ప్రతిపక్ష బిజెపి మధ్య మాటల వాగ్వాదానికి దారితీసింది.

# 2జి స్కామ్ కలకలం..సిఎం సోదరికి షాక్

### సిబిఐ పిటిషన్లకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, మార్చి 22:** 2జి స్కామ్ కేసులో కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా, డీఎంకె ఎంపి కనిమొళి తదితరుల విడుదలైన సిబిఐ దాఖలు చేసిన అప్పీళ్లను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణకు అనుమతించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు అయిన తర్వాత యేళ్ల క్రితం నాటి 2జి స్కామ్ కేసు మరోసారి తెరమీదకు రావడంతో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకె ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా తయారైంది. ఈ 2జి స్పెక్ట్రమ్ దుర్వినియోగం కేసు చాలా ముఖ్యమైనది కావడంతో ఇప్పుడు డీఎంకెకు పెద్ద ఇబ్బందిని తెచ్చిపెట్టింది. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకె పార్టీకి 2జి స్కామ్ కేసు అప్రతిష్టను తెచ్చిపెట్టింది. 2జి స్కామ్ కేసులో డీఎంకె అధినేత, తమిళనాడు మాజీ సీఎం ఎం.కరుణానిధి కుమార్తె కనిమొళి తీహార్ జైలుకు వెళ్లారు. గతంలో 2జి స్కామ్ కేసు డీఎంకె పార్టీకి కష్టాలను తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యుపిఎ) ప్రభుత్వం ఏర్పడినప్పుడు డిఎంకె నాయకుడు ఎ.రాజా కేంద్ర టెలికమ్యూనికేషన్ మంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత 2జి స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. అంటే పబ్లిక్ బిడ్డింగ్‌కు బదులుగా ముందుగా వచ్చిన వారికి లబ్ధి చేకూరే విధానాన్ని అనుసరించారని ఆరోపణలు ఉన్నాయి. లక్షల కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అప్పట్లో సెంట్రల్ ఆడిట్ కమిటీ ఆరోపించింది. దీని ఆధారంగా ఎ.రాజా, కనిమొళి సహా మొత్తం17మందిని అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపించారు. అనంతరం అందరూ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసులో నిందితులందరినీ నిర్దోషులుగా నిర్ధారించి 2018లో విడుదల చేశారు. ఢిల్లీ సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును సవాలుచేస్తూ సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టులో అప్పీలు దాఖలుచేశారు. ఈ అప్పీలుపై విచారణ పూర్తయింది. ఈపరిస్థితిలో సిబిఐ దాఖలు చేసిన అప్పీలును స్వీకరించాలా వద్దా అనేది ఢిల్లీ హైకోర్టు నిర్ణయించవచ్చు. ఈ సమయంలో 2జి స్కామ్ కేసులో సంబంధించి సిబిఐ అప్పీళ్లను స్వీకరిస్తామని ఢిల్లీ హైకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది.ఈ అప్పీళ్లపై మేనుంచి విచారణ చేపడతామని ఢిల్లీ హైకోర్టుతెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైన సమయంలో మరోసారి 2జిస్కామ్ తెరమీదకు రావడంతో తమిళనాడులోని డిఎంకెప్రభుత్వంతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలకు ఇబ్బంది ఎదురైయిందని తెలిసింది.

# తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారు

## కేజ్రీవాల్‌పై హజారే సంచలన వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, మార్చి 22:** లిక్కర్ పాలసీ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రధాన ప్రతిపక్ష నేతలందరూ ఆతడికి మద్దతుగా నిలవగా, హజారే మాత్రం ఢిల్లీ సీఎంపై తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారని మండిపడ్డారు. తనతో కలిసి మద్యానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిరసనలు చేసిన అరవింద్ కేజ్రీవాల్ లాంటి వ్యక్తి, ఈ రోజు మద్యం పాలసీ రూపొందించినందుకు బాధపడుతున్నానని అన్నారు. లిక్కర్ పాలసీపై కేజ్రీవాల్‌కు లేఖ రాశానని, కానీ ఆయన పట్టించుకోలేదన్నారు. తన సొంత లాభం కోసం పాలసీలు చేశారు కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందని దుయ్యబట్టారు. ఆప్ మద్యం పాలసీని రూపొందించకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. 'అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేసినందుకు సిగ్గుపడుతున్నా. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా నాతో ఉన్నప్పుడు నేను ఎల్లప్పుడూ దేశ సంక్షేమానికి ముందు ఉండాలని వారికి చెప్పాను. లిక్కర్ పాలసీని వదిలేయమని కేజ్రీవాల్‌కు చాలా సార్లు చెప్పారు. అయినా అతను వినలేదు. డబ్బులకు ఆశపడి పాలసీ రూపొందించారు. కేజ్రీవాల్ పరిస్థితి చూసి బాధగా అనిపించడంలేదు. ఇప్పుడు నేను అతనికి ఎటువంటి సలహా ఇవ్వను. అతను నా మాట వినలేదు. అయినా ఇప్పుడు ఏం చేయలేం. చట్టం తనపని తాను చేస్తుంది' అని అన్నా హజారే పేర్కొన్నారు. కాగా హజారే గతంలోనూ లిక్కర్ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడిన విషయం విదితమే. 2022లో ఆయన కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో 'మీరు సిఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి లేఖ రాస్తున్నాను. ఎందుకంటే మీ ప్రభుత్వ రూపొందించిన మద్యం పాలసీ గురించి ఇటీవల వార్తల్లో చూసి నేను బాధపడ్డాను. మద్యం లాగే, అధికారం కూడా మత్తుగా ఉంటుంది. మీరు అధికారం మత్తులో ఉన్నారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అన్నా హజారే 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభించారు. దీని నుంచే ఆమ్ ఆద్మీ పార్టీ అవతరించింది. ఆ సమయంలో కేజ్రీవాల్‌కు తన ఆశీస్సులు అందించి, రాజకీయాల నుంచి దూరంగా ఉన్నారు హజారే. అయితే ఆ తర్వాత ఆప్ పార్టీపై హజారే పలు అంశాలపై విమర్శలు గుప్పించారు. కానీ కేజ్రీవాల్ అని ఆయన పార్టీ నేతలను కానీ హజారే విమర్శలపై స్పందించలేదు.



## ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో' అందజేత

**థింపూ, మార్చి 22:** భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది డ్రూక్ గ్యాల్పోను' ప్రధాని నరేంద్ర మోడీ అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి థింపులో ల్యాండ్ అయ్యారు. తాజా పర్యటనలో భాగంగా భూటాన్ అత్యున్న పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో'ను అందుకున్నారు. భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ దీన్ని ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని అందకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ఈ అవార్డును మోడీకి 2021లోనే ప్రకటించారు. అప్పటి నుంచి ఆ దేశానికి వెళ్లే అవకాశం ప్రధానికి రాలేదు. ఇప్పుడు ఆ అవార్డును భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ చేతులు మీదుగా మోడీ స్వయంగా అందు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేసినందుకు, కొవిడ్ సమయంలో తొలి విడతలోనే 5 లక్షల టీకాలను అంద జేయడం వంటి చర్యలు తీసుకొన్నందుకు గాను మోడీ ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నారు. దీన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ తాబ్గేతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం, పర్యాటకం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై అవగాహన కుదుర్చుకున్నారు. రెండు రోజులు అధికార పర్యటను శుక్రవారం ఉదయం భూటాన్ చేరుకున్నారు. కాగా వాస్తవానికి మోడీ నిన్ననే వెళ్లాల్సి ఉంది. అయితే, అక్కడ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది.ఒకరోజు ఆలస్యంగా ఇవాళ ఆ దేశ పర్యటనకు వెళ్లారు.

# ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు!



**వాషింగ్టన్, మార్చి 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటివరకు ఎలాంటి యత్నం చేయక పోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హట్టన్‌లోని ఆయన ప్రైవేట్ ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి. ఆస్తుల విలువపై యేళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు. సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చివెళుతుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్స్‌లో 75వేల చదరపు అడుగుల క్లబ్ హౌస్‌ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువు నష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించిన విషయం విదితమే.ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది.

# కర్మ ఎవర్నీ వదిలిపెట్టదు..

### కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి కుమార్తె సంచనల వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమార్తె శర్మిష్ఠ సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్మను ఎవరినీ వదిలిపెట్టదని, అప్పటి ఢిల్లీ సిఎం, కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అన్నా హజారే బృందం నిరాధార, బాధ్యతారాహిత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు. షీలా దీక్షిత్‌కు వ్యతిరేకంగా బండిళ్ల కొద్దీ ఆధారాలున్నాయని ప్రకటనలు చేశారు. కానీ ఓ ఒక్క ఆధారం బయటపెట్టలేదని షర్మిష్ఠ ముఖర్జీ తెలిపారు. ఆమెపై తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులకు ఇప్పుడు కర్మ వెంటాడుతోందని, ఫలితాన్ని అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ప్రణబ్ కుమార్తె ఎక్స్‌లో స్పందించారు. 'ఆయన అన్నా హజారే గ్యాంగ్ కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అత్యంత బాధ్యతారహితం, తప్పుడు ఆరోపణలు చేశారు. ఆమెకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ట్రంకు పెట్టెలకొద్దీ ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకూ ఎవరూ ఆ ట్రంకు పెట్టెను చూపించలేదు. కర్మ వెంటాడింది' అని శర్మిష్ఠ ట్వీట్ చేశారు. ఇంతకుముందు శర్మిష్ఠ ముఖర్జీ మాట్లాడుతూ, ఇటీవల పార్టీ, నాయకత్వంపై తాను చేసిన విమర్శలకు సోషల్ మీడియాలో కాంగ్రెస్ మద్దతుదారులు దుర్మార్గంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారుపై నీలినీడలు

# బిజెపిలో చేరిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు!



**సిమ్లా, మార్చి 22:** హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నీలినీడలు కమ్ముతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేశారు.ప్రతిపక్ష బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ సర్కారు తిరుగుబాటు చేశారు. దాంతో హిమాచల్ స్పీకర్ ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 6 సీట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసింది. అందులో భాగంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటీ తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నది. మరో ఎమ్మెల్యే జేజారిన హిమాచల్ కాంగ్రెస్ సర్కారు కూలినట్టే ఈ క్రమంలో ఆ రాష్ట్రంలో గెలిచిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలతో బీజేపీ రాజీనామా చేయించింది. త్వంలో వాళ్లు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు, ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 59కి తగ్గింది.

ప్రభుత్వ ఏర్పాటుకు 30 మంది మద్దతు అవసరం ప్రస్తుతం బీజేపీ 25 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆరు అసెంబ్లీ స్థానా లకు జరిగే ఉప ఎన్నికల్లో ఆరుగు బీజేపీ అభ్య ర్థులు గెలిస్తే సభలో వారి బలం 31కి చేరుకుంది. ప్రభుత్వ ఏర్పాటుచే 33మంది మద్దదు అవసరమవుతుంది. కాంగ్రెస్‌నుంచి మరో నలుగురిని బీజేపీ తనవపు తిప్పుకుంటే బీజేపీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ఒక వేళ స్పీకర్ గతంలోలాగే వారిపైన కూడా అనర్హత వేటు వేసినా కాంగ్రెస్ బలం 30 పడిపోతుంది. అప్పుడు 31 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేం దుకు అవకాశం ఉంటుంది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణహాని

### ఆప్ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రాణహాని ఉందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత,కేబినేట్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసిన కేజ్రీవాల్ ప్రాణహాని ఉందని పదే పదే చెబుతున్నారని భరద్వాజ్ అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఏరాటు చేసిన మీడియా సమావేశంలో భరద్వాజ్ మాట్లాడారు. ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టైన తర్వాత ఓ పార్మాకంపెనీ డైరక్టర్ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.25కోట్లను బీజేపీకి అందించారని ఆరోపణలు చేశారు. అంతే కాదు ఈడీ అరెస్టుతో అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణాలకు ముప్పు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా కంపెనీ నిర్వహించే ఓ సంస్థ డైరెక్టర్‌ను ఈడీ అరెస్టు చేసింది. సదరు కంపెనీ ఫార్మా 2022 నవంబర్‌లో బీజేపీకి రూ.కోట్ల ఎలక్టోరల్ బాండ్లను చెల్లించిందని' ఆయన ఆరోపించారు.తమ ఆమ్ ఆద్మీపార్టీ, కేజ్రీవాల్‌పై అభియోగాలు మోపినట్లుగా సంబంధిత కేసులపై ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తీరు అవమానవీయమన్న భరద్వాజ్.. ఢిల్లీ సీఎం అరెస్ట్ తర్వాత ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు బంధువులకు, పార్టీనేతలకు అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


## బిజెపి నాలుగో జాబితా విడుదల

# బరిలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్



**న్యూఢిల్లీ, మార్చి 22:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 400పైగా సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఎన్డీఎ కూటమి అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే సెలబ్రిటీలకు లోక్‌సభ ఎంపి టికెట్లు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా విడుదల చేసిన జాబితాలో నటి రాధికా శరత్ కుమార్‌కు టికెట్ ఇచ్చింది. తమిళనాడులోని విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ లోక్‌సభ బరిలో నిలువనున్నారు. మొత్తం 15 మందితో నాలుగో జాబితా విడుదల చేసిన బిజెపి, అందులో 14 తమిళనాడు నుంచి మరొక స్థానం పుదుచ్చేరి నుంచి వెలువరించింది. విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ పోటీ చేయనుండగా తిరువల్లూర్ నుంచి వి.బాలగణపతి, చెన్నై నార్త్ నుంచి పాల్ కనగరాజ్, తిరువన్నామలై నుంచి అశ్వత్థామన్, నమక్కల్ నుంచి కెపి రామలింగం, తిరుప్పూర్ నుంచి ఎపి మురుగానందం పొలాచ్చి నుంచి వసంతరాజన్ కరూర్ నుంచి సెంథిలి నాథన్, చిదంబరం నుంచి కార్తియాయిని, నాపట్టణం నుండి రమేష్‌కు బిజెపి నాలుగో జాబితాలో పేరు కల్పించింది. పుదుచ్చేరి నుండి ఎ.నమశ్శివాయమ్. తమిళనాడు తిరువల్లూరు నుంచి బి.బాలగణపతి, నార్త్ చెన్నై నుంచి ఆర్‌సి పాల్ కనగరాజ్. తిరువన్నామలై నుంచి ఎ. అశ్వత్థామ. నమక్కల్ నుండి డాక్టర్ కె పి రామ లింగం. తిరుప్పూర్ నుండి ఎపి మురుగానందం. పొలాచ్చి నుండి కె వసంతరాజన్, కరూర్ నుండి వివి సెంథిల్‌నాథన్, చిదంబరం ఎస్సీ శ్రీమతి పి కార్తేయయిని. నాగపట్టినమ్ ఎస్సీ ఎస్‌జిఎం రమేష్. తంజావూర్ నుండి ఎం.మురుగానందం. శివగంగ డాక్టర్ దేవనాథన్ యాదవ్. మధురై ప్రొఫెసర్ రామశ్రీనివాసన్. విరుధ్‌నగర్ శ్రీమతి రాధికాశరత్‌కుమార్, తెంకాసి ఎస్సీ బి.జాన్ పాండియన్‌లు లోక్‌సభ స్థానాలకు పోటీ పడనున్నారు. తొలివిడతలో ఒకేసారి 195 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి ఆశ్చర్యపరిచిన బిజెపి రెండో విడత జాబితాలో 72 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇక మూడో జాబితాను విడుదల చేసిన కమలం పార్టీ ఒక్క తమిళనాడు నుంచి పోటీ చేసే 9 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ సౌందరరాజన్‌కు చోటు కల్పించింది. చెన్నై సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తమిళిసై పోటీ చేయనున్నారు.

## మా ఓట్లన్నీ నోటాకే వేస్తాం.. కేరళలోని కన్నూర్ ప్రజల హెచ్చరిక



**తిరువనంతపురం, మార్చి 22:** ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే ఊపందుకుంటోంది. కానీ కేరళ రాష్ట్రం కన్నూర్‌లోని నడువిల్ గ్రామ వాసులు మాత్రం ప్రచారానికి నో చెబుతున్నారు. కారణం అధ్వానమైన రోడ్లు. మెరుగైన రోడ్లు వేయనందుకు నిరసనగా తమ గ్రామంలో ఎలాంటి ఎన్నికల ప్రచారానికి అనుమతించబోమని ఆ గ్రామస్తులు ప్రకటించారు. తమ ప్రాంతానికి ఓట్లు అడగడానికి అభ్యర్థులెవరూ రాకూడదంటూ వివిధ చోట్ల ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేశారు. నడువిల్లి పంచాయతీ పరిధిలోని 9,10,11,12 వార్డుల్లోని నాలుగు ప్రధాన రహదారులు అధ్వాన్నంగా మారాయి. రోడ్ల మరమ్మతులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో తమ గ్రామానికి డ్రైవర్లు ఎవరూ రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ బూటకపు వాగ్ధానాలు వింటూనే ఉన్నాం. వారి మాటలను ఇకపై విశ్వసించం. ప్రజాప్రతినిధులు, అధికారులు రాతపూర్వక హామీ ఇస్తేనే ఈ ఎన్నికల్లో పాల్గొంటాం. లేకపోతే అన్ని ఓట్లు నోటాకే వేసేస్తాం అని నడువిల్లి గ్రామస్తులు తెగేసి చెప్పేస్తున్నారు. కాగా ఇటీవలె రెండు రోడ్లకు నిధులు కేటాయించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు చేపడతామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు.



## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 'పొన్ముడి'

**చెన్నై, మార్చి 22:** సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మరుసటిరోజు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి శుక్రవారం చైన్నై రాజ్‌భవన్‌లో డీఎంకే ఎమ్మెల్యేకే పొన్ముడితో ప్రమాణం చేయించారు. పొన్ముడి తిరిగి కేబినేట్‌లో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసి సిఫార్సును గవర్నర్ ఆమోదించారు. ప్రస్తుతం మంత్ర ఇఆర్ ఎస్ రాజకన్నప్పన్ నిర్వహిస్తున్న సాంకేతిక, విద్య, ఎలక్ట్రానిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఉన్నత విద్య వంటివాటిని పొన్ముడికి కేటాయించాలని స్టాలిన్ గవర్నర్‌కు సిఫార్సు చేశారు.పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తు వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీం చీవాట్లు పెడుతూ.. 24గం.ల్ల ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ రోజు గవర్నర్ పొన్ముడి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొన్ముడికి పుష్పగుచ్ఛం అందించారు.

పొన్ముడి ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత, సీఎం స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో సుప్రీం కోర్టుకు సకాలంలో జోక్యం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## రికార్డు స్థాయిలో వలసలు ..

# ఆస్ట్రేలియా స్టూడెంట్ వీసా నిబంధనలు కఠినతరం



**సిడ్నీ,మార్చి 22:**అంతర్జాతీయ విద్యార్థులు, కార్మికుల వలసలు రికార్డు స్థాయికి చేరుకోవడటంతో ఆస్ట్రేలియా నియంత్రణ చర్యలకు దిగింది. 'స్టూడెంట్ వీసా' నిబంధనల్ని కఠినతరం చేయబోతున్నది. మారిన నిబంధనల్ని శనివారం అమల్లో తీసుకొచ్చేందుకు ఆస్ట్రేలియా చర్యలు చేపట్టింది. ఆ దేశ హోం మంత్రి క్లారి ఓనీల్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశంలో 'రెండల్ మార్కెట్' తీవ్ర ఒత్తిడికి గురవుతున్నదని, దీంతో స్టూడెంట్ వీసా నిబంధనల్ని కఠినతరం చేసేందుకు సిద్ధమైనట్టు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఉద్యోగం చేసే ఉద్దేశంతో వస్తున్న అంతర్జాతీయ విద్యార్థులను అడ్డుకునేందుకు 'జెన్యూస్ స్టూడెంట్ టెస్ట్'ను ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. విజిటర్స్ వీసాపై వచ్చే వారికి షరతులు విధించనున్నామని అన్నారు. ఆ దేశానికి ఏటా వస్తువును అంతర్జాతీయ విద్యార్థుల్లో అత్యధిక మంది ఇండియా, చైనా, ఫిలిఫ్పైన్స్ దేశాలకు చెందిన వారే ఉన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 131, మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 131 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 33,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,805 మంది కోలుకోగా 992మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,535కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మందివరకుకోలుకు న్నారు. 1,48,590మంది ప్రాణాలు కోల్పోయారు.

# హైజీనిక్ ఆహార పదార్థాలతో మంచి ఆరోగ్యం

## ఆహార పదార్థాల తయారీ, నిల్వ, పంపిణి, విక్రయాలపై రెగ్యులర్ ఆడిట్‌లు, ఎఫ్ఎస్ఎస్ఏఐ సిఇఒ జి.కమల వర్ధనరావు

**సచివాలయం. మార్చి 22. ప్రభాతవార్త.** దేశ వ్యాప్తంగా పుడ్ మాన్యుఫాక్చరింగ్, పుడ్ స్టోరేజ్, ట్రాన్స్ పోర్టేషన్, పుడ్ సెల్లింగ్ విధానాల ద్వారా 1.50 కోట్ల మంది పుడ్ బిజినెస్ అపరేటర్స్ పుడ్ సెక్టార్‌లో భాగస్వాములై ఉన్నారని పుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సీఈవో జి.కమలవర్ధనరావు అన్నారు. పుడ్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బంది, పుడ్ బిజినెస్ అపరేటర్స్‌తో శుక్రవారం విజయవాడలో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించగా పుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా సీఈవో జి.కమలవర్ధన రావు ముఖ్యఅతిథిగా హాజరవటంతో పాటు క్షేత్ర స్థాయిలో పుడ్ సేఫ్టీ అధికారులు, అపరేటర్స్ ఎదుర్కొంటున్న సమ్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సీఈవో కమలవర్ధన రావు మాట్లాడుతూ స్థిరమైన ప్రమాణాలను అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించడంలో భద్రత, నాణ్యతా ప్రమాణాల సంస్థ-ఎఫ్ఎస్ఎస్ఏఐ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే రోజువారి తీసుకునే ఆహారంలో విటమిన్ సప్లిమెంట్స్ ఉండేలా ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహారానికి సంబంధిచిన చట్టాలను ఏకీకృతం చేయడంతో పాటు ఆహార పదార్థాలను సైన్స్ ఆధారిత ప్రమాణాలను నిర్దేశించడానికి లభ్యతను నిర్ధారిండం ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రధాన లక్ష్యమన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో, విక్రయించాలో సూచిస్తూ ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు తెలియజేస్తున్నామన్నారు. కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత ఎఫ్ఎస్ఎస్ఏఐ మరింత అలర్ట్‌గా వ్యవహరిస్తోందన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఆహార పదార్థాలను ప్యాక్ చేయడం వల్ల ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఈ మేరకు హోటల్ వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రతా ప్రమాణాలను నిర్ధారించే విషయంలో నిర్లష్యం వహించకూడదని, ఇందులో భాగంగా పుడ్ ప్రోడక్స్ తయారీ నిల్వ, పంపిణి, విక్రయంతో పాటు దిగుమతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పోర్టిఫైడ్ బియ్యంలో మైక్రో న్యూట్రిషన్, ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి మరికొన్ని పోషకాలు ఉంటాయన్నారు. ఆహార ఉత్పత్తిలో రాష్ట్రం, చిరు ధాన్యాల ఉత్పత్తిలో దేశం అగ్రభాగంలో ఉందన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి మంచి అలవాట్లతో పాటు మంచి ఆహార పదార్థాలు ముఖ్యమన్నారు. పుడ్ స్టేఫీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికప్పుడూ తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్లు, దుకాణాలపై కేసులు కూడా పెట్టడం జరిగిందన్నారు. పుడ్ స్టేఫ్టీ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్స్ ఇంచార్జ్ డైరెక్టర్ ఎన్.పూర్ణచంద్రరావు, పుడ్ స్టేఫ్టీ ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బంది, పుడ్ బిజినెస్ అపరేటర్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్, ఏపీ హోటల్స్ అసోసియేషన్, ఆయిల్ మరియు మర్చంట్ ఫెడరెషన్, కన్స్యూమర్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు చెందిన



# సమాజ మనుగడకు మీడియా దిక్సూచిగా ఉండాలి

## - విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 22,ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో మీడియా పాత్ర చాలా కీలకంగా ఉందని సమాజాన్ని ముందుకు నడిపించే క్రమంలో మీడియా దిక్సూచిగా నిలవాలని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు. మీడియా పట్ల కనీస అవగాహన లేని సహవాసంతో ఎన్నో అనర్థాలకు దారి తీసే అవకాశాలుంటాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో యుజిసి సహకారంతో డిజిటల్ మీడియా అన్‌ఫోల్డింగ్ ఆఫ్ న్యూ పొటెన్షియల్ అనే అంశంపై రెండు రోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. వర్క్‌షాప్‌కు విభాగాధిపతి, డైరెక్టర్ డాక్టర్ జి.అనిత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మీడియా రంగంలో అనేక పోకడలు వచ్చాయని, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, ఆన్‌లైన్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వంటి వాటిల్లోఏదైనా కనీస అవగాహన లేకుంటే తీవ్ర అనర్థాలు కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వెస్ట్రన్ మీడియాలో ఉన్నంత వాస్తవికత భారతీయ మీడియాలో కనిపించడం లేదని పలు సర్వేలు చెబుతున్నాయని వివరించారు. వ్యక్తిపూజ, కులం, మతం వంటి అంశాలపై అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. నేటి జర్నలిజం విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని, భాషలను నేర్చు కొని తగిన సమాచారాన్ని పొందాలన్నారు. సమాచారం ఎవరి దగ్గరైతే ఉంటుందో వారు సాధికారత సాధించిన వారీగా నిలుస్తారని పేర్కొన్నారు. చాట్ జిపిటి కంటే వీకీపిడియాలోనే ఎక్కువ యధార్థత కనిపిస్తుందటంలో సందేహం లేదని పేర్కొన్నారు. ప్రముఖ ఆంగ్ల రచయిత మార్షల్ మెక్లుహర్ చెప్పిన విషయాలను గమనించినట్లుయితే డిజిటల్ మీడియాలో వ్యక్తి స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనేది కనిపంచవనే విషయాన్ని గుర్తుచేశారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న చెన్నైలని అన్నా యూనివర్సిటీ మీడియా సైన్స్ విభాగం ప్రొఫసర్ ఆచార్య ఐ.అరుల్ ఆరం మాట్లాడుతూ డిజిటల్ మీడియా రంగంలో నూతన పోకడలను వివరించారు. ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపరాణి మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో వస్తున్న కంటెంట్ విషయంలో సానుకూలమైన ప్రతికూలమైన కథనాలను గుర్తించే విషయంలో విద్యార్థులకు ఇలాంటి వర్క్‌షాపులు దోహదపడతాయన్నారు. పాలకమండలి సభ్యులు వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో ట్రెండీగా ఉంది డిజిటల్ మీడియా సోషల్ మీడియా అన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ విభాగాధిపతి సారథి కృష్ణ మాట్లాడుతూ కంటెంట్ రూపకల్పనకు డిజిటల్ విధానం దోహదపడుతుందని డిజిటల్ కంటెంట్ రూపొందించే క్రమంలో సవాళ్ళను అధికమించేలా ఉండాలన్నారు. గూగుల్ ఇనిషియేషన్ గ్లోబల్ ఎక్స్‌ఫర్ట్ ఫేక్ న్యూస్ ప్యాక్ట్ చెక్ ఇన్వెస్టిగేషన ఎడిటర్‌గా ఉన్న ఉడుముల సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా పాత్ర నేడు అత్యంత వేగంగా పెరిగిందన్నారు. వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ రెండు దశాబ్ధాల ఈ విభాగంలో దినదినాభివృద్ధి సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఎంతవరకు వాటి ద్వారా సమాజం పునర్నిర్మాణమవుతుందో అనే విషయాలను, యువత అవకాశలు తెలియజెప్పే ఉద్దేశ్యాలతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని, దీని ద్వారా విద్యార్థుల్లో మెళకువలు నేర్పి ఉత్తమ కంటెంట్ రైటర్‌గా సోషల్ మీడియా ఆన్‌లైన్ మీడియాల్లో ఉపాది పొందే విధంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ జె.మధుబాబు, డాక్టర్ ఎన్.మాణిక్యరావు, విభాగం అధ్యాపకులు పరిశోధకులు, విద్యార్థులు

# ఏక కాలంలో చంద్రోదయం సూర్యాస్తమయం

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ప్రకృతి రమణీయత ఒక్కొక్కసారి హృదయాలను రంజింపజేస్తుంది. పాల్గుణమాసం పౌర్ణమి ముందు రోజుల్లో ఇలాంటి సన్నివేశం, సుదర్శనం భక్తులను మంత్రముగ్ధుల్ని చేసిన సంఘటన ఒకటి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి పుణ్యక్షేత్రంలో శుక్రవారం సంభవించింది. పడమటి దిక్కున సూర్యభగవానుడు అస్తమిస్తున్న వేళ, తూర్పు దిక్కున చంద్రోదయ అయ్యింది. ఏకకాలంలో సూర్చచంద్రుల దర్శనం చూపరులను సమ్మోహపర్చింది. వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ గోపురంపై దర్శనమిస్తూ సూర్యడు అస్తమిస్తున్నవేళ చంద్రోదయమై నేత్రపర్వంచేసింది. భక్తులు ఈ దివ్య క్షణాలను దర్శించి ఆనందపార వశ్యులయ్యారు.

# పిల్లలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా బాలల చట్టాలపై అవగాహన కలిస్తున్న అధికారులు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** బాలలు వారి రక్షణకోసం నిర్ధేశించి ప్రభుత్వం అమలుచేస్తున్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోగల బాలికల గురుకుల పాఠశాలలో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలల చట్టాలపై అవగాహన కలిగిస్తూ చిల్లకల్లు ఐసిడిఎస్ ఏఇడిపిఒ నాగమణి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిరోధక చట్టం-శిక్షల గురించి అధికారులు విద్యార్థినులకు వివరించారు. ప్రధానంగా బాలల ఎదుగుదల కుటుంబ సభ్యుల మధ్య తదనంతరం పాఠశాలల ద్వారానే జరుగుతుందని, చదువుకోవటం వలన పదోన్నతులు సాధించే క్రమంలో బాలల చట్టాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎవరైనా బాలికలపట్ల అనుచితంగా ప్రవర్తిస్తే 1098 (చైల్డ్‌కేర్) నెంబర్‌కు ఫోన్‌చేస్తే వెంటనే కాపాడే అవకాశాలు ఉన్నాయన్నారు. బాలలకు జీవించే హక్కుత, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్య హక్కుల ద్వారా చట్టాలను అమలు చేయించే సంస్థల ద్వారా కాపాడుకునే వీలవుతుందని వివరించారు. సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఒ) రాజేశ్వరరావు, జిల్లా లీగల్ కమ్ ప్రొహిబిషన్ (పోక్సో) అధికారి కట్టా కిరణ్‌కుమార్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జీవన్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సామాజికవేత్త లత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రజనీజ్వాల, బిబిజాన్, శారద, సువర్ణ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా-తెలంగాణా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పోలీస్ అధికారుల : తనిఖీలు

**జగ్గయ్యపేట, మార్చి 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాల పోలీసు అధికారులు సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. తెలంగాణా రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ హెగ్డే, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ నుండి డిసిపి కంచి శ్రీనివాసరావు సంయుక్తంగా తెలంగాణా, ఆంధ్రా సరిహద్దులోగల ఉభయ చెక్‌పోస్టులను సందర్శించి పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలు జరుగనుండగా ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో వాహనాల తనిఖీని గం.24ల పాటు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు నిర్వహిస్తున్నారు. అక్రమ లిక్కర్ రవాణా, లెక్కలు చూపకుండా రూ.50 వేలకు మించిన నగదు కలిగివుండటంపై పోలీసులు డేగకండ్లతో పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే ఇరువురి నుండి రూ.40 లక్షల నగదు, మరొక సంఘటనలో ఒక వ్యక్తి నుండి రూ.8 లక్షల నగదు ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న సంఘటనలపై జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు ఆదాయపన్నుశాఖ అధికారులకు కేసులను బదలాయించారు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుగావున్న గరికపాడు చెక్‌పోస్టు, రామాపురం క్రాస్‌రోడ్‌లోగల తెలంగాణా బోర్డర్ చెక్‌పోస్టులలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం సాయంత్రం ఉన్నతాధికారులు చెక్‌పోస్టుల నిర్వహణ తీరుతెన్నులు, అక్రమ రవాణాలను అడ్డుకోవటం వంటి పలు అంశాలపై సమీక్షించారు. రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని నిర్ణయించారు. కాగా కార్యక్రమంలో నందిగామ ఏసిపి బి రవికిరణ్, డిసిపి కంచి ఉన్నారు.

# ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు

## - ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి నేతల ఫిర్యాదు



మీడియాతో వర్ల రామయ్య తదితరులు

**అమరావతి., మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి అక్రమాలపై ఫిర్యాదుచేసినా పోలీసులు నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని. గడువు ముగిసిన జెపి వెంచర్స్ బిల్లుతో పామర్రులో యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, సీనియర్ నేత బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్న కొంతమంది ప్రభుత్వ అధికారులపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల అఫిడవిట్‌లో అభ్యర్థులపై ఉన్న కేసు వివరాలు జత చేయాల్సి ఉండగా, రాష్ట్ర డిజిపికి లేఖ రాసినా ఎస్పీని కోరండని నిర్లక్ష్య సమాధానం చెప్పారని, జిల్లా ఎస్పీలకు లేఖలు రాసినా కేసు వివరాలు వారు తెలియపరచటం లేదని ఎన్నికల ప్రధానాధికారికి వివరించారు.. ఖనిజ సంపదను వైకాపి ప్రభుత్వం దోచుకుంటోందని అన్నారు. మోడల్ కోడ్ ఆప్ కండక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత అవినీతి, అధికార దుర్వినియోగం, దోపిడీలు తగ్గాల్సింది పోయి అందుకు భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అయితే మాకేంటి, మమ్మల్ని ఎవరు ఆపగలరు. అనే రీతిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఖనిజ సంపదను వైకాపా ప్రభుత్వం దోచుకుంటూ, ఎన్నికల్లో ఆ డబ్బును వాడుకోవాలని చూస్తోందన్నారు.. వర్ల రామయ్య మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అయితే మాకేంటి అనే రీతిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని తెలిపారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలో లంకపల్లిలో యధేచ్ఛగా, జరుగుతున్న ఇసుక మాఫియానే ముఖ్యఉదాహరణలు అని తెలిపారు . అక్రమ ఇసుక రవాణాను చిత్రీకరించి సిఇఒ ముకేష్ కుమార్ మీనాకు చూపించి ఫిర్యాదు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీల వద్ద నుంచి రిపోర్ట్ తీసుకుని తగుచర్యలు తీసుకుంటామని సిఇఒ హామీనిచ్చారు. ఎన్నికల కోడ్‌పేరుతో తప్పించుకుంటున్న మైనింగ్ ఏడీ, స్థానిక ఎస్ఐ ఇద్దరిని వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్, ఎస్పీకి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. వైసిపి చేస్తునన అక్రమాలను గుర్తించి భవిష్యత్‌లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలనుకోరతున్నామని కోరారు.



**గండేపల్లి , మార్చి 22, ప్రభాతవార్త :** రాజమండ్రి నుండి జగ్గంపేట వైపు వచ్చే రోడ్లో గండేపల్లి మండలం మురారి గ్రామం అంతర్‌జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద జగ్గంపేటకు చెందిన కాపవరపు బాలాజీ అతని స్నేహితుడైన నైనపు వెంకట సురేష్ కలిసి విశాఖ ఏజన్సీ ప్రాంతం దారకొండ నుండి సుమారు 23 కిలోల గంజాయిని తీసుకుని వారి పల్సర్ మోటార్ సైకిల్‌పై తీసుకుని వస్తుండగా వారు ఇరువురిని జగ్గంపేట సిఐ ఎస్ లక్ష్మణరావు ఉత్తర్వులు మేరకు గండేపల్లి ఎస్సై ఎం.రామకృష్ణ అరెస్టు చేసి వారి వద్ద 23 కిలోల గంజాయి నేరం చేయుటకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ని చేసి గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి వారిద్దరినీ పెద్దాపురం కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరిచినట్లు ఎస్సై నౌడు రామకృష్ణ తెలిపారు.

# విజయవాడలో జియోగ్రాఫిక్ ఇండికేషన్ జిఐ ఫెస్టివల్



**విజయవాడ, మార్చి 22, ప్రభాత'వార్త' :** జియోగ్రాఫికల్ ఇండికేషన్ జిఐ ఫెస్టివల్ విజయవాడలో శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జిఐ కోఆర్డినేటర్ భారత్ మహోత్సవ్ మెంబర్ గణేష్ ఆధ్వర్యంలో కెల్ యునివర్శిటీ ఏర్పాటు చేసిన ఈ ఫెస్టివల్‌ను యూనివర్శిటీ సెక్రటరి కోనేరు లత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా విజయవాడలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 నగరాల్లో జరిగిన ఈ కార్యక్రమంఓ జిఐ ట్యాక్ కలిగి వున్న నాణ్యత గుర్తింపు కలిగిన వస్తువులు మాత్రమే ఈ ప్రదర్శనలో వుంటాయన్నారు. కార్యక్రమంలో యూనివర్శిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో 25న గిరి ప్రదక్షిణ



మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 22, ప్రభాత'వార్త' :** ఈనెల 25న మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ ఆలయ గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 5.55 గంటలకు గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద గిరి ప్రదక్షణ ప్రారంభమయ్యి, విద్యాధరపురం, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపం వద్దకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఈ గిరి ప్రదక్షణ లో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులవ్వాలని ఇఓ పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎస్‌పి సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి ఎస్ పుల్లారెడ్డి రు.10,03,000ల విరాళాన్ని కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం ఇఓ కెఎస్ రామారావు కు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను శుక్రవారం మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను దర్శించుకోటానికి శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో నిత్యఅర్చనలైన శాంతికళ్యాణం, శ్రీచక్రనవణార్చన, ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం, తదితర సేవలను నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించా -పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి దర్శనానంతరం చంద్రబాబు

**అమరావతి, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని పెంచల కోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం ట్వీట్ చేశారు. అడవులు, కొండల మధ్య కొలువైన స్వామివారి దర్శనం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందన్నారు.. ప్రజల కోసం పోరాడే శక్తిని, పనిచేసే సామర్థ్యాన్ని ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నానని బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి, ప్రజలకు అంతా మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించానని చంద్రబాబు తెలిపారు.

# కడప అసెంబ్లీ కూటమి అభ్యర్థిపై వైఎస్సార్సీ కార్యకర్తల దాడి



మీడియాతో మాట్లాడుతున్న మాధవీరెడ్డి

**గన్నవరం(కృష్ణా), మార్చి 22, ప్రభాతవార్త :** కడప అసెంబ్లీ టిడిపి మహిళా అభ్యర్థి మాధవీరెడ్డిపై గన్నవరం తాజామాజీ ఎమ్మెల్యే అనుచరులు దాడికి యత్నించారు. వివరాల్లోకి వెళితే కడప టిడిపి అభ్యర్థి మాధవీరెడ్డి శుక్రవారం సాయంత్రం కారులో మరో యువతితో కలిసి కారులో విజయవాడ వెళుతుండగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ కార్యాలయం వద్ద రోడ్డు పక్కన ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సిద్ధం బ్యానర్లు, జెండా దిమ్మపై వైసిపి గుర్తులు కనిపించటంతో కారు దిగిన ఆమె సెల్‌ఫోన్‌లో ఫోటో తీసి కారులోకి ఎక్కిన అనంతరం సి.విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసేందుకు యత్నించారు. ఈమె ఫోటో తీస్తున్న సంగతి గమనించిన వంశీ అనుచరులు పెద్దఎత్తున కారు వద్దకు చేరుకుని కారును అడ్డగించారు. కారుకి ముందు వెనుక వాహనాలు అడ్డుపెట్టడంతోపాటు, కారుటైర్‌ల కింద రాళ్ళుపెట్టి దాడికి ప్రయత్నించారు. మాధవీరెడ్డి 100కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయటంతో సంఘటనస్థలికి చేరుకున్న పోలీసులు దాడులకు పాల్పడిన నిందితులను వదలివేసి మాధవీరెడ్డిని స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. దీంతో తాను చేసిన తప్పేంటో చెప్పాలని మాధవీరెడ్డి పోలీసులను నిలదీయటంతో మాధవీరెడ్డికి పోలీసులకు వాగ్వాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న టిడిపి కార్యకర్తలు నాయకులు మాధవీరెడ్డికి మద్దతుగా పెద్దఎత్తున సంఘటన స్థలికి చేరుకోవటంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సంగతి తెలుసుకున్న గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ తన అనుచరులతో సంఘటనస్థలికి చేరుకుని పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, పరిస్థితి అదుపుతప్పుతుందని భావించిన పోలీసులు మాధవీరెడ్డిని వెళ్ళిపోవాలని సూచించారు. టిడిపి కార్యకర్తలు ట్రాఫిక్‌ని క్లియర్‌చేసి బాధితులను క్షేమంగా సంఘటనస్థలి నుండి పంపించారు. మాధవీరెడ్డికి తోడుగా యార్లగడ్డ తన అనుచరులను మూడుకార్లలో పంపించారు. మాధవీరెడ్డి జరిగిన సంఘటనను మీడియాకు వివరిస్తూ ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై తాను సి.విజిల్‌యాప్‌లో ఫిర్యాదు చేసేందుకు ఫోటో తీస్తే మహిళ అని కూడా చూడకుండా తనపై 60మంది వైసిపి గూండాలు దాడికి తెగబడ్డారని ఆరోపించారు. పోలీసులు సైతం దాడిచేసిన వారికి మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరంలో అరచకశక్తుల ఆగడాలకు చెక్‌పడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో పోలీసులు దాడులు చేసిన వారికి అండగా ఉంటూ బాధితులను బెదిరించటం, కేసులు పెట్టడం చేస్తున్నారని తప్పుచేసే అధికారులకు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈరకమైన వాతావరణం సృష్టించే బదులు గన్నవరంలో పోలీస్‌స్టేషన్‌లు తీసేస్తే మంచిదని ప్రజలు ఎవరి ఆస్తులు, ప్రాణాలను వారే కాపాడుకుంటారని ఎద్దేవా చేసారు.

# స్థానిక వాల్మీకులకే టిడిపి ఎంపి టికెట్ ఇవ్వాలని ఒత్తిళ్లు

## తెరపైకి పార్థ డెంటల్ అధినేత పార్థసారథి పేరు -పరిశీలనలో జె.సి పవన్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం లోక్‌సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా కురుబ సామాజికవర్గానికి చెందిన బికె పార్థసారథి పేరును టిడిపి అధిష్టానవర్గం ఖరారు చేసిన నేపథ్యంలో అనంతపురం లోక్‌సభ స్థానానికి టిడిపి తరుపున అభ్యర్థి ఎవరుంటారన్నది ఆసక్తికరంగా వుంది. ఐవిఆర్ఎస్ సర్వేలో పేర్కొన్న పేర్లలో ఒకరికి టికెట్ ఇస్తారా లేక మరొకరికి ఇస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇటీవల అనంతపురం పార్లమెంట్ స్థానానికి టిడిపి తరుపున ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహించారు. ఐవిఆర్ఎస్ సర్వే ప్రకారం బోయ సామాజిక వర్గానికి చెందిన అంబికా లక్ష్మినారాయణ, కమ్మూరు నాగరాజు, పార్థ డెంటల్ అధినేత పివి పార్థసారథి పేర్లపై నిర్వహించారు. ఈ ముగ్గురు బోయ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో తాజాగా చర్చ ఆసక్తికరంగా మారింది. ఈ ముగ్గురిలో పార్థ డెంటల్ అధినేత పార్థసారథి పేరు కొత్తగా తెరపైకి వచ్చింది. అనంతపురం జిల్లాకు చెందిన ఒక టిడిపి ప్రముఖుడు పార్థసారథి పేరును టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకొచ్చి పార్థసారధికి టికెట్ ఇప్పించాలని గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. పార్థ డెంటల్ క్లీనిక్‌ల పేరుతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సెంటర్లు వున్నాయి. గతంలో లోక్‌సత్తా, టిడిపి, వైకాపా తరుపున ఎన్నికల బరిలో నిలవాలని పార్థసారధి ప్రయత్నించారు. స్థానికేతరుడైన పార్థసారధికి టికెట్ ఇవ్వొద్దు స్థానిక వాల్మీకులకే ఎంపి టికెట్ ఇవ్వాలని కొందరు నేతలు పార్టీ అధిష్టానం వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఐవిఆర్ఎస్ సర్వేలో పేర్లు వున్న అంబికా లక్ష్మినారాయణ, కమ్మూరు నాగరాజుతో పాటు మాజీ జెడ్‌పిచైర్మన్ పూల నాగరాజు, కళ్యాణదుర్గం టిడిపి నాయకుడు బిఎన్ మూర్తి తదితరులు ఏకమై స్థానిక వాల్మీకి నాయకులకే టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడును శనివారం కలిసేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో పార్టీ అధిష్టాన వర్గం ఏమి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# పట్టుపురుగు గుడ్డు ఉత్పత్తిలో తెలంగాణకు అవార్డు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** పట్టుపురుగు గుడ్డు ఉత్పత్తిలో తెలంగాణకు అవార్డు లభించింది. రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా చెన్నూరులోని సెంట్రల్ సిల్క్ బోర్డు (సిఎస్‌బి)కి చెందిన ప్రాథమిక విత్తన గుణకారం, శిక్షణా కేంద్రం గత ఐదేళ్లలో 3,20 లక్షల తాసర్ల పట్టు పురుగుల ఉత్పత్తిని నమోదు చేసి తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపింది. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అధికంగా పట్టుపురుగు గుడ్లు ఉత్పత్తి చేసినందుకు గాను సిస్‌బి శాస్త్రవేత్త డీఎంవీకె భగవానులు ఈ అవార్డును అందుకున్నారు.

కాగా 1986లో చెన్నూర్‌లోని ఎల్లక్కపేట్‌లో ఏర్పాటు చేసిన సిఎస్‌బి కేంద్రం నుండి తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలలోని రైతులకు తాసర్ల పట్టు పురుగుల గుడ్లను సరఫరా అవుతోంది. ఈ కేంద్రంలో తయారు చేయబడిన గుడ్డు అత్యుత్తమ నాణ్యత కలిగినవి కావడంతో వీటికి మంచి డిమాండ్ ఏర్పడిందని అక్కడి శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ తాసర్ల పట్టు పురుగులను రైతులు పెంచడం ద్వారా అధిక లాభాలు నమోదు చేయగలిగింది. తాసర్ కోకన్లు దెబ్బతిన్న ఉత్తరప్రదేశ్‌కు త్వరలో పట్టు పరుగుల గుడ్లను సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చెన్నూర్ ప్రాంతంలో 5,250 ఎకరాల్లో, ఆసిఫాబాద్ జిల్లాలో 2,500 ఎకరాల్లో విస్తరించి ఉన్న టెర్మినలియా అర్జున (తెల్ల మద్ది), ఏరుమద్ది చెట్లఆకులపై వీటిని సాగుచేస్తున్నారు.

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె విరమణ

## డైరెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు అభినందన

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంతో సమ్మె ఆలోచనను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. ఈమేరకు కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు త్వరగా చెల్లించేలా చొరవ తీసుకున్న శుక్రవారం ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ శుక్రవారం మిగతా జీతాలు ప్రతీ నెలా ఒకటవ తేదీ లోపు అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పీఆర్సీ సందర్భంగా ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కాగా, ఎన్‌హెచ్‌ఎం స్కీములో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉండటంతో ఆ జీతాలు చెల్లించని పక్షంలో సమ్మెకు దిగనున్నట్లు ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. దీంతో స్పందించిన ఆయన యూనియన్ ప్రతినిధులతో చర్చించి రెండు నెలల వేతనాలను చెల్లించేలా చొరవ తీసుకున్నారు.

# కేజ్రీవాల్, కవిత అరెస్ట్‌లపై కెసిఆర్ ఆగ్రహం

## దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటిరోజు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ అరెస్ట్ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బిజెపి వ్యవహరిస్తోందని ఆరోపించారు. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనమని పేర్కొన్నారు. ఈడీ,సిబిఐ,ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కెసిఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని,అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కెసిఆర్ డిమాండ్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

# రాష్ట్ర అధికార పంటగా గంజాయి

## దేశంలోనే డ్రగ్స్‌లో నంబర్ వన్ ఎపి , కాకాణికి కొమ్ము కాచిన వారిని వదిలేదేలేదు: టిడిపి నేత సోమిరెడ్డి

**నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి రాకమునుపు రాష్ట్ర అధికార పంట వరి పంటని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో వరిపంటకు బదులుగా గంజాయి అధికార పంటగా మారిపోయిందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్సీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తాడు. శుక్రవారం నగరంలోని వేదాయపాళెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మత్తు పదార్థాలకు అడ్డాగా మారిపోయిందన్నాడు. ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు సైతం గంజాయి లాంటి అనేక రకాల మత్తు పదార్థాలు, ఈడీ కేసులో ఏ1ముద్దాయి అయిన జగన్, ఏ2 ముద్దాయి అయిన విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల కనుసన్నల్లో భారీ ఎత్తున జరుగుతున్నాయని సోమిరెడ్డి ఆరోపించాడు. గతంలో కర్ణాటక, మహారాష్ట్రాల్లో గంజాయి పట్టుబడితే, అది రాష్ట్రాన్నించే సరఫరా కాబడిందని అక్కడ పోలీసు అధికారులు చెప్పడం జరిగిందన్నాడు. ఈ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి జిల్లాలో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశాడు. దీంతో ఇప్పటికే యువత వాటి బారినపడి, మత్తుకు బానిసలైపోయారని చంద్రమోహన్‌రెడ్డి తన బాధను వ్యక్తపరిచాడు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలను చంద్రబాబు నెలకొల్పి యువతకి లక్షలాది ఉద్యోగాలు కల్పించాడని గుర్తుచేశాడు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆంధ్రాలో ఒక్క పరిశ్రమంటే ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, వచ్చిన పరిశ్రమలను సైతం, జగన్, ఆయన ఎమ్మెల్యే, మంత్రుల, నాయకులు దెబ్బకి ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నాడు. దీంతో రాష్ట్రంలో లక్షలాదిమంది యువత నిరుద్యోగులుగా మారి, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు అలవాటు పడిపోయారని మండిపడ్డాడు. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోయరని సోమిరెడ్డి తెలిపాడు. మత్తు పదార్థాలు ప్రతి జిల్లాలో, ప్రతి పాఠశాల, కళాశాలల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనుడు జగన్ అని మండిపడ్డాడు. మత్తు పదార్థాల్లో కొంతమంది పోలీసు ఉన్నతాధికారులకి సైతం ముడుపులను అందుకుంటున్నారని చంద్రమోహన్‌రెడ్డి విమర్శించాడు. యువతకు ఉద్యోగాలు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నాడు. జిల్లాలో యథేచ్ఛగా వేలకోట్ల విలువైన ఇసుక, గ్రావెల్, అక్రమ మైనింగు దోపిడీ చేస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని, అందులో వారి హస్తం ఉందని ఆరోపించాడు. ప్రజల సొత్తును ఇష్టారాజ్యంగా దోచేస్తున్న కాకాణి, వైసీపీ ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్, ఎస్పీలు, రెవెన్యూ, మైనింగు అధికారులు కుమ్మక్కు కావడం సిగ్గుచేటన్నాడు. వరదాపురంలో జరుగుతున్న అక్రమ మైనింగుపై గత ఏడాది డిసెంబర్ 2న నేను పోరాటం చేపట్టానన్నాడు. ఈ రోజుకీ ఎవరిపైనా కేసు నమోదు చేయలేదన్నాడు. మేము సత్యాగ్రహాలు చేసినా, నిరసనలు చేసినా మంత్రి కాకాణి ఆధ్వర్యంలో జరుగుతున్న మైనింగును ఆపలేమని జిల్లా అధికారులు చేతులెత్తేశారని ఆయన తెలిపాడు. కలెక్టర్, ఎస్పీలకు మంత్రి, వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారులకి లేదాని ఆయన ప్రశ్నించాడు. కేంద్రానికి పిర్యాదు చేసిన తరువాత వరదాపురంలో తవ్వకాలు ఆపారన్నాడు. మరలా మొగళ్ళూరులోని ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగు మొదలుపెట్టారన్నాడు. ఎన్నికల కోడ్ వచ్చినా ఆక్కడ మైనింగు తవ్వకాలు ఆగలేదన్నాడు. మైనింగు శాఖ డిప్యూటీ డైరెక్టర్ తన సహాయకుడితోపాటు డ్రైవర్‌ని కలిసి మైన్‌ను చూసి వెళ్ళారని, రెవెన్యూశాఖ భూమిలో వందల కోట్ల విలువైన క్వార్ట్జ్‌ని తవ్వేస్తుంటే తహశీల్దారులకి పట్టడంలేదన్నాడు. ఏడాదిగా రామాపురం, సైదాపురం, గూడూరు, రూరల్, పొదలకూరు మండలాల్లో పట్టపగలే ప్రజల సొత్తును దోచేస్తుంటే చర్యలు తీసుకోమని చెపితే ఆయన ఎలాంటి చర్యలు తీసుకున్న పాపానపోలేదన్నాడు. ఉన్నతాధికారులు వాటాలు తీసుకోన్నారని, అందువల్లే చర్యలు తీసుకునేందుకు వెనకాడుతున్నారన్నాడు. అక్రమ మైనింగు సమాచారాన్ని పక్కాగా ఆధారాలతో పట్టిస్తే చర్యలు తీసుకోని ఆధికారులు ఐఏఎస్, ఐపీఎస్‌లు ఎలా అవుతారని ఆయన మండిపడ్డాడు. ఇలా బరితెగించిన అదికారులను ఇప్పటి వరకు చూడలేదన్నాడు. శంకరన్, జన్నత్‌హుస్సేన్, సుజాతారావు లాంటి నిజాయితీ అధికారులు ప్రజల గుండెల్లో ఉంటారన్నారు.

# అధికారం కోసం ఏమైనా చేసే వ్యక్తి నరేంద్ర మోడీ

## బిజెపికి 400 సీట్లు వస్తే ఎవ్వరిని బతకనివ్వడు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** అధికారం కోసం ఏమైనా చేసే ఔరంగజేబ్ లాంటి వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఘాటుగా విమర్శించారు. లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బైటవదిలేసి.. రూ. 100 కోట్ల వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రత్యర్థుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతుందన్నారు. బీజేపీ చెబుతున్నట్టుగా 400 సీట్లు సాధిస్తే ఏ రాష్ట్రంలో ఏ వ్యక్తిని కూడా బతకనివ్వబోరని.. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ప్రమాదం తీసుకువస్తారని కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక హిట్లర్, ఒక ముస్సోలిని, ఫాసిజం, నాజీయిజం అన్ని కలబోసిన వ్యక్తి మోడీ అని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర సమితి సమావేశాల అనంతరం సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకులు సయ్యద్ అజీజ్ పాష, చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, కళవేణుశంకర్, బాల నర్సింహ, ఈటీ నర్సింహతో కలిసి శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాకు చెప్పారు. భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చి, శాశ్వత అధ్యక్షునిగా మారాలని మోడీ భావిస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. ప్రధాని కుర్చీలో కూర్చునేందుకు ఏ నిమిషంలో ఏది చేసేందుకైనా మోడీ సిద్ధంగా ఉంటారని విమర్శించారు. ప్రమాదకరమైన నరేంద్ర మోడీపిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చిన తరువాత మరోసారి చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. బాండ్స్ ద్వారా సేకరించిన అక్రమ డబ్బుతో ప్రతిపక్షాలను, ఇండియా కూటమిని ధ్వంసం చేసి, 400 స్థానాల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మేధావులు, సాఫ్ట్ నిపుణులతో ఇవిఎం యంత్రాలను ట్యాంపింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఈ రోజు బ్లాక్‌డేగా కూనంనేని అభివర్ణించారు. ఇండియా కూటమిలో సీఎంలుగా ఉన్న ఇద్దరు సీఎంలను ఇప్పటికే అరెస్టు చేశారన్నారు. ఇండియా కూటమి నుంచి బయటకు రావాలని, కేజ్రీవాల్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని.. అనేక వేధింపులకు గురిచేసినా కేజ్రీవాల్ బయటకు రాకపోవడంతోనే కొంత ఆలస్యంగా అరెస్టు చేశారని విమర్శించారు. ప్రమాదకరమైన బీజేపీని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీపీఐ, సీపీఎంలను కలుపుకొని పోవాలని కూనంనేని సాంబశివరావు సూచించారు.

**వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలన తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. నేడు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని శుక్రవారం జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో నిర్ణయించారు. వామపక్ష పార్టీల సమావేశం శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది. సమావేశంలో సీపీఎం నాయకులు ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ తరపున బాల మల్లేష్, మాస్‌లైన్ నాయకులు రమ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, ఎంసీపీయూ నాయకులు వనం సుధాకర్, ఎస్‌యూసీఐ(యు) నాయకులు తేజ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోటేశ్వరరావు, సీపీఐఎంఎల్ నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుందని వామపక్షాలు మండిపడ్డాయి.

# కాంగ్రెస్‌లోనే మాదిగలకు అధిక ప్రాధాన్యత

## మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తా

## మోడీ వద్ద మాదిగ జాతి ప్రయోజనాలు తాకట్టుపెట్టిన కృష్ణమాదిగ : ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థిగా ఎంపిక చేసిన మల్లురవి శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఇంటికి వెళ్లి తన విజయానికి సహకరించాలని అభ్యర్థించారు. సంపత్‌కుమార్ మల్లురవి ని సాదరంగా ఆహ్వానించి సన్మానించి అభినంధనలు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయానికి అనుసరించాల్సిన కార్యచరణను వీరిద్దరు చర్చించారు. అనంతరం ఇద్దరు నాయకులు కలిసి జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్ళారు వీరితోపాటు మంత్రి జూపల్లి కూడా ఉన్నారు. మల్లురవి, సంపత్‌లతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్ష చేసి నాగర్‌కర్నూల్ లో విజయం సాధించేందుకు ఇద్దరు నాయకులకు దిశను నిర్ధేశించారు. అనంతరం సంపత్ గాంధీభవన్‌కు చేరుకొని విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే మాదిగలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. ఎప్పుడు ఎనిననకలు వచ్చిన, మాదిగల, రిజర్వేషన్ విషయంలో కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ బద్ధమైన మాదిగల హక్కులను రాజకీయ లబ్దికోసం వాడుకోవడం మంద కృష్ణమాదిగకు తగదని అన్నారు. 341/ఏ ద్వారా సవరణ చేసి రాష్ట్రాలకు రిజర్వేషన్ నిర్ణయాధికారం కట్టబెట్టాలి అని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యయంలోనే మాదిగలకు సామాజిక న్యాయం జరుగుతుంది. మాదిగజాతి ప్రయోజనాలు మోడీ కాళ్ళవద్ద మందకృష్ణమాదిగ తాకట్లు పెట్టారని ఆరోపించారు. మాదిగజాతికి అన్యాయం జరిగితే జాతి ప్రయోజనాల కోసం ఎప్పుడైనా అదిష్ఠానంకు లేఖరాస్తాను అని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాకు గ్రాండ్‌ఫాథర్‌అని ఆయన సగర్వంగా తెలుపుకున్నారు. బిజెపి అగ్రవర్ణాల పార్టీ బడుగు బలహీనలు పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. పదేళ్ళుగా బిజెపి బిఆర్ఎస్ మాదిగలకు అన్యాయం చేసింది 2005లో కాంగ్రెస్ ఉషామెహ్రాతో కమిటి వేసింది. వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ మాత్రమే ముందడుగు వేసిందన్నారు.

# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి

## లాలాపేట్‌లో రూ.1,70,000 కెమికల్స్ సీజ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 22, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ లాలాపేట్‌లో గుట్టుచప్పుడు కాకుండా కల్తి అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న సెంటర్‌పై శుక్రవారం ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి సంయుక్తంగా దాడి చేశారు.

ఈ దాడుల్లో కెమికల్స్ నింపిన జింజర్ గార్లిక్ ఫేస్ట్‌ను స్వాదీనం చేసుకున్నారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ నిలువ ఉండటానికి హానికారక టైటనీయం డయాక్సైడ్, జాంతం గమ్‌ను వాడకం చేస్తున్నారు. ఈ దాడుల్లో 1300 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 20 కిలోల టైటానియం డయాక్సైడ్, జాంతం గమ్‌ను పోలీసులు సీజ్ చేశారు.

ఈ జింజర్ గార్లిక్ పేస్ట్, కెమికల్స్ విలువ సుమారు రూ. 1,70,000 రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కల్తీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రం నిర్వాహకుడు నీలా వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టు చేసి కంపెనీని సీజ్ చేశారు.

గతంలో కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇదే కేంద్రంపై ధాడులు చేసినా నిర్వాహకునిలో మార్పు రాలేదు. తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాడు.

# ఇండియా కూటమి గెలుపుతో ప్రజాస్వామ్య పరిరక్షణ

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ 14 ఎంపి సీట్లలో విజయం

## ఎఐసిసి కార్యదర్శి రోహిన్‌చౌదరీ, ప్రచారకమిటీ ఛైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ఇండియా కూటమి గెలుపుతోనే దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని లేదంటే విస్తృతమైన నిరంకుశత్వంతో దేశంలో ప్రజలు ప్రాథమిక హక్కులు కూడా అనుభవించని దశకు వస్తుందని ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, తెలంగాణ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మధుయాష్కీ అధ్యక్షతన టిపిసిసి ప్రచారకమిటీ సమావేశం సమా వేశంలో రోహిత్‌చౌదరి మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమికి అనుకూలంగా రాజకీయ పరిణామాలు చోటు చేసకుంటున్నాయని అదే విధంగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి అద్భుతమైన పాలన చూసి ప్రజలలో విశ్వాసం పాదుకొంటున్నదని అన్నారు.

రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు అతి సునాయాసంగా గెలుస్తామని ధీమాను రోహిత్‌చౌదరి వ్యక్తం చేశారు. ఇచ్చిన హామిలను వందరోజుల్లో అమలు చేశామని రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి మంత్రుల అద్భుతమైన పనితీరుకు అద్దంపట్టేలా ఫలితాలు ఉంటాయని అన్నారు.

ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపేలా వందరోజుల్లో మనం అందించిన పథకాలు వివరించాలని ఆయన కోరారు. రాష్ట్రలో కెసిఆర్ కుటుంబ అవినీతి పాలన మళ్ళీ రాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. పకడ్బందిగా ప్రచార కార్యక్రమాలు జరుపుతూ గత పదేళ్ళు ఏ అభివృద్ధి నోచుకోలేదని ప్రజలకు వివరించి వారి కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి జరుగుతుందనే విశ్వాసం కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సోషల్‌మీడాయ కమిటి ఛైర్మన్ మన్నె సతీష్, వార్‌రూమ్ కమిటీ ఛైర్మన్ మల్లాది తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి నలుగురు జెడ్పీ ఛైర్మన్లు

## బిఆర్ఎస్‌ను వీడుతున్న ముఖ్యనేతలు

## సొంత జిల్లా కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## రెండు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా సిఎం అడుగులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాపై సిఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెంచారు. సొంత జిల్లా కావడంతో అన్ని నియోజకవర్గాల్లో పట్టు సాధించేందుకు పావులు కదుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 14 ఎమ్మెల్యేలను గెలిపించి తనకు మరింత బలం చేకూర్చాలని చెబుతూ వచ్చారు. చెప్పినట్లుగానే 12స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి తన సత్తాచాటారు రేవంత్‌రెడ్డి. ఇక రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఐదు జెడ్పీ చైర్మన్లకుగానూ ఇప్పటికే ముగ్గురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా బుధవారం మహబూబ్‌నగర్ జెడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో పార్టీకి మరింత కలిసిరానున్నది.

**ఎంపి స్థానాల్లో గెలుపే లక్ష్యంగా..**

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కొండారెడ్డిపల్లి సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామం. రాష్ట్రంలోఅధికారం ఏర్పాటుకు ముందు నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అత్యున్నత పదవి టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డిని అధిష్టానం నియమించడంతో ఇక వెనుతిరిగి చూడలేదు. ఒక్కో అడుగు ముందుకేస్తూ, అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో అధికారం తీసుకొచ్చే వరకు అవిశ్రాంతంగా శ్రమించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పాలమూరు బిడ్డగా కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత స్థానం పొందానని, అన్ని అసెంబ్లీ స్థానాల్లో గెలపిస్తే తన గౌరవం మరింత పెరుగుతుందంటూ తన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఇదే విశ్వసించిన ప్రజలు ఉమ్మడి పాలమూరులోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసేలా చేశారు. సీఎం అయ్యాక కొడంగల్ నియోజకవర్గానికి వరాలజల్లు కురిపించారు.

ఏకంగా రూ,.4600కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. దేశంలోనే పాలమూరు జిల్లాను ఆదర్శంగా మారుస్తానని పలుమార్లు సభల్లో చెప్పుకుంటూ వచ్చారు. అయితే సొంత గడ్డపై తన పవర్ చూపించేందుదుకు మరోసారి సిద్ధమయ్యారు. రెండు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు పాలమూరు కంచుకోటగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని తొలి ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని కోస్గి సభలో ప్రకటిస్తూ రేవంత్‌రెడ్డి కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలిచేలా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడి కుమారుడు మన్నెజీవన్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్ గూటికి చేర డంతో ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే బీఆర్ఎస్‌కు సంఖ్య బలం ఉన్నా నిత్యం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడంతో ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి గెలుపు నల్లేరుమీద నడకే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**చేరికల పరంపర ఇలా..**

అసెంబ్లీ ఎన్నికల కంటే ముందుగానే జోగుళాంబ గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య కాం గ్రెస్ తీర్థం పుచ్చుకొని చేరికలకు బాటలు వేశా రు. ఆమెకు గద్వాల అసెంబ్లీ టికెట్ కేటా యించినా ఓడి పోయారు. ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జూపల్లి కృష్ణారావు, గుర్నాథ్‌రెడ్డి, యెన్నం శ్రీని వాస్‌రెడ్డి, టి చంద్రశేఖర్, సీతా దయాకర్‌రెడ్డి, నారాయణపేట జెడ్పీ చైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఇందులో మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కొల్లాపూర్ నుంచి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక భారీ ఎత్తున బీఆర్ఎస్‌క ఝలక్ ఇచ్చి ప్రముఖులు పార్టీలో చేరుతున్నారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు మన్నెజీవన్‌రెడ్డి, ఇటీవల మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఆయన కుమారుడు ఏపీ మిథున్‌రెడ్డి సైతం పార్టీలో చేరారు.

మన్నె జీవన్‌రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా టికెట్ కేటాయించగా జితేందర్‌రెడ్డికి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమించారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఐదుగురు జెడ్పీ చైర్మన్లకు ఒక నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి మినహా మిగతా నలుగురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# జెఎన్‌యులో ప్రజాస్వామ్య హత్యను ఖండించాలి

## ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని, క్యాంపస్ ఎన్నికలను నిర్వీర్యం చేసేందుకు జేఎన్‌యూ అడ్మినిస్ట్రేషన్ చర్యను అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఖండించింది. జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవికి లెఫ్ట్ యూనిటీ అభ్యర్థి స్వాతిసింగ్‌పై చివరి నిమిషంలో అనర్హత వేటు పడిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. నామినేషన్ మరియు పరిశీలన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తలేదని కానీ కావాలనే చట్టవిరుద్ధమైన పద్ధతిలో స్వాతి సింగ్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం జేఎన్‌యూలోనే కాకుండా భారతదేశం అంతటా ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఖూనీ చేసే ప్రయత్నమని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని పాలన ప్రజాస్వామ్యాన్ని పారదర్శకతను పూర్తిగా దెబ్బతీసిందని.. పోలింగ్‌కి కేవలం ఏడు గంటల ముందు అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఎన్నికలను ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఏబీవీపీకి అనుకూలంగా మార్చేందుకే రద్దు ఉత్తర్వులు జారీ చేశారని మణికంఠ, లక్ష్మణ్ విమర్శించారు.

# గోవాలో ఎన్టీఆర్ 'దేవర' పార్ట్-1

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీబడ్జెట్ పాన్ ఇండియా మూవీ దేవర పార్ట్ 1. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బాలీవుడ్ స్టార్‌సైఫ్ అలీఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 10న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గాజాగా దేవర మేకర్స్ సినిమా నుంచి వర్కింగ్ స్టిల్‌ను విడుదల చేశారు.. ఇందులో ఎన్టీఆర్‌తోపాటు దర్శకుడు కొరటాల శివ, రాజు సుందరం, మాస్టర్ సరికొత్త లుక్‌లో కన్పిస్తున్నారు.





రాజుసుందరం కొరియోగ్రఫీ అందించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'ది గోట్ లైఫ్' ప్రీరిలీజ్ ఈవెంట్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్.. ఈనెల 28న పాన్‌ఇండియా స్థాయిలోమలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈసినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈసినిమాను మాలయాళ పరిశ్రమలో భారీ బడ్జెట్‌తో నిర్మించింది..



మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ది గోట్ లైఫ్ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో పృధ్వీరాజ్ సుకుమారన్, డైరెక్టర్ బ్లెస్సీ, హాలీవుడ్ నటుడు జిమ్మీ జీన్ లూయిస్, మైత్రీ నుంచి నిర్మాత వై.రవిశంకర్, శశి పాల్గొన్నారు.

# 'నీ దారే నీ కథ' టీజర్ లాంచ్

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్ అంజన, విజయ్, అనంత్ వేబ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం నీ దారే నీ కథ .. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్‌జర్నలిస్టు ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి చేతులమీదుగా ఘనంగా జరిగింది.. మొత్తం కొత్త టీంతోన ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తోమొత్తం కొత్తవాళ్లతో ఈసినిమా యువతను ఆకట్టుకునేలా ఉంటుంది.. నిర్మాత



తేజేష్ మాట్లాడుతూ, ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కొత్తవాళ్లం అందరూ కొత్త టీంతోనే ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు.. నిరానమత శైలజ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించామని తెలిపారు. మంచి టీం దొరికిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు వంశీ మాట్లాడుతూ, మ్యూజిక్ ఒక మంచి ఫీల్‌అందిస్తుందని తెలిపారు.

# 'తండేల్'.. హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్

నాగచైతన్య అక్కినేని, సాయిపల్లవి జంటగా నటిస్తున్న దేశభక్తి అంశాలతో కూడిన రస్టిక్ లవ్‌స్టోరీ తండేల్.. షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీవాసు నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్నిమెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. తండేల్ సెట్స్ నుంచి కొన్ని షూట్‌డైరీస్ ఇపుడు బయటకు వచ్చాయి. నటీనటులు, సాంకేతిక నిపుణుల మధ్య వైబ్, స్నేహపూర్వక అనుబంధాన్ని ప్రతిభింబించాయి.. ఒక ఫోటోలో చందూ మొండేటి అల్లు అరవింద్‌కు ఒక సన్నివేశం గురించి వివరిస్తుండగా, మరో ఫోటోలో బన్నీవాసు, నాగచైతన్య, చందూ మొండేటి మధ్య సరదా సంభాషణనుచూపుతోంది.. నాగచైత్య,



సాయిపల్లవి డీగ్లామరస్‌అవతార్‌లో కన్పిస్తునాననరు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తునాననరు.

==============




# రావు రమేష్ 'మారుతీనగర్ సుబ్రమ్మాణ్యం' సాంగ్

రావు రమష్ హీరోగా, టైటిల్‌రోల్ పోషించినచిత్రం మారుతీ నగర్ సుబ్రమ్మాణ్యం.. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు.. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు.. అంకిథ్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ నటించారు.. పీబిఆర్ సినిమాస్, లోకమాత్రమే సినిమాటిక్స్ సంస్థలపై



ఈసినిమా రూపొందుతోంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్యనిర్మాతలు. ఇటీవల విడుదల చేసినఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు సినిమా చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రేక్షకుల చేత క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయించి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. తాజాగా సినిమా టైటిల్ సాంగ్ విడుదల చేశారు. అనంతరం మేకర్స్ మాట్లాడారు.. లుంగీలో రావు రమేష్‌గారి లుక్‌బాగుందని ఎంతో మంది సందేశాలు పంపిస్తున్నారని అన్నారు. ఆయన్ని చూస్తే నేటివ్ ఫీలింగ్ వచ్చిందన్నారు. సినిమా సైతం అలాగే ఉంటుందని చెప్పారు.

# జీవితాలను మార్చే 'ఈ రోజుల్లో'

తాజాగా కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచలన విజయం సాధించిన చిత్రం ఈ రోజుల్లో. గుడ్ సినిమా గ్రూప్‌బ్యానర్‌పై క్రియేటివ్ దర్శకుడుమారుతి దర్శకత్వంలో వచ్చిన సినిమా ఈ రోజుల్లో.. శ్రీనివాస్, రేష్మ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈసినిమాకుజేబీ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న



విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. కేవలం 50లక్షలతో చేసిన ఈసినిమా అప్పట్లో సంచలన విజయం సాధించిందని తెలిపారు.

# 'టిల్లుస్క్వేర్' రిలీజ్ డేట్

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తాజాగా టిల్లు స్క్వేర్ అనే చిత్రంలో నటిస్తున్నారు. డీజే టిల్లుకు స్వీక్వెల్‌గా రాబోతోంది.. ఈచిత్రం కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ప్రకటనతోనే ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. రాధిక, టికెట కొనకుండా, ఓ మై లిల్లీ పాటలతో పాటు ఇతర ప్రచార చిత్రలు విడుదలై సినిమాపై అంచనాలు పెంచేశాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు ముగించుకుంది.. ఆత్యంత వినోదభరితంగా ఉండే చిత్రాన్ని అందించటానికి చిత్ర యూనిట్ చేసిన ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. ఈచిత్రాన్ని వారు ఎంతగానోఆస్వాదించారు. ముఖ్యంగా టిల్లు పాత్ర అతను పలికే సంభాషణలు వారిని ఎంతగానో అలరించాయి.. సెన్సార్



బోర్డు ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రం డీజే టిల్లును మించిన విజయాన్ని సాధిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈసినిమాను అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ఆమె తనకెరీర్‌లోతొలిసారి లిల్లీ అనే బోల్డ్ క్యారెక్టర్‌ను పోషించింది.. ఇప్పటికే ఆమె పాత్రకి సంబంధించిన ప్రచార చిత్రాలు విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ ఈచిత్రానికి కథనం, సంభాషనలు అందించగా మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి సాయి ప్రకాషన ఉమ్మడి సింగు సినిమాటోగ్రఫీ అందించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా

# 'శ్రీరంగనీతులు' నుంచి లిరికల్ సాంగ్


సుహాస్, కార్తీక్‌రత్నం, రుహాని శర్మ విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందిన చిత్రం శ్రీరంగనీతులు.. ప్రవీణ్‌కుమార్ విఎస్‌ఎన్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మించారు. ఏప్రిల్ 12న ఈచిత్రం విడుదలకానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు,నిర్మాత ధీరజ్ మొగిలినేని విడుదల చేస్తున్నారు. ఈచిత్రం నుంచి ఎక్కడ ఉండాలని.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీమణి సాహిత్యం అందించారు..



హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రంలో ఉండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే, మనసును హత్తుకునేలా ఉంటాయని తెలిసింది.. కొత్తదనంతోపాటు పూర్తికమర్షియల్ అంశాలతో రూపొందిన చిత్రమని మేకర్స్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ,తప్పకుండా ఈచిత్రం అందరి ఆదరణ పొందుతుందనే

# వైభవంగా 'తలకోన' ప్రీరిలీజ్ ఈవెంట్

అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా అప్సర రాణి ప్రధాన పాత్రలో నటించిన థ్రిల్లర్ మూవీ 'తలకోన'..ఈ చిత్రం అన్ని పనులుపూర్తిచేసుకుని మార్చి 29న విడుదల కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు రామసత్యనారాయణ, సాయి వెంకట్, డిఎస్‌రావు, ప్రముఖ హీరో రమాకాంత్, డిస్ట్రిబ్యూటలర్స్ పార్థురెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, మా హీరోయిన్ అప్సర రాణి ఇప్పటి వరకు చేయని వెరైటీ పాత్రలో



చేస్తారని అన్నారు.. యాఓన్ నేపథ్యంలో ఉంటుందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరేష్ నారదాసి మాట్లాడుతూ,అప్సర రాణివి చూస్తూకశ్మర్ యాపిల్‌లా కన్పిస్తుందని అన్నారు.. మా లాంటి చిన్న సినిమాలకు సరైన షోస్ ఇచ్చి సినిమాలను బతికించాలని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అప్సర రాణి తదితరులు మాట్లాడారు.

# చెమటలో చర్మరక్షణ



అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. వేడి, చెమటకు చర్మంపై మొటిమలు, మచ్చలు.. ఇబ్బంది పెడతాయి. వీటికి వాయుకాలుష్యం, ఒత్తిడి, ఆహారపుటలవాట్లు తోడై.. ముడతలు, నల్లటి వలయాలు, నిస్తేజమైన చర్మం మిమ్మల్ని కలవర పెట్టిచ్చు. ఈ సమస్యల్ని పరిష్కరించడానికి ఐస్‌క్యూబ్స్‌తో ఆ ప్రదేశంలో మర్దన చేస్తే సత్వర ఉపశమనం లభిస్తుంది. చర్మం కాంతిమంతంగానూ మెరుస్తుంది.

- ఐస్‌ట్రేలక్ష టొమాటో, కలబంద గుజ్జు, దోసకాయ రసం, గ్రీన్‌టీ, కాఫీ, రోజ్‌వాటర్ వంటి పదార్థాలను ఫ్రీజ్ చేసి ముఖానికి మృదువుగా వలయాకార పద్ధతిలో మర్దన చేయాలి.
- ఒకవేళ మీ చర్మం సున్నితంగా ఉంటే నేరుగా కాకుండా ఈ ఐస్‌క్యూబ్స్‌ని మెత్తని క్లాత్ లేదా టిష్యూలో చుట్టి రుద్దాలి. ఇది కోల్‌నడ కంప్రెస్ట్‌గా పనిచేస్తుంది.
- జిడ్డు చర్మం ఉన్న కొంతమందిలో ముఖంపై ఉండే రంధ్రాలు పెద్దగా కనిపిస్తుంటాయి. వీటిలో దుమ్మూ, ధూళి చేరతాయి. వీటిని తొలగించడానికి ఐస్‌క్యూబ్స్ బాగా ఉపయోగపడతాయి. ఇవి రంధ్రాల్లో పేరుకున్న మురికీ, మలినాలను తొలగించి శుభ్రం చేస్తాయి. మంచు ముక్కలతో షేషియల్ చేస్తే క్రమంగా రంధ్రాల పరిమాణం తగ్గి చిననవిగా కనిపిస్తాయి.
- ఐస్‌క్యూబ్స్‌తో మసాజ్ చేయడం వల్ల ఆ ప్రాంతంలో రక్త ప్రసరణ జరిగి ముఖానికి ఆక్సిజన్ అంది ఆరోగ్యకరమైఉన మెరుపు సంతరించుకుంటుంది. ఒత్తిడి వల్ల ఏర్పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంబిగుతుగా మారుతుంది.
- మేకప్ వేసుకునే ముందు ఈ ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసి తరువాత ప్రైమర్‌ను వేస్తేజిడ్డుతత్త్వం అదుపులో ఉంటుంది. అలంకరణ ఎక్కువ సేపు తాజాగా ఉంటుంది... □



ఆ అవార్డును అందుకున్న తొలి భారతీయురాలు.. భారతీయ టెలివిజన్ రంగాన్ని మహారాణిలా ఏలుతున్న ఏక్తా కపూర్ చరిత్ర సృష్టించింది. అమెరికా వెలుపల వివిధ దేశాల్లోని టెలివిజన్ కంటెంట్ నుంచి ఎంచి ఇచ్చే ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల్లో ఆమెను 'డైరెక్టరేట్ అవార్డ్' వరించింది. ఆ అవార్డు అదుకున్న తొలి భారతీయురాలు ఏక్తా.

# విజయకెరటాల ఏక్తా కపూర్..

ఏక్తా కపూర్ (48)కు ముందు అభినందనలు చెప్పాలి. టెలివిజన్ రంగంలో సుదీర్ఘకాలం నిలిచినందుకు, ధక్కామొక్కీలు తిని విజయం సాధించినందుకు, వేల మందికి ఉపాధి కల్పించినందుకు, టెలివిజన్ చానల్స్ ప్రైమ్‌టైమ్‌ను ఏదో ఒక కాలక్షేపంతో నింపినందుకు, ఇంకా కొనసాగుతున్నందుకు, ఇప్పటివరకూ ఆమె 17,000 గంటల టెలివిజన్ కంటెంట్‌ను ప్రొడ్యూస్ చేసిందంటే దాని వెనుక శ్రమను, ప్యాషన్‌ను, వ్యాపార శ్రద్ధను అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు. 45 సినిమాలను కూడా ఆమె ప్రొడ్యూస్ చేసింది. వ్యాపార ఎత్తుగడల్లో భాగంగా నాసిరకం/సరసమైన కంటెంట్‌ను తయారు చేసి విమర్శలు ఎదుర్కొన్నా అన్ని రకాల జానర్స్‌లో కంటెంట్ తయారు చేస్తాను. దేనికి తగ్గ ప్రేక్షకులు దానికి ఉంటారు అనే ధోరణిలో ముందుకు దూసుకుపోతోందామె. అందుకే ఆమె కృషికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

**అంతర్జాతీయ గుర్తింపు..** అమెరికాలోని ఇంటర్నేషనల్ అకాడెమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ప్రతి సంవత్సరం అమెరికా బయటి దేశాలలో టెలివిజన్ రంగంలో విశేష కృషి చేసిన వారికి ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డులను బహుకరిస్తుంది. ఇవి టెలివిజన్ ఆస్కార్స్‌లాంటివి. ఈ అవార్డులు భారతీయులకు వరించడం తక్కువ వివిధ కేటగిరీల్లో ఇచ్చే ఈ అవార్డుల్లో విశిష్టమైన డైరెక్టరేట్ అవార్డును ఈ సంవత్సరానికి ఏక్తా కపూర్‌కు ఇచ్చారు. ఈ అవార్డు అందుకున్న ఏక్తా ఈ అవార్డు నా మాతృ దేశం కోసం అంటూ భవోద్వేగానికి గురైంది.

**విభిన్న వ్యక్తిత్వం....**

ఏక్తా కపూర్ టెలివిజన్ రంగంలో (1995) అడుగు పెట్టే సమయానికి అదంతా పురుష ప్రపంచం. తండ్రి జితేంద్ర (నటుడు) దగ్గర 50 లక్షలు తీసుకొని బాలాజీ టెలి ఫిల్మ్స్' కింద కొన్ని పైలట్ ప్రాజెక్ట్స్ తీస్తే అన్నీ రిజెక్ట్ అయ్యాయి. దాంతో 50 లక్షలూ వృథా అయ్యా యి. ఆ తర్వాత ఆమె మానో యా మనో, 'హమ్ పాంచ్' సీరియల్స్‌తో హిట్స్ మొదలుపెట్టింది. 2000 సంవత్సరంలో 'కె' అక్షరం సెంటిమెంట్‌తో మొదలెట్టిన 'క్యూంకి సాస్‌భీ కభీ బహుథీ' టెలివిజన్ చరిత్రను తిరగరాసింది. ఇది పొందినంత టిఆర్‌పి మరే సీరియల్ పొందలేదు. కహానీ ఘర్ ఘర్ కీ, పవిత్ర రిష్తా, కుంకుమ భాగ్య లాంటి 134 సీరియల్స్ ఇప్పటి వరకూ తీసింది. పెద్ద పెద్ద సెట్లు, మహిళా పాత్రదారులకు ఖరీదైన చీరలు, ఆభరణాలు, కుటుంబ రాజకీయాలు ఇవన్నీ ఏక్తా మొదలుపెట్టి మొత్తం దేశంలో అదే ట్రెండ్ ఫాలో అయ్యేలా చేసింది.

**సరోగసీ ద్వారా ...**

ఏక్తా వివాహం చేసుకోలేదు. కాని 2019లో సరోగసి ద్వారా కుమారుడికి జన్మనిచ్చింది. కొడుక్కి తండ్రి పేరు 'రవి కపూర్' అని పెట్టుకుంది. అవార్డు వేదిక మీద ఏక్తామాట్లాడుతూ 'మా నాన్నకు, నేనిక్కడ ఉంటే నా కొడుకు కోసం బేబీ సిట్టింగ్ చేస్తున్న మా అన్నయ్య తుషార్‌కపూర్‌కు కృతజ్ఞతలు అంది ప్రస్తుతం సొంత ఓటిటి ప్లాట్‌ఫామ్ ఆల్ట్ బాలాజీ కోసం ఏక్తా ఎక్కువగా కంటెంట్‌ను తయారు చేస్తోంది. □

# ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఊదారంగు





అమ్మాయిలకు ఇష్టమైన కలర్ అనగానే పింక్ అని చెప్పేస్తారు. కానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలకు సంకేతంగా ముచ్చటగా మూడు రంగుల్ని ఎంపికచేసింది ఐక్యరాజ్యసమితి. స్త్రీల స్వచ్ఛమైన మనసుకు తెలుపు రంగునీ, ఆశావాద దృక్పథానికి ఆకుపచ్చనీ, స్త్రీల వ్యక్తిత్వాన్నీ గౌరవాన్నీ పోరాటాన్నీ ప్రతిబింబించేలా ఊదానీ ఎంపిక చేశారట. ఈ రంగులన్నీ 1908లో బ్రిటన్‌లోని విమెన్స్ సోషల్ అండ్ పొలిటికల్ యూనియన్ జరుపుతోన్న ఉద్యమం నుంచే పుట్టుకొచ్చాయి. సమానత్వం కోసం నాటి మహిళలు చేసిన పోరాటంలో ప్రదర్శించిన ప్లకార్డులూ జెండాలూ ధరించిన దుస్తుల నుంచే ఈ రంగుల్ని ఎంపికచేశారట. అయితే ఈ మూడింటిలోనూ ఊదా రంగులోనే పోస్టర్లని డిజైన్ చేయడం, ఆ కలర్ దుస్తుల్ని ధరించడం చేస్తున్నారు. ఎందుకంటే పర్పుల్ ఓ మ్యాజిక్ కలర్. ఆత్మవిశ్వాసాన్నీ నారీ శక్తినీ ప్రతిబింబిస్తుంది. న్యాయాన్నీ సమానత్వాన్నీ సూచిస్తుంది. రాయల్‌గానూ, అందంగానూ కనిపిస్తుంది. అంతెందుకు.. కార్ల ప్రపంచంలో రోల్స్ రాయిస్‌ని ఎంత గొప్పగా భావిస్తారో రంగుల ప్రపంచంలో పర్పుల్‌కీ అంతే ప్రత్యేకత ఉంది. అందుకే ఐక్యరాజ్యసమితి పర్పుల్ ఈజ్ ద మోస్ట్ పవర్‌ఫుల్ కలర్.










# సాధనతోనే నైపుణ్యాలు

కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలంటే సాధన చేయాలి. మరి ఆ నేర్చుకున్న విషయాలు గుర్తుండాలంటే ఏం చేయాలో తెలుసా!

సాధారణంగా వాద్యకారులు, సర్జన్లు.. వంటి వారికి చేతివేళ్లు చురుగ్గా స్పందించాలి. వారి నియంత్రణలో ఉండాలి. నిజానికి వారికే కాదు, ఏవైనా కొత్త స్కిల్స్ నేర్చుకోవాలనుకుంటే, మనలోనూ ఫైన్ మోటార్ స్కిల్స్ మెరుగుపడాలి. అందుకు వ్యాయామం చాలా ముఖ్యమట. ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండడం వల్ల త్వరగా నేర్చుకోవడమే కాదు ఎక్కువకాలమూ అవిగుర్తుంటాయని యూనివరినసటీ ఆఫ్ కొపెన్‌హెగన్ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి. ఇంకా చెప్పాలంటే ఏదైనా స్కిల్ నేర్చుకునే ముందూ, తర్వాతా వ్యాయామం చేస్తే మెరుగైన ఫలితాలు అందుకోవచ్చట. ఎక్సర్‌సైజ్ చేసిన వారికీ, అసలు చేయని వారికీ, కొద్దిగా చేసిన వారికీ, చేతివేళ్లతో ఆపరేట్ చేసే తేలికైన ఓ కంప్యూటర్ గేమ్‌ను ఇచ్చి పరీక్షించారట. అందులో వ్యాయా మం చేసేవారి సామర్థ్యం 10 శాతం పెరిగి నట్లు గుర్తించా రు. పిల్లలు, పెద్దలూ, వయసు పైబడిన వారిలోనూ ఇవే ఫలితాలు కనిపించాయట. ముఖనయంగా రిహాబిలిటేషన్ తీసుకుంటున్నా వారికి వ్యాయామం బాగా ఉపయోగపడుతుందట. మరి ఇంకేం మీరూ సిద్ధంకండి! □



**చెలి చిట్కా**

- ఫ్రిజ్‌లో నుంచి తీసిన వెన్న వెంటనే మెత్తబడాలంటే చల్లని గిన్నెలో వేయండి.
- బీట్‌రూట్‌ను సన్నగా తురిమి ఎండబెట్టి మెత్తటిపొడరుగా చేసుకొని ఫుడ్‌కలర్‌గా ఉపయోగించ వచ్చును. □

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో దురలవాట్లు -4



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరం ట్రిఫిల్లినం :** పెదవులు వాచి ఎర్రబడే వరకు, రక్తంకారే వరకు కొరకడం, లోపలికి పీల్చడం చేసే వారికిది మంచి మందు.

**టివి సెల్, కంప్యూటర్, వీడియోగేమ్స్ ఎక్కువగా ఆడడం:** 38% మంది టివి చూస్తూ తినడం, చదవడం, హోంవర్క్ చేయడం చేస్తే 90% మంది సెల్‌లో వీడియోగేమ్స్ ఆడడం, కంప్యూటర్ ఎక్కువగా వాడడం ఎక్కువైంది. వీటి వెలుతురు కంటి రెటీనాపై ప్రభావం చూపడం వల్ల దృష్టిలోపాలు, కండ్లు పొడి బారడం, తలనొప్పి, నరాల బలహీనత, ఆహారం ఎక్కువగా లేదా తక్కువగా తినడం వల్ల పోషణ లోపం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. వీటిని సరైన దూరంలో ఉంచి కొంత టైమ్‌లో వాళ్ళకి ఇవ్వాలి. ఎడ్యుకేషన్ కోసమే కంప్యూటర్, సెల్ ఇవ్వాలి.

**. రూటా:** ఐస్ట్రెయిన్, కండ్లు అలిసిపోయి నొప్పులు,నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, కండ్లు వీక్‌గా ఉండడం, కళ్ళార్పకుండా కంటిన్యూగా చూడడం వల్ల ఇరిటేషన్, మంట, కండ్లలో వత్తిడి, తలనొప్పి, చూపు మసకగా ఉండే వారికిది ముఖ్యమైన మందు.

**బెల్లడోనా:** కండ్లు పొడిగా, బిర్రబిగిసి మంటగాను, వేడిగాను ఉండి వెలుతుర్ని చూడలేకపోవడం, కండ్ల వాపు, నీరు కారుటను తగ్గించే మందు.

**యుప్రేషియా :** కనురెప్పలు ఉబ్బి మంటగా కండు దురదగాను, ఎర్రగా ఉండి నీళ్ళు కారడం, దురదగాను, సెల్,టివి, కంప్యూటర్ కాంతి వలన (కండ్లని చికిలించి చూడడం) సాయం కాలం, ఇంటి లోపల ఎక్కువవుతుంది.

**ఫిసోస్టిగ్మా:** సెల్, టివి, కంప్యూటర్స్ ఎక్కువగా చూసేవారిలో కండ్లు నొప్పి, నరాలు లాగడం, నీళ్ళు కారడం, చూపు మసకగా ఉండి దృష్టి లోపాలేర్పడే వారికిది మంచి మందు.

**స్కూల్ ఫోబియా : 5%** పిల్లల్లో స్కూల్ ఫోబియా ఉంటుంది. క్రొత్త వాతావరణం, క్లాసు రూములో కూర్చొని చదవడం, ఇంటికి దూరంగా ఉండడం, ఫ్రెండ్స్ కామెంట్స్, టీచర్ల పనిష్‌మెంటు వంటి అనేక కారణాలతో తలనొప్పి, కడుపునొప్పి, వికారం, మైకం అంటూ స్కూల్‌కి పోకుండా ఎగరకొడతారు. దీనివల్ల వీరిలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, చదువులో వెనకబడి పోవడం, టెన్షన్ వంటి సమయలతో బాధపడతారు. కాబట్టి వారికి ముందే టాయిలెట్ ట్రైనింగ్ ఆహారం వారంతట వారే తినడం, చదువు పట్ల ఆసక్తి రేకెత్తించేలా నచ్చచెప్పడం ప్రీ స్కూల్‌లోనే అలవాటు చేస్తే ఏ సమస్య ఉండదు. తిట్టి, కొట్టి బలవంతం చేసేకొద్ది పిల్లలు మొండికేస్తారు.



**కాల్కేరియా కార్బ్:** వీరికి తెలివితేటలున్నా బద్దకం, ఏకగ్రతాలోపం వల్ల క్లాసులో ఇచ్చిన హోమ్‌వర్క్ మెల్లగా పూర్తిచేస్తారు. బస్సు ప్రయాణం, స్కూల్ వాతావరణం నచ్చదు.వారి పనులు తోందరగా చేయాలని ఒత్తిడి చేస్తే మొండిగా తయారవుతారు.

**లైకోపొడియా :** కొత్త చోటన్నా, కొత్త మనుషులన్నా భయం, స్కూల్‌కి వెళ్ళాలంటే భయంతో ఏడ్చి హడావిడి చేసే పిల్లలు, మూతి ముడుచుకొని చిరాకుగా ఉంటారు సున్నితమైన చురుకైన పిల్లలు ఎప్పుడూ తల్లికొంగు పట్టుకొని తిరుగుతారు.

**బైరాట్రాకార్బ్:** ఏకాగ్రతాలోపం, జ్ఞాపకశక్తి తక్కువ. కొత్తవాళ్లన్నా, కొత్తచోటన్నా భయం, సిగ్గు, పిరికి తనంతో దాక్కొంటారు. స్కూల్‌కి వెళ్ళాలంటే భయం, చదువు సరిగా అబ్బని వారికిది మంచిమందు.

**బిస్మత్ :** పిల్లలు ఇంట్లో వాళ్లని వదిలి స్కూల్‌కి వెళ్ళాలంటే భయం, అజీర్ణవ్యాధితో కూడిన తలనొప్పి వస్తుంది. విరేచనాలు, తలత్రిప్పు, నిస్త్రాణతో ఏడిసి పడుకుంటారు. కారణాన్ని బట్టి పిల్లలకి నచ్చచెప్పి స్కూల్ వాతావరణాన్నికి అలవాటు చేయాలి. □

# గ్యాస్‌స్టౌవ్‌తోనూ సమస్యే..

ఉదయం లేచిన దగ్గర నుంచీ సాయంత్రం వరకూ మన ఇంట్లో గ్యాస్‌స్టౌవ్ వెలుగుతూ ఉండాల్సిందే. అయితే గ్యాస్ స్టవ్ వెలిగించి, వంటచేసేటప్పుడు దాన్నుంచి వెలువడే నానో పార్టికల్స్ మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కలిగించే ప్రమాదం ఉందని పర్‌డ్యూ యూనివర్సిటీ చేసిన తాజా అధ్యయనంలో తేలింది. అధిక సంఖ్యలో గాల్లోకి విడుదలయ్యే ఈ నానో పార్టికల్స్ మనలో, ముఖనయంగా పిల్లల్లో ఆస్తమా లాంటి అనేక రకాల జబ్బులకు కారణమవుతున్నాయట. ఈ ప్రయోగం కోసం ఓ చిన్న ఇంటిని ఏర్పాటు చేసుకుని, అందులో రోజు వారీ పనులు చేశారట. ఇంట్లో సెన్సార్లను అమర్చి, గాలి నాణ్యతను నిశితంగా పరిశీలించారట. కారు పొగగొట్టం నుంచి విడుదలయ్యే కాలుష్యం కంటే 10-100 రెట్లు ఎక్కువగా ఏరోసాల్ నానో క్లస్టర్స్ ఈ మంట వల్ల విడుదలవు తాయట. కంటికి కనిపించని ఇవి, శ్వాసకోశ వ్యవస్థలోకి తేలిగా చేరి, వాటి పనితీరుని దెబ్బతీస్తాయట. కేవలం 20 నిమిషాలు నీళ్ళు చాలు.. ట్రిలియన్ల కొద్దీ పరమాణువులు బహిర్గతమవుతాయట. అందుకే వంట చేసేటప్పుడు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తప్పనిసరిగా ఆన్ చేసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అది లేని సమయంలో వంట గదిలోకి గాలీ, వెలుతురూ వచ్చేలా చూసుకోవాలి. లేదా విండో ఫ్యాన్, ఎయిర్ ఫిల్టర్ లాంటివి ఉపయోగిస్తే మేలు □



# రాముని పాలనలో..

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి పరిపాలనా కాలంలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచేదంటారు. ఆ విషయాన్ని బలపరిచే ఉదంతాలు అనేకం రామాయణ మహాకావ్యంలో చూస్తాం. ఆదికవి వాల్మీకి విరచిత సంక్షిప్త రామాయణంలో నపుత్ర మరణం కించిద్ద్రక్ష్యం పురుషాఃక్వచిత్ అన్నారు. రామరాజ్యంలో తండ్రి కంటే ముందు పుత్రులు మరణించడం అన్నది లేదు. రుషివాక్యం సత్యదూరం కాదు కదా!

నిర్దస్యుర భవల్లోకో నానర్థం కశ్చిదస్పృశత్
నచస్మవృద్ధా బాలానాం ప్రేత కార్యాణి కుర్వతే

వాల్మీకి రామాయణం యుద్ధకాండలోని ఈ శ్లోకానికి రామరాజ్యంలో దొంగలు లేరు. పిల్లలకు ప్రేతకార్యం చేసే అవసరం ఎన్నడూ ఎక్కడా కలగలేదు అనేది భావం. ఆ కాలంలో ప్రజలెవ్వరినీ అకాలమృత్యువు హరించలేదంటూ తలసీదాసు రామాయణంలోనూ లిఖితమైంది. కంకంటి పాపరాజు ఉత్తర రామాయణంలో సుతులు లేక కలంగు సుదతు లెక్కడ లేరు అంటూ భరతుడు శ్రీరామచంద్రుడికి తెలియ జేయడం కనిపిస్తుంది. ఇందులోనే ధర్మాభిదానమంత కడు నిక్కమొనర్చే ముదుసళ్లనైనను గడియబోక అనే ప్రయోగం ఉంది. రామరాజ్యంలో ప్రజలెవ్వరూ బాధపడలేదు. లోకం ధర్మబద్ధంగా నడిచింది. అకాల మరనాలు సంభవించవు అనేది భావం. □



ఆధ్యాత్మికం

# కాకరతో కేన్సర్ దూరం!

కాకరకాయ అనగానే అబ్బో చేదు అనేస్తాం. కానీ ఇందులో ఉన్న పోషకాల విలువ తెలిస్తే మాత్రం ఔరా అనడం ఖాయం. మరి అవి మీకందించే ప్రయోజనాలేంటో చూద్దామా.

- రక్తంలోని చక్కెర స్థాయురలను అదుపులో ఉంచడంలో కాకరకాయ ఔషధంలా పనిచేస్తుంది. అలానే పొటాషియం రక్తపోటు సమస్య రానివ్వదు. ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు హృద్రోగాలను దూరం చేస్తాయి. ఇందులోని విటమిన్లు, ఐరన్, జింక్ వంటివి పోషకాల లేమిని తీరుస్తాయి.
- ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎ,సి విటమిన్లు, జింక్, బయోటిన్ వంటివి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి మెరిసేలా చేస్తాయి. ముఖంపై వృద్ధాప్య ఛాయలను త్వరగా రానివ్వవు.
- కాకరకాయలో తక్కువ కెలోరీలు ఉండి, పీచుమెండుగా ఉండటంతో తిన్న వెంటనే కడుపునిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలి వేయదు. జీర్ణశక్తి మెరుగుపడి, అధిక బరువు అదుపులోకి వస్తుంది.
- వ్యాధికారకాలైన వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడే శక్తినిచ్చే యాంటీ ఆక్సిడెంట్లు కాకరలో పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక కణాల పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లను రానివ్వవు. □



# ఐపిఎల్‌కు వీళ్లు చాలా స్పెషల్




## అందరి కళ్లు వారిపైనే

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** మండు వేసవిలో కోట్ల మంది క్రికెట్ అభిమానులను ఉత్కంఠభరింతంగా, అలరించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17 హై టెన్షన్ జట్ల మధ్య ప్రారంభం అయింది. ముఖ్యంగా ఐపీఎల్ అంటే దుమ్ము రేపుతూ చెలరేగిపోయే ఇండియన్ క్రికెటర్లు ఈ సారి ఎలాంటి ఆటతీరు కనపరుస్తారో అని కోట్ల కళ్ల ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ 17వ సీజన్‌లో ఇండియన్ టీమ్‌లో ప్రధానంగా కొందరు ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటువంటి ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే ఐపీఎల్‌లో అందరి చూపు మహేంద్రసింగ్ ధోనీ మీద ఉంటాయి. ఈ లెజెండ్‌కి ఇదే చివరి ఐపీఎల్ అన్న అనుమానలకు తోడుగా, చాలా కూల్‌గా తన కెప్టెన్సీ వదిలేసి మరింత షాక్‌కు గురి చేశాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో ధోనీని చూడలేమన్న భావనలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఇండియా ఫ్యాన్స్ ధోనీ కోసమే ఈ సారి చెన్నై మ్యాచ్‌లు చూస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక ముంబయ్ ఇండియన్స్ ఆటగాడు, టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మపైనే అభిమానులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. రికార్డు స్థాయిలో తమ జట్టుకు 5 టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ సారి హార్దిక్ పాండ్యాని కెప్టెన్‌ను చేశారు. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుండి పక్కన పెట్టడంతో నెట్టింట్లో మీమ్స్ బాగా వైరల్ అయ్యాయి. కానీ ప్రాక్టీస్‌లో అందరితో కలిసి పాల్గొనడం, ప్రధానంగా హార్దిక్‌తో మామూలుగానే ఉండటంతో రోహిత్ మీద కెప్టెన్సీ తొలగింపు ప్రభావం ఏమీ లేదని అభిమానులు నమ్ముతున్నారు. కానీ మ్యాచ్‌లు జరిగే కొద్దీ రోహిత్ శర్మ వ్యవహారం ఎలా ఉంటుందనేది మాత్రం. ఆసక్తికర అంశంగా తయారయింది. మరోపక్క టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టన్నుల కొద్దీ పరుగులు తీసిన రికార్డు ఉన్నా చాంపియన్‌గా నిలవలేదనే లోటు బెంగుళూరు ఆటగాళ్లతో పాటు, అభిమానులను కలవరపరుస్తోంది. దీంతో ఈ సారి ఎలాగైనా కప్ కొడతాం, అందుకు ఏం చేయాలో అంతా చేస్తాం అన్న విరాట్ మాటలతో, అలాగే బెంగుళూరు అమ్మాయిలు విమెన్ టైటిల్ సాధించడంతో మరి మెన్స్ క్రికెట్ టీం ఏం చేస్తుందో అన్న చర్చ ఊపందుకుంది. ఈ పరిస్థితుల్లో రాయల్ చాలెంజర్స్ ఈ సారి మరింత కసిగా కప్ వేటలో బిరిలోకి దిగనుందనేది అర్థమవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే అభిమానుల కళ్లు విరాట్‌తో పాటు, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మీద ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కాగా గత ఏడాది రోడ్డు ప్రమాదంలో గాయపడి కోరుకుని ఈ ఐపీఎల్‌కి అందుబాటులోకి వచ్చిన రిషబ్ పంత్ ఈ సారి ఎట్రాక్షన్ ప్లేయర్‌గా ఉన్నాడు. వికెట్ కీపర్‌గా తన ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి కలుగుతోంది. దాదాపు 15 నెలలు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ ప్రాక్టీస్‌లో ఫిట్‌గానే కనిపించాడు.

అలాగే ముంబై పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ లీగ్‌లో కనపించనున్నాడు. ఇప్పటికే ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో దుమ్ము రేపే ప్రదర్శన ఇచ్చిన ఈ రేసుగుర్రం ఈసారి ముంబయ్‌కి బలం అవ్వనున్నాడు. ఇక కోల్‌కతా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, గాయంతో గతంలో లీగ్ మధ్యలో దూరమైన కేఎల్ రాహుల్ ఈ సారి అందుబాటులోకి రావడంతో అందరి కళ్లూ అతనిమీదే ఉన్నాయి. వీరితో పాటు అందరి చూపు ముఖ్యంగా టీమిండియా సెలెక్టర్ల చూపు ఉన్న ఆటగాళ్ల జితేశ్ శర్మ, సంజు శాంసన్‌లు ఉన్నారు. టీ-20 ప్రపంచ కప్‌నకు రిషబ్ పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధించని పక్షంలో పంజాబ్ కింగ్స్‌కు ఆడుతున్న జితేశ్ శర్మ, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ టీమిండియా వికెట్ కీపర్ల జాబితాలోముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే పంత్ గైర్హాజరీలో కొన్ని మ్యాచ్‌లు ఆడిన జితేశ్, సంజూ ఈ ఐపీఎల్ ప్రదర్శనని బట్టి టీమిండియా ప్రపంచ కప్ విమాన మెక్కే ఆటగాళ్లలో ముందుంటారు.




## టీమిండియాలో వికెట్‌కీపర్ కోసం
# ఆరుగురు పోటీ
### ఐపిఎల్‌లో చూపిన ప్రతిభతోనే వరల్డ్ కప్‌కు ఎంపిక

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** క్రికెట్ లవర్స్ ఎంతగానే ఎదురు చూస్తున్న అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజన్ 17 ప్రారంభమైంది. ఈ టోర్నీ క్రికెట్ అభిమానులకు పూర్తి స్థాయిలో ఎంటర్‌టైన్మెంట్ అందించనుంది. అయితే దీని తర్వాత కూడా ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్ ప్రారంభం నుంది. అయితే అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) టీ20 వరల్డ్ కప్‌కు ప్లేయర్లను ఎంపిక చేయనుంది. అయితే వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. దీనికిగాను ఆరుగురు ప్లేయర్లు పోటీ పడుతున్నారు. వీరిలో రిషబ్ పంత్, ఇషాన్ కిషన్, జితేష్ శర్మ, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, సంజూ శాంసన్‌లు ఈ స్థానం కోసం పోటీపడుతున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో స్ట్రాంగ్ ప్లేయర్లను ఎంపిక చేస్తుంది. కానీ వికెట్ కీపర్ స్లాట్ ఫిల్ చేయడమే కష్టంగా మారుతుంది. మే 2వ తేదీతో టీ 20 వరల్డ్‌కప్ సెలక్షన్ పూర్తవుతుంది. అయితే సెలక్టర్ల దృష్టిలో పడాలంటే వికెట్ కీపర్ బ్యాటర్లు అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్-2024లో అద్భుతమైన కీపింగ్ స్కిల్స్‌ను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఒక్క అవకాశం వీరిలో ఎరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా రిషబ్ పంత్ బెస్ట్ వికెట్ కీపర్ అని చెప్పుకోవచ్చు. యాక్సిడెంట్ తర్వాత కొన్ని నెలుగా క్రికెట్‌కు దూరమైన ఈ టాలెంటెడ్ ప్లేయర్ ఐపీఎల్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఢిల్లీ కెప్టెన్ కమ్ కీపర్‌గా బాధ్యతలు చేపట్టాడు. లీగ్‌లో పంత్ ఆట తీరును బట్టి అతన్ని టీ 20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలక్టర్లు వికెట్ కీపర్ స్థానం కోసం మరికొంత మందిని కూడా పరిశీలిస్తున్నారు. వారిలో జితేష్‌శర్మ ఒకరు. ఈ ప్లేయర్‌కు ఇటీవల టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడిన అనుభవం ఉంది. సంజు శాంసన్, ధ్రువ్ జురెల్ కూడా ఈ స్థానం కోసం పోటీ పడుతున్నారు. కానీ వారిని తీసుకుంటారా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. వీరిద్దరిలో వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో ఎవరు ఆడాలనేది రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ నిర్ణయిస్తాడు. అదే జట్టులో వికెట్ కీపర్ ధృవ్ జురెల్‌కూడా ఉన్నాడు. జురెల్ ఎంత వరకూ వికెట్ కీపర్‌గా ఆడతాడనే సందేహం ఉంది. ఎందుకంటే ఈ టీమ్‌లో శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు.

ఫలితంగా అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ సమయంలో జురెల్ వికెట్, కీపింగ్ స్కిల్స్ చూపించే అవకాశం రాకపోవచ్చు. మరో పోటీదారుడు కెఎల్ రాహుల్ గాయం నుండి పూర్తిగా కోలుకోవాల్సిన అవసరం ఉంది. అతడు ఐపీఎల్ ఆడేందుకు ఫిట్‌గా ఉన్నా, కీపింగ్ చేయవద్దని వైద్యులు చూచించడంతో తన ప్రయత్నాలు ఎంత వరకూ నెరవేరతాయనేది సందిగ్ధమే అవుతుంది. డీల్ ఆర్డర్ ఆప్షన్లు టీ20 వరల్డ్ కప్‌కు మిడిల్‌ఆర్డర్ సెలక్షన్ కూడా మేనేజ్‌మెంట్‌కు సవాలుగానే ఉంది. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్ ఆడవచ్చు. వికెట్ కీపర్‌కూడా బలమైన మిడిల్ లేదా లోయర్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ అయిఉండాలి. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను ప్రపంచ కప్‌కు సెలక్ట్ చేసే అవకాశాలు బహు అరుదుగా ఉన్నాయి. ఎందుకంటే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డులో యాక్టివ్‌గా ఉండే ఆటగాళ్లకే ప్రాధాన్యతన ఉంటుంది.

## ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో
# రష్యా అథ్లెట్లపై నిషేధం



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** పారిస్‌లో త్వరలో ప్రారంభం కాబోతున్న ఒలింపిక్స్‌ఆరంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనకుండా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) రష్యాతో పాటు, బెలారస్ అథ్లెట్లపై నిషేధం విధించింది. జూలై 26వ తేదీన జరిగే ఈ ప్రారంభ వేడుకల్లో అథ్లెట్ల పరేడ్‌ను గతానికి భిన్నంగా స్టేడియంలో కాకుండా సీన్ నదిలో నిర్వహించనున్నారు. వేలాది మంది అథ్లెట్లు ఐఫిల్ టవర్ దిశగా పడవలపై వెళ్తూ పరేడ్ చేయనున్నారు అయితే విశ్వక్రీడల్లో తటస్థ అథ్లెట్లుగా పొల్గొంటున్న రష్యా, బెలారస్ ప్లేయర్లను వీక్షకులుగా మాత్రమే అనుమతిస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ స్పష్టం చేసింది. ఈ వేడుకల్లో ఆ రెండు దేశాల క్రీడాకారులను భాగస్వాములం చేయబోమని వెల్లడించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా ఈ రెండు దేశాలపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిషేధం విధించినట్లు తెలిపింది. ఇక సస్పెండ్ చేసిన అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)తో రష్యా, బెలారస్ దేశాల జాతీయ సమాఖ్యలు సంబంధాలు తెంచుకోవాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సూచించింది.



## బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో రౌండ్‌లో
# సింధు ఓటమి

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి పివీ సింధు రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఉమెన్స్ సింగిల్స్ రెండో రౌండ్‌లో సింధు 21-16, 19-21, 16-21 తేడాతో జపాన్ షట్లర్ టోమోకా మియాజాకి చేతిలో పరాజయం పాలైంది. హోరా హోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. తొలి గేమ్‌ను నెగ్గి శుభారంభం చేసిన ఆమె చివరి రెండు గేమ్‌లను కోల్పోయింది.

నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థిని నిలువరించలేకపోయిన సింధు మ్యాచ్‌ను జపాన్ క్రీడాకారిణికి సమర్పించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత యువ షట్లర్ ప్రియాన్ష్ రజావత్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. రెండో రౌండ్‌లో ప్రియాన్ష్ 21-14, 21-13 తేడాతో చైనా ఆటగాడు లీ లాంక్సీని చిత్తు చేశాడు. మరో షట్లర్ కిరణ్ జార్జ్ 21-18, 21-19 తేడాతో జపాన్‌కు చెందిన టకుమా ఒబయాషిపై గెలుపొంది రెండో రౌండ్‌కు చేరుకున్నాడు.

ఉమెన్స్ డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్-ట్రీసా జాలి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో రౌండ్‌లో గాయత్రి జోడీ 21-10, 21-12 తేడాతో మరో భారత జంట ప్రియా-శ్రుతిపై గెలుపొందింది. మరో భారత జంట తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జోడీకి రెండో రౌండ్‌లోనిరాశ తప్పలేదు. జపాన్‌కు చెందిన రుయ్ హిరోకామి-యునా కాటో జోడ చేతిలో 21-17, 21-16 తేడాతో అశ్విని జోడీ పరాజయం పాలైంది.

# 8.3%గా భారత్ ఆర్థికవృద్ధి
### నీతి ఆయోగ్ మాజీ సిఇఒ


**న్యూఢిల్లీ, మార్చి 22:** ఆర్థికవృద్ధిపరంగా భారత్ రానున్న కాలంలో జపాన్, జర్మనీ దేశాలను దాటిమూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలుస్తుందని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్‌కాంత్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో భారత్ వృద్ధిపెరుగుతూనే ఉంటుందన్నారు. భారత్ ఆర్థికవృద్ధి గడచిన మూడు త్రైమాసికాలలో 8.3శాతంగా ఉందని ఐఎంఎఫ్ స్వయంగా వెల్లడించిందని కాంత్ అన్నారు. అంతేకాకుండా ప్రపంచ ఆర్థిక విస్తరణకు గాను వచ్చే దశాబ్దకాలంలో భారత్ 20శాతం వాటాను సమకూరుస్తుందని అన్నారు. 2047 నాటికి భారత్ 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారేందుకు దక్షిణాది భారత్ కూడా కీలకం అవుతుందన్నారు. ఇందుకుగాను భారత్ ముందుగా నైపుణ్య శిక్షణ, సామర్థ్యం పెంపుపై దృష్టిసారించిందన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ 30శాతం నైపుణ్యం ఉన్న మానవవనరులను అందిస్తోందన్నారు. 2047 నాటికి మరింత పెరుగుతుందని, భారీ కంపెనీలు భారత్‌లో మరింతవృద్ధి నమోదుచేయడంతోపాటు



ఎంఎస్‌ఎంఇలు, ఎస్‌ఎంఇలకు కూడా చేదోడువాదోడుగా నిలుస్తాయని, పరిశోధన అభివృద్ధి రంగం మరింతగా పెరుగుతుందని జిడిపిలో ప్రస్తుతం ఉన్న 0.7శాతం నుంచి కనీసం 2.5 నుంచి మూడుశాతం వరకూ వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. భారత్‌లో ప్రస్తుతం అమలవుతున్న జిఎస్టీ వల్ల భారీ డివిడెండ్లు అంటే ఆదాయవనరులు అందుతున్నాయన్నారు. అలాగే దివాలా స్మృతిని అమలులోకి తీసుకువచ్చామని, రియల్‌ఎస్టేట్ రెగ్యులేషన్ చట్టంవల్ల ఇన్వెస్టర్లకు భద్రత పెరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ చట్టంవల్ల రియాల్టీలో క్రమశిక్షణ, క్రమబద్ధీకరణ పెరుగుతూ వచ్చిందని మాజీ సిఇఒ వెల్లడించారు.

## ఐటి కంపెనీలకు యాక్సెంచర్ షాక్

**వాషింగ్టన్, మార్చి 22:** యుఎస్ ఆధారిత టెక్ దిగ్గజం యాక్సెంచర్ ఆర్థిక అనిశ్చితి కారణంగా 2024 ఆర్థిక సంవత్సరానికి తన రాబడి అంచనాను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. సవరణ ఫలితంగా ప్రీమార్కెట్ ట్రేడింగ్ షేర్లలో 5.6శాతం క్షీణత ఏర్పడింది. గతంలో 2024 కాలానికి కంపెనీ తన వృద్ధిని 2-5శాతంగా అంచనా వేయగా, ప్రస్తుతం దానిని 1-3 శాతం మధ్యకు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. ఆర్థిక అనిశ్చితులతో క్లయింట్లు కన్సల్టింగ్ సేవలపై ఖర్చులను తగ్గించే సవాలుతో కూడిన పరిస్థితుల మధ్య తాజా గ్రోత్ అంచనాల సర్దుబాటు నెలకొంది. ప్రస్తుతం యాక్సెంచర్ ఐటి కన్సల్టింగ్ సేవల్లో దిగజారిన డిమాండ్‌తో పోరాడుతోంది. దీనికి తోడు ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ బ్యాంకులు అధిక వడ్డీరేట్లను కొనసాగించడంతో తీవ్రమైన పరిస్థితులను చూస్తున్నాయి. టెక్ పరిశ్రమలో డీల్స్ మందగించడంతో యాక్సెంచర్ ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించింది. ఉద్యోగులకు తొలగింపుల పరిహారం ఈ యేడాది 450 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కంపెనీ అంచనా వేస్తోంది. గత యేడాదిలో ఇది 1.1 బిలియన్ డాలర్లుగా ఉన్న విషయం విదితమే. ఈ సమయంలో కంపెనీ దాదాపు 19వేల మంది ఉద్యోగులను తగ్గించింది. ఇక దేశీయ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా ఈ యేడాది ప్రారంభంలో నిరుత్సాహకమైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు వెచ్చిస్తున్న ఖర్చులో తిరోగమనాన్ని ప్రతిబింబిస్తుంది. గత ఆరు త్రైమాసికాలుగా పరిశ్రమ వృద్ధి క్షీణిస్తున్నట్లు బైర్డ్ ఈక్విటీ విశ్లేషకులు గుర్తించారు. యాక్సెంచర్ మళ్లీ బలమైన వృద్ధి బాట పెట్టేందుకు కొన్ని సంవత్సరాలు అవసరమయ్యే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఇతర భారతీయ టెక్ కంపెనీల పరిస్థితులు కూడా కష్టతరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రఖ్యాత టెక్ కంపెనీల భవిష్యత్తు ఆర్డర్ బుక్ చాలా వీక్ గ్రోత్ కలిగి ఉన్నాయి. యాక్సెంచర్ కొత్త బుకింగ్‌లు రెండవ త్రైమాసికానికి 2శాతం క్షీణించి 21.58 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ విభాగం నుంచి వచ్చే ఆదాయం సంవత్సరానికి 8శాతం తగ్గింది.




## ఎన్‌ష్యూజ్ సొల్యూషన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 22:** ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్స్ ఐపిఒ ర్యాలీ చేసింది. కంపెనీ షేర్లు ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇలో రూ.115కి లిస్టయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో గరిష్ఠంగా ఒక్కోటి రూ.120 మార్కుకు చేరాయి. ఇంట్రాడేలో ఈ షేరు 2శాతానికిపైగా క్షీణించి రూ.12 మార్కుకు పడిపోయాయి. ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్ లిమిటెడ్ ఐపిఒ తాజా ఇష్యూ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.22.44 కోట్లుగా ఉంది. ఐపిఒ కోసం కంపెనీ 23.38 లక్షల తాజా షేర్లను జారీ చేసింది. మార్కెట్లో జాబితా చేయబడిన ఐపిఒ మార్చి 15 నుంచి 19 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంది. ఈ క్రమంలో ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.91-96గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కొనుగోలు కోసం రూ.1,15,200 వెచ్చించారు. మార్చి 14న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.6.37 కోట్లను విజయవంతంగా సమీకరించింది. 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో ఐపిఒ మొత్తంగా 400 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది.




# వాణిజ్యం

## రూ.9.4 లక్షల కోట్ల ఆపిల్ సంపద ఆవిరి!

**వాషింగ్టన్, మార్చి 22:** స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఏకఛత్రాధిపత్యంతో అపారలాభాలు గడిస్తున్న ఆపిల్‌పై వివిధ దేశాలు కన్నెర్ర చేస్తున్నాయి. మార్కెట్‌లో పోటీ అనేదే లేకుండా గుత్తాధిపత్యం కొనసాగిస్తున్నందుకు ఆపిల్‌పై యాంటీ ట్రస్ట్ చట్టాల ఉల్లంఘన కింద అమెరికా న్యాయశాఖ కేసు దాఖలు చేసింది. ఇప్పటికే ఐరోపా దేశాల్లో ఇలాంటి కేసులు ఎదుర్కొంటున్న ఆపిల్‌కు సొంత దేశంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవడంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఆపిల్ ఇన్వెస్టర్లలో టెన్షన్ పెరుగుతుండడంతో కంపెనీ షేరు ధర భారీగా తగ్గింది. ఆపిల్ షేరు 4.1శాతం మేర క్షీణించడంతో దాని మార్కెట్ విలువలో 113 బిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.9.41 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఫలితంగా ఈ యేడాది ఇప్పటివరకు నష్టాలు 11శాతానికి చేరుకున్నాయి. మూడు లక్షల కోట్ల సంపదతో ఒకప్పుడు ప్రపంచంలో అత్యంత విలువైన సంస్థగా పేరు పడ్డ ఆపిల్ తాజాగా నాస్‌డాక్, ఎస్అండ్‌పి సూచీల్లో నిరాశాజనకంగా కనిపించింది. తాజాగా అమెరికా న్యాయశాఖ ఆపిల్‌పై సంచలన ఆరోపణలు చేసింది. మార్కెట్‌పై గుత్తాధిపత్యంలో కస్టమర్ల నుంచి డబ్బులు దండుకుంటోందని ఆరోపించింది. 'ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే మార్కెట్‌పై ఆపిల్ పట్టు మరింత బిగుసుకుంటుంది. కంపెనీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నందుకు కస్టమర్లు అధిక ధరలు చెల్లించే పరిస్థితి రాకూడదు' అని న్యాయశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తన గుత్తాధిపత్యం ఆధారంగా ఆపిల్ కస్టమర్లు, డెవలపర్లు, కంటెంట్ క్రియేటర్లు, ఆర్టిస్టులు, పబ్లిషర్లు, చిన్న వ్యాపారుల నుంచి అధిక మొత్తం వసూలు చేస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, యాప్ స్టోర్ ద్వారా ఆపిల్ అద్భుత లాభాలు గడిస్తోంది. డెవలపర్ల నుంచి యాప్ స్టోర్ 30 శాతం వరకూ కమిషన్ వసూలు చేస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ సూచీలపై ప్రభావం చూపించాయి. అటు ఐటి షేర్లలో నష్టాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. శుక్రవారం ఉదయం 72,231 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ కాసేపటికే 72,172 పాయింట్లకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్న సూచి ఒక దశలో 73వేల మార్క్‌ను దాటింది. ఆ తర్వాత మళ్లీ అమ్మకాల ఒత్తిడికి గురైంది. చివరికి 190.75 పాయింట్లు పెరిగి 72,831.94 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.80 పాయింట్లు పెరిగి 22,096.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 72,172పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.34 పైసలు క్షీణించి రూ.83.47గా ముగిసింది. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసిజి, హెల్త్‌కేర్ రంగాల సూచీలు రాణించాయి. ఐటి షేర్లు 2శాతానికిపైగా కుంగాయి. నిఫ్టీలో యుపిఎల్, మారుతి సుజుకి, హీరో మోటార్స్, బజాజ్ ఆటో, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, ఇన్ఫోసిస్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## స్పైస్‌జెట్ క్రెడిట్ సూయిస్ బకాయిలు చెల్లింపు

**ముంబై, మార్చి 22:** దేశీయ విమాన సంస్థ స్పైస్‌జెట్ తన బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ బ్యాంకు శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. బ్యాంక్ రిక్వెస్ట్ మేరకు ఈ కేసు విచారణను జులై నెలాఖరుకు వాయిదా వేసింది. ఈ వివాదం నవంబర్ 2011 నాటి నుంచి సాగుతుంది. అప్పటి కళానిధి మారన్ యాజమాన్యంలోని స్పైస్‌జెట్, ఎస్ఆర్ టెక్నిక్స్‌తో 10 సంవత్సరాల ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే ఒప్పందం ప్రకారం చెల్లింపులను స్వీకరించడానికి అన్ని హక్కులను క్రెడిట్ సూయిస్‌కు అప్పగించగా, స్పైస్‌జెట్ దాదాపు రూ.200 కోట్లకుపైగా చెల్లింపులు చేయకపోవడంతో సూయిస్ బ్యాంకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో భాగంగా గత విచారణలో చెల్లింపులను ఆలస్యం చేయవద్దని కోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను సంస్థ ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా పాటించడం లేదని ఆరోపిస్తూ ధిక్కార చర్యలను తీసుకోవాలని క్రెడిట్ సూయిస్ మార్చి 2023లో పిటిషన్ దాఖలు చేసింది. ఫిబ్రవరి 15 నాటికి చెల్లించాల్సిన 15 మిలియన్ డాలర్లలో 13.75 మిలియన్ డాలర్లు మాత్రమే అందుకున్నట్లు క్రెడిట్ సూయిస్ కొద్ది కాలం క్రితం కోర్టుకు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను మార్చి 15 లోగా చెల్లించాలని కోర్టు ఎయిర్‌లైన్‌ని ఆదేశించగా, తాజాగా స్పైస్‌జెట్‌బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ సుప్రీంకోర్టుకు తెలపడం విశేషం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.